
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 12 | సంచిక 70
మంగళవారం | 8 జనవరి 2019 | హైదరాబాద్
| పేజీలు 12+16 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : విదియ ఉ.9.43 నక్షత్రం. శ్రవణం రా.10.02 వర్జ్యం రా.2.28 నుంచి 4.14 వరకు, రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.43

అగ్రవర్ణ పేదలకు కోటా

ఎన్డీయే సర్కారు సంచలన నిర్ణయం







10 శాతం రిజర్వేషన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

- అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- విద్య, ఉద్యోగ రంగాలలో 10శాతం అమలు
- కేబినెట్ నిర్ణయంతో 50 నుంచి 60శాతానికి పెరగనున్న రిజర్వేషన్లు
- నేడు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ బిల్లు
- ఎన్నికల స్టంటేనన్న కాంగ్రెస్

న్యూఢిల్లీ, మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడినవారికి 10శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉద్యోగాల్లో 10శాతం కోటా కల్పించనున్నారు. వార్షికాదాయం రూ.8లక్షల లోపు ఉన్న అగ్రవర్ణాలకు చెందినవారంతా ఈ కోటా పరిధిలోకి వస్తారు. ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లును నేడు కేంద్రం పార్లమెంట్ ముందు పెట్టే అవకాశం ఉంది. చాలా కాలంగా ఈ డిమాండ్ ఉండగా.. ఎన్నికలకు ముందే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ బిల్లు కోసం రేపటితో ముగియనున్న పార్లమెంట్ సమావేశాలను రెండు రోజులపాటు పొడిగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని అమలు చేయాలంటే మిగతా 6లో

నియమ నిబంధనలు

- సంవత్సర ఆదాయం రూ. 8 లక్షల కంటే తక్కువగా ఉండాలి
- వ్యవసాయ భూమి 5 ఎకరాల కంటే తక్కువగా ఉండాలి
- సొంత ఇల్లు 1,000 చదరపు అడుగుల కంటే తక్కువలో ఉండాలి
- మునిసిపాలిటీ పరిధిలో నివాస స్థలం 109 చదరపు గజాల లోపు ఉండాలి
- మునిసిపాలిటీయేతర పరిధిలో అయితే 200 చదరపు గజాల లోపు ఉండాలి.

బీసీలకు తీవ్ర అన్యాయం



అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు కల్పించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. ఇష్టమొచ్చినట్లుగా రిజర్వేషన్లు ఇస్తామంటే కుదరదు. బీసీ సంఘాలు పోరాటం చేస్తాయి. – ఆర్ కృష్ణయ్య

స్వాగతిస్తున్నాం



అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం వల్ల అందరికీ సమాన అవకాశాలు కలుగుతాయి. గతంలో ఈ దిశగా వాజ్‌పేయి వేసిన కమిషన్ నివేదికను కాంగ్రెస్ తొక్కిపెట్టింది. – కే లక్ష్మణ్

నిర్ణయం చాలా మంచిది



అగ్రవర్ణాలకు రిజర్వేషన్ నిర్ణయం మంచిదే కానీ సాధ్యమయ్యే పని కాదు. రాజ్యాంగంలోని నిబంధనలు ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి అడ్డంకిగా ఉంటాయి. సవరణ తప్పదు. – కోదండరామ్

పక్కా ఎన్నికల స్టంట్



ఎన్నికల ముందు వాగ్దానాలు చేయడం ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు అలవాటైపోయింది. ఇది మోదీ ఎన్నికల జిమ్మిక్. ఓటర్లను ఆకట్టుకునేందుకు కొత్త అస్త్రం మాత్రమే. – వీ హనుమంతరావు

విజయవాడకు టోనీ బ్లెయిర్



7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

కలప స్మగ్లర్లపై ఉక్కుపాదం

- పీడీ యాక్టు నమోదుకు ఆదేశం
- ఎంతటివారిపైనా కఠిన చర్యలు తీసుకోండి
- స్మగ్లింగ్‌కు అవకాశం లేకుండా చర్యలు
- పర్యావరణ పరిరక్షణ నాలుగు విభాగాలుగా విభజించండి
- రాష్ట్రమంతా పచ్చదనం పరచుకోవాలె
- అటవీ అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం



తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో కలప స్లగ్లింగ్ కు అవకాశం లేని విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. పోలీసుల సహకారంతో కలప స్మగ్లరపై ఉక్కుపాదం మోపాలని, తరచూ స్మగ్లింగ్ కు పాల్పడే వారిపై పి.డి. యాక్టు నమోదు చేయాలని చెప్పారు.

హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి: కలప స్మగ్లర్లు ఎంతటి వారైనా, ఎంత పలుకుబడి కలిగిన వ్యక్తయినా, ఏ రాజకీయ పార్టీకి చెందినా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణను నాలుగు విభాగాలుగా విభజించుకుని చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది మొక్కల పెంపకం, అడవి పునరుద్ధరణ, హైదరాబాద్ నగరం లోపలా బయటా పచ్చదనం పెంచడం, కలప స్మగ్లింగ్ అరికట్టడంపై కార్యాచరణ రూపొందించుకుని రంగంలోకి దిగాలని సిఎం సూచించారు. పర్యావరణ పరిరక్షణ, అడవుల పెంపకంపై ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం ప్రగతి భవన్ లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హోం మంత్రి మహమూద్ అలీ, ప్రభుత్వ ముఖ్య సలహాదారు రాజీవ్ శర్మ, సలహాదారు అనురాగ్ శర్మ, సిఎస్ ఎస్.కె.జోషి, డిజిపి మహేందర్ రెడ్డి, పిసిసిఎఫ్ పి.కె.ఝా, సీనియర్ అధికారులు ఎస్.నర్సింగ్ రావు, రామకృష్ణ రావు, రాజీవ్ త్రివేది, నిరంజన్ రావు, స్మితా సభర్వాల్, రాజశేఖర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, ప్రియాంక వర్గీస్, పలువురు అటవీశాఖ, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అడవులను మిగతా 6లో

స్టీఫెన్‌సన్‌కు మరో ఛాన్స్



- ఎన్నికల కమిషనర్, యంత్రాంగానికి ప్రశంస
- తొలి కేబినెట్ భేటీలో నిర్ణయం
- గవర్నర్‌కు సిఫార్సు చేసిన సీఎం కే చంద్రశేఖరరావు

6లో

చరిత్రాత్మకం





ఆసీస్‌పై తొలిసారి సిరీస్ నెగ్గిన భారత్

- వర్షం కారణంగా ఆగిన ఐదో రోజు ఆట
- నాలుగు టెస్టుల సీరీస్‌లో 2-1 తేడాతో భారత్ విజయం
- ఫలించిన 72 సంవత్సరాల నిరీక్షణ
- దిగ్గజాలు చేయలేనిది సాధించి చూపిన కోహ్లీ సేన
- మ్యాన్ ఆఫ్ ది సీరీస్‌గా ఛతేశ్వర్ పుజారా
- కోహ్లీ సేనపై ప్రశంసల వర్షం కురిపించిన మాజీలు


వివరాలు 12లో

అంతే ఇంతే!



ఇది రిజర్వేషన్ల లాలీపాప్ అనుకుంటున్నారు

వైసిపిలోకి జోరుగా వలసలు



- కుల ధృవీకరణ పత్రాల కోసం బెంతు ఒరియాలు
- సీపీఎస్ రద్దుకోసం ఉద్యోగులు,
- సహాయం కోసం తిత్లీ బాధితులు
- ఆఖరి ఘట్టానికి చేరుకుంటున్న ప్రజా సంకల్ప యాత్ర

వైసిపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర 339 వరోజు సోమవారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గ మాణిక్యపురం శివారులోని శిబిరంనుంచి ప్రారంభమై. చిన్నబల్లిపుట్టుగ, కుసుమపురం, గోరువంక, బెచ్చిపుట్టుగ మీదుగా జగతి వరకు సాగింది. సోమవారం ఉదయం మాణిక్యపురం శివారు శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు సంఘీబావం తెలిపారు.

(సూర్యబ్యూరో శ్రీకాకుళం) : పాదయాత్రలో వైయస్ . జగన్‌ను కలిసి కవిటి ఎంపీపీ కిరణ్ కుమార్ దంపతులు టీడీపీ వదిలి వైకాపాలో చేరారు. వారితోపాటు 21 గ్రామాలకు చెందిన అనుచరులు కూడా జననేత సమక్షంలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ తరుపున సభ్యత్వం స్వీకరించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఎన్ని సార్లు కోరిన అధికారులు పట్టించుకోవడంలేదని కవిటి మండలం ఒంటూరుకుచెందిన మహిళలు కోరారు. జననేత సుదీర్ఘ విశేషా లతో కూడిన డైరీని పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికిచెందిన అక్కాచెల్లెల్లు విమల, నిర్మళ రూపొందించిన డైరీని జగన్మోహన్‌రెడ్డికి బహుకరించారు. మాణిక్యపురం వద్ద పాదయాత్రలో జననేతకు కలిసిన బెంతు ఒరియాలు తమ సమస్యను మరోసారి ప్రస్తావించారు. తమకు కులధృ వీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో ఉన్నత విధ్య, ఉద్యోగరంగాల్లో అవకాశాలు కోల్పోతున్నామని వారు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తంచేసారు. గతంలో తమకు ఎస్టీలుగా గుర్తించారని ఆతర్వాత ఓసీలుగానూ, అసలు తమది ఏకులమని ఖరారుచేయాలని బెంతు ఒరియాలు వై.యస్.జగన్‌ను కోరారు. తర్వాత చిన్నబల్లివుట్టుగ మీదుగా బల్లివుట్టుగ చేరుకున్న జగన్మోహన్‌రెడ్డికి స్థానికులు ఘనస్వాగతం మిగతా 6లో

టీఆర్ఎస్‌తో ఉత్తమ్ ఫిక్స్



3లో

- అందుకే అభ్యర్థుల ప్రకటనలో జాప్యం
- ఇళ్ల స్కామ్ నుంచి బయటపడేందుకు కేసీఆర్ వద్ద మోకరింపు
- కాంగ్రెస్ రావాలన్న ప్రజల కోరికను టీఆర్ఎస్‌కు అమ్మారు
- పొత్తుల సమావేశాలు రిసార్టులు, హోటళ్లలో
- దుబాయ్‌లో తయ్.తక్కలాడారు
- ఉత్తమ్, కుంతియా నాయకత్వంలో వరుస ఓటములు
- సిగ్గు,శరం ఉంటే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలె
- నన్ను, భట్టిని ఓడించేందుకు కుట్ర
- పార్టీ ఫండ్‌ను దిగమింగారు
- టికెట్లు అమ్ముకున్నారు

కేంద్రం నిర్ణయం ఆహ్వానించదగ్గ పరిణామమే : లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు కల్పించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఆహ్వానించదగ్గ పరిణామమేనని లోక్ సత్తా పార్టీ అధినేత జయప్రకాష్ నారాయణ (జేపీ) అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మన సమాజాన్ని నిట్టనిలువుగా చీలుస్తున్న సమస్య, అన్ని వర్గాల్లో, యువతలో ఆవేశాన్ని తెస్తున్న సమస్య ఏదైనా ఉంటే అది రిజర్వేషన్ల సమస్యేనని అన్నారు. నిరుపేదలకు రిజర్వేషన్ల ఫలితాలు కొంతైనా అందాలన్న ప్రయత్నం చేయడం మంచిదే కానీ, సుప్రీంకోర్టు యాభై శాతం రిజర్వేషన్ల పరిమితి విధించిందని అన్నారు. ఆ పరిమితి అలాగే ఉంచి, ఆ యాభై శాతంలో పది శాతం రిజర్వేషన్లు అగ్రవర్ణాలకు కేటాయిస్తే రాజకీయంగా, సామాజికంగా పెద్ద సంక్షోభం తలెత్తుతుందని, ఇది సాధ్యమయ్యే పని కాదని అన్నారు. మరి, యాభై శాతానికి పైగా రిజర్వేషన్లు కల్పించాలంటే సుప్రీంకోర్టు ఏమంటుందోనని అన్నారు. ఈ దేశంలో రిజర్వేషన్ల పేరుతో ఉన్నటువంటి ఈ కలహాలకు సామరస్యమైన పరిష్కారం సాధించాలని, అన్ని వర్గాల్లో ఉన్న పేదలకు న్యాయం చేయాలన్న జాతీయ స్థాయిలో ఉన్న ప్రభుత్వ సంకల్పం మంచిదేనని ప్రశంసించారు. కానీ, దానికి చట్టపరంగా, రాజ్యాంగపరంగా, సుప్రీంకోర్టు తీర్పుల పరంగా ఇబ్బందులున్నాయి కనుక, భవిష్యత్ ఏమవుతుందో చూద్దామని జేపీ అన్నారు. ఈ విషయమై ఈ దేశంలో మొట్టమొదటి సారిగా లోక్ సత్తా ఒక స్పష్టమైన పరిష్కారాన్ని చాలా సమగ్రంగా, పత్రికల ద్వారా, చర్చల ద్వారా ప్రజల ముందు పెట్టిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఒక చర్చకు దారి తీస్తుందని భావిద్దామని, పరిష్కారం సాధ్యమని నమ్ముతున్నానని జేపీ అభిప్రాయపడ్డారు.

16 సీట్లు గెలిపిస్తే ఢిల్లీ గద్దెపై

ఎవరో కూర్చోవాలో శాసిస్తాం

- కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేదు
- ఆ రెండు పార్టీలకు కలిపిన మ్యాజిక్ నంబర్ రాకపోవచ్చు
- అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తిని పార్లమెంట్ ఎన్నికల్లోను కొనసాగించాలి
- పంచాయతీ ఎన్నికల ఏకగ్రీవాలపై పార్టీ నేతలు దృష్టిసారించాలి
- ఎన్నికలు ఏవైనా గులాబీ జెండా రెప, రెపలాడాలి
- టీఆర్‌ఎస్ గెలుపు సామాన్యమైనది కాదు
- మహామహులు ప్రచారం చేసిన ప్రజలు దృఢసంకల్పంతో గెలిపించారు
- నల్గొండ జిల్లాలో మహామహులు మట్టికరిచారు
- టీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో 16 ఎంపీ స్థానాలు కేసీఆర్ కు గెలిపించి ఇస్తే ఢిల్లీ గద్దెపై ఎవరు ఉండాలో తెలంగాణ ప్రజలు నిర్ణయిస్తారని టీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీరామారావు అన్నారు. శాసన సభ ఎన్నికల్లో చూపించిన స్ఫూర్తి పార్లమెంటు ఎన్నికల్లోనూ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కావాల్సిన మ్యాజిక్ నంబర్ 273 కాంగ్రెస్ కు,బిజెపి వచ్చే పరిస్థితి కనిపించడం లేదన్న ఆయన, ఆ రెండు పార్టీ లకు కలిపి కూడా మ్యాజిక్ నంబర్ రాకపోవచ్చునని అన్నారు. జనవరి 25 వరకు ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని, ఓటరు జాబితాలో లేని వారిని చేర్పించాలని పార్టీ నేతలను, కార్యకర్తలను కేటీఆర్ కోరారు. తెలంగాణ ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు, ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో వీలయినన్ని ఏకగ్రీవం అయ్యేందుకు పార్టీ నాయకులు ప్రయత్నించాలని, ప్రధానంగా తండాలలో ఏకగ్రీవం పై మరింత దృష్టిసారించాలని సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నికయ్యే పంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే పదిలక్షల రూపాయల ప్రోత్సాహకం గ్రామాల్లో అభివృద్ధికి ఊతం ఇస్తుందన్నారు. ఏ ఎన్నికలు జరిగినా గులాబీ జెండా రెపరెపలాడేందుకు పార్టీ కార్యకర్తలు శ్రమించాలని కేటీఆర్ కోరారు. తెలంగాణ భవన్ లో నాగార్జున సాగర్ నియోజకవర్గ వివిధ పార్టీ ల నేతలు వర్కింగ్ ప్రెసిడెంట్ రామారావు సమక్షం లో టీఆర్‌ఎస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి కండువాలు కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్ గెలుపు సామాన్యమైంది కాదని, ఇతర పార్టీల నుంచి మహామహులు కాలికి బలపం కట్టుకుని తిరిగినా తెలంగాణ ప్రజలు ధృడ సంకల్పంతో టీఆర్‌ఎస్ ను గెలిపించారన్నారు. ఉమ్మడి నల్లగొండజిల్లా లో జానారెడ్డి సహా మహామహులు మట్టికరిచారని పేర్కొన్నారు. .నల్గొండలో నైతికంగా టీఆర్‌ఎస్సే అన్ని స్థానాలు గెలుచుకుందన్న ఆయన, ట్రక్కు గుర్తు వల్లే నకిరేకల్ లో ఓడిపోయామని చెప్పారు. మంత్రులు గా ఉన్నప్పుడు జానా రెడ్డి ,ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు నల్లగొండ ఫ్లోరోసిస్ సమస్య పై దృష్టిసారించలేదని విమర్శించారు. అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తన సొంత జిల్లా చిత్తూరుకు వేల కోట్లు తాగునీటి కోసం తరలించినా జానా ,ఉత్తమ్ ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. జానా ,ఉత్తమ్ లు పదవులను పట్టుకున్నారే తప్పితే, ప్రజల కోసం ఆలోచన చేయలేదన్నారు. జానా రెడ్డిని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సందర్భంగా తండాల్లో ఏమి చేశావంటూ ప్రజలు నిలదీశారని కేటీఆర్ పేర్కొన్నారు. జానా రెడ్డి ఓడి పోవడంలో 76 తండాలు ప్రముఖ పాత్ర వహించాయన్నారు. ఇంటి...ఇంటికి నల్లా నీళ్లు ఇచ్చే మిషన్ భగీరథ రాబోయే నెలలో పూర్తవుతుందన్న కేటీఆర్, మిషన్ భగీరథ పథకం సమర్దుడయిన సీఎం కెసిఆర్ ఉండబట్టే సాధ్యపడిందన్నారు. తండాలను గ్రామ పంచాయితీ చేస్తామని దశాబ్దాలుగా చెప్పారని, కానీ కేసీఆర్ సీఎం అయిన తర్వాతే 3400 తండాలు గ్రామ పంచాయతీలుగా మార్చారని పేర్కొన్నారు. 12 వేలకు పై చిలుకు గ్రామపంచాయతీలుంటే అందులో 25 శాతం గిరిజనులే సర్పంచ్‌లు కాబోతున్నారన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా జిల్లాలు,మున్సిపాలిటీ లు,మండలాలు గ్రామ పంచాయతీ లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. నల్లగొండ ప్రజల రుణం తీర్చుకునేందుకు చెయ్యవలసిన కార్యక్రమాలు చేస్తామన్నారు. హాలియా ,నందికొండ మున్సిపాలిటీలకు నిధులిచ్చి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తో మాట్లాడతానని చెప్పారు. .నెల్లికల్లు లిఫ్ట్ పథకం వస్తుంది ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తొందరగా పనులు పూర్తయ్యేందుకు కృషి చేస్తానని కేటీఆర్ భరోసానిచ్చారు.

వచ్చే నాలుగు నెలల్లో దేశ రాజకీయ ముఖ చిత్రం మారబోతుంది : టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే తలసాని




తిరుపతి, మేజర్‌న్యూస్: వచ్చే నాలుగు నెలల్లో దేశ రాజకీయ ముఖ చిత్రం మారబోతుందని టీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం తిరుమల తిరుపతి స్వామి దర్శనం చేసుకున్న తలసాని అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ఫెడరల్ ఫ్రంట్ దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తుందని జోస్యం చెప్పారు. నూతనంగా ఏర్పడిన ఏపీలో ప్రభుత్వ పాలన సక్రమంగా లేదని, అధికార పార్టీ అభివృద్ధి పనులు చెయ్యకుండా ప్రతిపక్షం తరహాలో దీక్షలు చేస్తోందని విమర్శించారు.ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు పక్కనపెట్టి చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ వెంట పడుతున్నారని అన్నారు. చంద్రబాబు కేవలం పబ్లిసిటీ కోసం మాత్రమే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగు ప్రజలెప్పుడూ సంతోషంగా ఉండాలని కేసీఆర్ కోరుకుంటారని, ఆంధ్రా రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషిస్తారని తెలియజేశారు.

కేంద్రం వైఖరిపై పోరాడాలని ఎవరో చెబితే స్పందించే వ్యక్తి పవన్ కాదు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: మోదీ ఇచ్చిన ప్యాకేజీనే వ్యతిరేకించిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సరైన సమయంలో కేంద్రంపై స్పందిస్తారని ఆ పార్టీ ఉత్తరాంధ్ర ప్రతినిధి, మాజీమంత్రి పసుపులేటి బాలరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కేంద్రం వైఖరిపై పోరాడాలని ఎవరో చెబితే స్పందించే వ్యక్తి పవన్ కాదన్నారు. నేటి రాజకీయాలపై అధినేతకు స్పష్టత ఉందన్నారు. వైసీపీ, టీడీపీ నేతలు జనసేనపై చర్చించుకునే విధానం చూస్తుంటే రాష్ట్రంలో మా పార్టీ ఎంత బలంగా ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదన్నారు. అదేవిధంగా వైసీపీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు.

అగ్రవర్ణాలకు రిజర్వేషన్ల నిర్ణయం మంచిదే



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధినేత ప్రొఫెసర్ కోదండరామ్ స్పందించారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్ నిర్ణయం మంచిదే కానీ సాధ్యమయ్యే పని కాదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగంలోని నిబంధనలు ఈ నిర్ణయాన్ని అమలు చేయడానికి ఇబ్బందేనని, రాజ్యాంగ సవరణ చేస్తే చేయొచ్చు కానీ, ఇప్పటికిప్పుడు ఇది సాధ్యమయ్యే పని కాదని అన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లపై రాష్ట్రాల అభిప్రాయం కూడా తీసుకోవాలని, ఇది అమలు చేయాలంటే మూడు నెలల సమయం సరిపోదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజకీయంగా లబ్ధి పొందేందుకే ఈ నిర్ణయం తీసుకున్నారని, ఈబీసీలపై చిత్తశుద్ధి ఉంటే ఈ నాలుగేళ్లు ఏం చేశారని కోదండరామ్ ప్రశ్నించారు.

పట్టున్న స్థానాలపై వామపక్షాల దృష్టి

- జనసేనతో ప్రత్యేక కూటమి నేపథ్యంలో తాజా వ్యూహాలు
- కనీసం టూ డిజిట్ స్థానాలు సాధించాలన్న యోచన
- అప్పుడే వచ్చే ఎన్నికల అనంతరం చక్రం తిప్పవచ్చని భావన?
- గతంలో పట్టున్న స్థానాలపై ప్రత్యేక దృష్టి
- తమ పూర్వ స్థానాల సీట్లను దక్కించుకోవాలని సీపీఎం, సీపీఐ సమాలోచనలు
- మిగితా సీట్లను జనసేనకు వదిలేద్దాం? వామపక్షాల అభిప్రాయం?





తోక పార్టీల ముద్ర పోగొట్టుకోవాలన్న యోచనతో ఈ సారి ఎన్నికల్లో ప్రత్యేక పంథాను అనుసరిస్తున్న వామపక్ష పార్టీలు తమ పూర్వ వైభవం కోసం పరితప్పిస్తున్నాయి. గత కొన్నేళ్లుగా ఏ పార్టీతో పొత్తు పెట్టుకొన్న ఐదు, ఏడు, ఎనిమిది స్థానాలకు బేరమాడి ఎన్నికల్లో పరిమిత ఎమ్మెల్యేలను వామపక్షాలు గెలిపించుకొంటు న్నాయి. కానీ ఈ పరిస్థితుల నుంచి బయటపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోవుండే ఒకప్పటి పూర్వ వైభవం తెచ్చుకోవాలని వామపక్షాలు భావిస్తున్నాయి. టీడీపీ ఆవిర్భావానికి ముందు పెద్ద సంఖ్యలో వామపక్ష సభ్యులు ఎమ్మెల్యేగా ఉండేవారు. ఆంధ్రా ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు ఒకానొక దశలో ప్రధాన ప్రతిపక్షంగా ఎదిగే అవకాశాలు నాడు వామపక్షాలకు ఉండేవి. కానీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ ఆవిర్భావంతో ఆ పార్టీతో పొత్తుకు వెళ్లిన వామపక్షాలు మెల్లమెల్లగా పలుచబడుతూ వచ్చాయి. ఆ తరువాత పొత్తు అన్న పదంతో పరిమిత స్థానాలకే వామపక్ష పార్టీలు గిరి గీసుకొని ఉండాల్సన పరిస్థితి వచ్చింది. దేశంలో ఏ ప్రజా సమస్య వచ్చినా పోరాటంలో ముందుండే వామపక్ష పార్టీలు ఆ తరువాత పొత్తులతో ముందుకెళ్లడం, అందులోనూ బలమైన ప్రతిపక్ష పార్టీలతో జతకట్టడం వంటివే ఆ పార్టీలు పరిమితంగా మారిపోవడానికి కారణమైందని రాజకీయ విశ్లేషకుల భావన. ఇదే అభిప్రాయంతో వామపక్ష పార్టీల నాయకత్వంలు సైతం ఇప్పుడు అంతర్మథనంలో పడ్డాయి. నిత్యం పోరాటాలతో జనంలో ఉండే మనం మన బలాన్ని చట్టసభల్లో పెంచుకోకపోతే ఎలా అన్న ఆలోచన నేపథ్యంలోనే వచ్చే ఎన్నికల్లో కొత్త పంథాను పాటించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో ఏపీలో గానీ అటు తెలంగాణలో గానీ ప్రధాన ప్రతిపక్షాలతో కలవకుండా తామే ప్రత్యేక కూటమిగా ప్రత్యామ్నాయ రాజకీయాలకు శ్రీకారం చుట్టాయి.

మెజార్టీ సీట్లు...చట్ట సభల్లో డబల్ డిజిట్ స్థానాలు? : ప్రస్తుతం ఏపీలో ఇప్పటికే అధికారాన్ని అనుభవించిన పార్టీతోకానీ ప్రధాన ప్రతిపక్షం వైసీపీతోగానీ జతకడితే వచ్చే ఎన్నికల్లో పరిమిత సీట్లతోనే సరిపుచ్చుకోవాల్సి వస్తుందన్నది వామపక్షాల ఆలోచన. అందుకే తామే ఆయా రాష్ట్రాలలో ప్రత్యామ్నాయ వేదికను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో ఏపీలో జనసేనతో కలసి వామపక్షాలు పయనించేందుకు నిర్ణయం తీసుకొన్నాయి. ఇక తెలంగాణలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్(బిఎల్ఎఫ్) పేరుతో సీపీఎం ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసింది. అయితే ఈ బిఎల్ఎఫ్ కూటమి తెలంగాణ ఎన్నికల్లో పెద్దగ ప్రభావం చూపలేదు. ఈ పరిస్థితుల్లో ఏపీలో వైసీపీతో కలసి వెళ్లితే వామపక్షాలకు దక్కేది పరిమిత సీట్లే. ఎందుకంటే తొలినుంచి సీట్ల విషయంలో వైసీపీ నేతల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో జనసేన పార్టీకి ఎలాంటి అవినీతి ముద్ర లేకపోవడం, ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాన్ సమాజాన్ని సంస్కరించాలన్న వామపక్ష భావజాలనికి దగ్గరగా ఉండటంతో ఆ పార్టీతో జతకడితే ఫలితం ఉంటుందని వామపక్షాలు నిర్ణయానికి వచ్చాయి. అయితే వచ్చే ఎన్నికల్లో మెజార్టీ సీట్లును ఈ పొత్తులో దక్కించుకొని కనీసం డబుల్ డిజిట్ స్థానాలను దక్కించుకొని కాలుమోపాలని సీపీఎం, సీపీఐ పార్టీలు సమాలోచనలు చేస్తున్నాయి. ఇందుకోసం ఇప్పటినుంచే తమ పార్టీకి గతంలో పట్టున్న స్థానాలపై సీపీఎం పార్టీ ప్రధానంగా దృషిసారిస్తోంది. కర్నూలు, అరుకు, పాడేరు, విజయవాడ పశ్చిమం, విజయవాడ సెంట్రల్, రొంప చోడవరం, మంగళగిరితోపాటు మొత్తం 25 సీట్లను వచ్చే ఎన్నికల్లో జనసేన పొత్తుతో సాధించుకోవాలని యోచిస్తోంది. ఇక సీపీఐ పార్టీ విషయానికి వస్తే కనీసంగా 15 సీట్లు పొత్తు కింద పొందాలని సమాలోచనలు చేస్తోంది. ఏపీలో మొత్తంగా 175 సీట్లు ఉన్నాయి. ఇలా సీపీఎం, సీపీఐ పార్టీలకు మొత్తంగా నలభై సీట్లు పోయినా 135 సీట్లలో పోటీచేసేందుకు జనసేనకు వీలుంటుంది. జనసేన ఏ ఇతర పార్టీలతో జతకలసినా ఆ పార్టీ ఆ మేర స్థానాలలో పోటీచేయలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో జనసేన, వామపక్ష కూటమితో ప్రయోజనమని ఆ పార్టీలు భావిస్తున్నాయి. ఇలా తమ పూర్వ స్థానాలలో తిరిగి పట్టు సాధించి ఉనికిని చాటుకోవాలని వామపక్షాలు భావిస్తున్నాయి. రాష్ట్రవిభజన నిర్ణయం నేపథ్యంలో నెలకొన్న రాజకీయ సంక్షోభంలో ఏపీలో సీపీఎం, సీపీఐ పార్టీలు అసెంబ్లీలో కాలుమోపలేకపోయాయి. కానీ ప్రస్తుతం విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయని, వాటిని అనుకూలంగా మల్చుకొని ఏపీలో ప్రభుత్వ ఏర్పాటులో చక్రం తిప్పాలని వామపక్షాలు సమాలోచనలు చేస్తున్నాయి.

కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అగ్రవర్ణాలలో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై బిజెపి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. అగ్రవర్ణ పేదలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడం వల్ల అందరికీ సమాన అవకాశాలు కలుగుతాయి. గతంలో ఎన్డీఏ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం కమిషన్ వేసింది. తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కమిషన్‌ను పరిశీలించకుండా పక్కన పెట్టింది. ఈబీసీ రిజర్వేషన్ ను 10 శాతం పెంచడం ద్వారా రిజర్వేషన్ల శాతం పెరగనుంది. సుప్రీంకోర్టు ఇటీవల 50 శాతం మించకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ఈ రిజర్వేషన్ల పెంపు ద్వారా రాజ్యాంగ సవరణకు అవకాశం ఏర్పడింది. కేంద్ర ప్రభుత్వం ఈబీసీల కోసం తీసుకున్న నిర్ణయంతోనైనా రాష్ట్రంలో ఉన్న టీఆర్‌ఎస్ పార్టీకి, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు కనువిప్పు కలగాలి. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు బీసీ రిజర్వేషన్లను కుదించి బీసీలకు అన్యాయం చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆదరబాదరగా కుదిస్తూ ఆర్డినెన్సు తీసుకురాకున్నట్లయితే బీసీలకు న్యాయం జరిగేది. యధావిధిగా 34 శాతం రిజర్వేషన్లు కొనసాగేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ కోరారు.

టీఆర్‌ఎస్‌తో 'ఉత్తమ్' మాచ్ ఫిక్సింగ్

- అందుకే అభ్యర్థుల ప్రకటనలో జాప్యం
- ఇళ్ల స్కామ్ నుంచి బయటపడేందుకు కేసీఆర్ వద్ద మోకరింపు
- కాంగ్రెస్ రావాలన్న ప్రజల కోరికను టీఆర్‌ఎస్‌కు అమ్మారు
- పొత్తుల సమావేశాలు రిసార్టులు, హోటళ్లలో
- దుబాయ్‌లో తయ్.తక్కలాడారు
- ఉత్తమ్, కుంతియా నాయకత్వంలో వరుస ఓటములు
- సిగ్గు,శరం ఉంటే స్వచ్ఛందంగా రాజీనామా చేయాలె
- నన్ను, భట్టిని ఓడించేందుకు కుట్ర
- పార్టీ ఫండ్‌ను దిగమింగారు
- టికెట్లు అమ్ముకున్నారు
- నేడు సీఎల్పీ, జిల్లా అధ్యక్షుల ఎంపికకోసం
- తూ.తూ మంత్రంగా విచారణ
- ఉత్తమ్, కుంతియా దింపడమే తన లక్ష్యం
- సోనియా, రాహుల్‌కు నమ్మిన బంటును
- పీసీసీ చీఫ్, ఇంచార్జీపై 'సర్వే' నిప్పులు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ వ్యాఖ్యలు దుమారం లేపుతున్నాయి. పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ బాధ్యుడు కుంతియాపై సర్వే నిప్పులు చెరిగారు. ఆదివారం జరిగిన పార్టీ సమీక్ష సమావేశంలో పార్టీ ముఖ్యనేతలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న కారణంతో సర్వేపై సస్పెన్షన్ వేటు వేసిన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సర్వే ఉత్తమ్, కుంతియాపై తిట్లదండకం అందుకున్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌పార్టీతో ఇద్దరు కుమ్మక్కై పార్టీకి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్‌పార్టీకి ఇద్దరు బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ ఓడిపోయిందని, ఇందుకు పూర్తి బాధ్యత వహించి తక్షణమే పదవుల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుండా ఇంకా పదవులను అంటిపెట్టుకొని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో, జిల్లా పార్టీ అధ్యక్షుల నియామకంలో డబ్బులు దండుకునేందుకే తూ.తూ మంత్రంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో రూ.160కోట్ల స్కాం జరిగిందని, దీనిపై విచారణ కొనసాగుతున్నదని, దాని నుంచి కాపాడేందుకు కేసీఆర్ వద్ద మోకరిల్లి పార్టీని సర్వనాశనం చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పార్టీ గెలువాలన్న ఆకాంక్ష వెలిబుచ్చారని, టికెట్ల ప్రకటనలో, సీట్ల పొత్తుల ఖరారులో ఉత్తమ్ కావాలని జాప్యం చేశారన్నారు. టీడీపీ,సీపీఐ,టీజేఎస్‌కు సీట్ల పంపకాలలో కావాలనే జాప్యం చేసినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ టీపీసీసీ ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు కుంతియా తమ పదవుల నుంచి తప్పుకోవాలని సర్వే సత్యనారాయణ డిమాండ్ చేశారు. అలా చేయకుండా ఇంకా పదవులను అంటిపెట్టుకొని సీఎల్పీ కోసం పైరవీలు చేసుకునేందుకు పార్లమెంట్‌నియోజకవర్గాల వారీగా తూ.తూమంత్రపు సమీక్షలు నిర్వహించారన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.

నన్ను,భట్టిని ఓడించేందకు : అసెంబ్లీ ఎన్నికల్లో తననను కావాలనే ఓడించారని, సీనియర్‌నేత భట్టిని సైతం ఓడించాలని చూశారన్నారు. అధిష్ఠానం డబ్బులు పంపినా టికెట్లు అమ్ముకున్నారని సర్వే ఆరోపించారు. భట్టి విక్రమార్కనూ ఓడించాలని ప్రయత్నించారన్నారు. అధికార పార్టీ 24 గంటలు పనిచేస్తుంటే మీరేం చేస్తున్నారని ప్రశ్నించారు. ఉత్తమ్ పెంచి పోషించిన వాళ్లే తనపై దాడికి యత్నించారని, సంబంధం లేని వాళ్లను సమీక్షలో ఎందుకు కూర్చోబెట్టారని ప్రశ్నించారు. బచ్చాగాళ్లు...పూటగడవని వారికి పదవులిచ్చి తనపైకి ఉసిగోల్పారన్నారు. ఇలాంటి విషయాలను సర్వే సహించదన్నారు.

ఉత్తమ్, కుంతియా పార్టీ నుంచి తప్పుకునే వరకు ఆందోళన చేస్తానని స్పష్టంచేశారు. వీళ్ల మొహం చూసే ప్రజలు ఓట్లు వేయలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కేంద్రంలో రాహుల్ ప్రధాని కావాలని, ఇక్కడ కేసీఆర్‌ను ఓడించి కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటే పార్టీని ముంచేశారని ఆరోపించారు. ఎయిర్‌ఫోర్స్‌లో పైలట్ అయితే దేశం కోసం పనిచేస్తారు గానీ.. ఈ పైలట్ మాత్రం తుపాకీకి భయపడి కౌగిలించుకునే రకమంటూ ఉత్తమ్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తాను సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ విధేయుడనన్నారు. తన ప్రాణం ఉన్నంత వరకు కాంగ్రెస్‌పార్టీని వీడేదిలేదన్నారు. వీళ్లు నన్ను సస్పెండ్ చేసేధైర్యం లేదని, హైకమాండ్‌కు తాను ఏంటో తెలుసన్నారు. గూడూరు నారాయణ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు గతంలో దిగ్విజయ్ సమక్షంలోనే కొట్టుకున్నారని అప్పుడు వారినెందుకు పార్టీ నుంచి తొలగించలేదని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలపై ఎవరు సమీక్ష చేయమన్నారని అడిగినందుకే తనను సస్పెండ్ చేశారని తెలిపారు. కొల్లాపూర్, కోదాడ, పాలేరు, హుజూరాబాద్, తాండూరు టికెట్లను ఉత్తమ్ కుమార్ అమ్ముకున్నాడని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఉత్తమ్‌పై కేసులు ఉన్నందుకే కేసీఆర్‌కు లొంగిపోయాడని ఆరోపించారు


కేసీఆర్ అన్నట్లు కాంగ్రెసోళ్లు ఇడియట్లే : టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ ఐరెన్ లెగ్, కుంతియా బడా ఐరెన్ లెగ్‌లు కలిసి తెలంగాణను మరో తమిళనాడులా చేద్దామని చూస్తున్నారని సర్వే సత్యానారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.కేసీఆర్ కాంగ్రెసోళ్లు ఇడియట్లని అన్నారని, ఆయన వ్యాఖ్యలు కరెక్టేనన్నారు.. తెలంగాణలో కాంగ్రెస్ ఓటమికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కుంతియానే బాధ్యత వహించాలన్నారు. తనను ఓడించడానికి ఉత్తమ్ కుట్ర చేశారని తీవ్ర ఆరోపణలు చేశారు. కార్యకర్తలకు ఫోన్ చేసి మరి చెప్పారన్నారు. తాను గెలిస్తే సీఎం పదవికి పోటీకి వస్తాననే కుయుక్తులు పన్నారని ఫైరయ్యారు. అలాగే భట్టి విక్రమార్కను కూడా ఓడించడానికి కుట్ర చేశారన్నారు. ఆ విషయం కూడా తనకు తెలిసిందన్నారు.

ఎవరు చెప్పారు సమీక్షలు చేయమని : ఓ వైపు టీఆర్‌ఎస్ పార్టీ 24 గంటలూ లోకసభ ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేస్తుంటే.. కాంగ్రెస్ నేతలు మాత్రం రివ్యూ మీటింగ్‌లంటూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. దశలవారీగా ఉత్తమ్, కుంతియా అక్రమాలను బయటపెడతానన్నారు.

కేటీఆర్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిన ఎమ్మెల్యే చందర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్, టీఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన సత్య నారాయణలకు కలిసి లక్ష పైన ఓట్లు వచ్చాయని, రానున్నా పార్ల మెంట్ ఎన్నికల్లోనూ ఈ ఓట్లు మన పార్టీ అభ్యర్థికి వచ్చే విధంగా ఇద్దరు కలిసి పనిచేయాలని టీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీరామారావు అన్నారు. తెలంగాణ భవన్ లో టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సమక్షం లో రామగుండం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన అనుచరులతో కలిసి టీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రామగుండంలో మెడికల్ కాలేజ్ ఏర్పాటు చేస్తామని ముఖ్య మంత్రి కేసీఆర్ చెప్పారని, త్వరలోనే ఇచ్చిన హామీ నిలబెట్టుకుం టామన్నారు. రామగుండం నియోజవకర్గ అభివృద్ధి బాధ్యతలు తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని చెప్పారు. పార్టీలో ప్రస్తుతం చేరినవారంత కేసీఆర్ శిష్యులేనని .. కొన్ని కారణాలతో పార్టీకి దూరంగా ఉన్నారని, ఇప్పుడు మళ్లీ తిరిగి చేరారన్నారు. రామగుండం లో కాంగ్రెస్ గెలవక పోవటం మన అదృష్టమని, మన సోదరుడు గెలవటం సంతోషమన్నారు. ఒకవైపు సోమరపు మన పార్టీ లీడర్, మరొకవైపు చందర్ మన సన్నిహితుడన్నారు. చందర్‌కు సతీవియోగం కలిగిన రోజే నేను సోమారపు తరుపున ప్రచారానికి వచ్చానని, విషయం తెలిసి వ్యక్తిగతంగా తాను చాల బాధ పడ్డానన్నారు. పదవులు శాశ్వతం కాదని, కేసీఆర్‌కు సోమారం సన్ని హితుడని పేర్కొన్నారు. అవసరం అయినపుడు సహకరిస్తానని సత్యనారాయణ చెప్పారని, ఇది పెద్ద మాట, చందర్ సలహాలు తీసుకోవాలన్నారు.



సీఎం చంద్రబాబు గోబెల్స్ ప్రచారానికి పరాకాష్టగా నిలిచారు

సూర్య
హైదరాబాద్
మంగళవారం
8 జనవరి, 2019

అమరావతి,సూర్యబ్యూరో: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ శకటం లేకుండా చేయడం వివక్షేనని సీఎం చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ స్పందించారు. చివరకు, రిపబ్లిక్ డే వేడుకలను కూడా రాజకీయాలకు వాడుకుని గోబెల్స్ ప్రచారానికి పరాకాష్టగా చంద్రబాబు నిలిచారని దుమ్మెత్తిపోశారు. ఈ మేరకు వరుస ట్వీట్లు చేశారు. బాబు గారు, మీరు రిపబ్లిక్ వేడుకల్ని కూడా రాజకీయానికి వాడుకుని గోబెల్స్ ప్రచారానికి పరాకాష్టగా నిలిచారు. శకటం సరైన నమూనాలో లేకున్నా సరైన ప్రమాణాలు పాటించకున్నా, ఆలస్యం గా పంపినా కమిటీ రిజెక్ట్ చేస్తుంది. వైఎస్, కిరణ్ టైంలో కేంద్రంలో కూడా కాంగ్రెస్ ఉంది కానీ, శకటం రిజెక్ట్ అయింది అని ఓ ట్వీట్ లో పేర్కొన్నారు. రిపబ్లిక్ వేడుకలలో శకటం ఎంపిక విషయం రాజకీయాలకు అతీతమైంది. గత మూడేళ్ళుగా తెలంగాణా శకటం కూడా రిజెక్ట్ అయింది. రిపబ్లిక్ డే ఉత్సవాల్లో రాష్ట్ర శకటానికి అనుమతించక పోవడం ఇదే తొలి సారి కాదు. వై.ఎస్ టైమ్ లో ఒకసారి, కిరణ్ టైమ్ లో మూడుసార్లు మన శకటాలను తిరస్కరించారు అని మరో ట్వీట్ లో ప్రస్తావించారు

తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష

• బీజేపీకి తెలంగాణ ప్రజలే బుద్ధి చెబుతారు • ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ఫారూఖ్ హుస్సేన్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్ష కు బీజేపీ నేతలు కచ్చితంగా మూల్యం చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్సీలు కర్నెప్రభాకర్, ఫారూఖ్ హుస్సేన్‌లు హెచ్చరించారు. తెలంగాణ కు అన్యాయం చేస్తున్న బీజేపీ నేతలకు ఏ ఎన్నికల్లోనైనా ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు. ఓటమి తో గుణపాఠాలు నేర్చుకోకుండా టీఆర్‌ఎస్‌పై ఎదురుదాడికి దిగితే బీజేపీ నేతలకు తగిన సమాధానం లభిస్తుందన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో అన్ని సీట్ల లో బీజేపీ డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని ఎమ్మెల్సీలు కర్నె ప్రభాకర్, ఫారూఖ్ హుస్సేన్‌లు జోస్యం చెప్పారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్ష పై స్పష్టమైన ప్రశ్నలు సంధించార న్నారు. కేటీఆర్, ప్రశ్నలకు సూటిగా సమా ,దానం ఇవ్వకుండా కేంద్రమాజీమంత్రి దత్తాత్రేయ నోటికొచ్చినట్టు ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మాజీ మంత్రి దత్తాత్రేయ పై తమకు సానుభూతి ఉందని. తెలంగాణ బిడ్డను మంత్రి వర్గం నుంచి తప్పించినందుకు బాధ పడ్డామన్నారు. తెలంగాణ భవన్‌లో కర్నెప్రభాకర్ ,ఫారూఖ్ హుస్సేన్‌లు మీడియాతో మాట్లాడుతూ కనీసం మంత్రి వర్గం నుంచి బయటకు వచ్చాక అయినా తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధాని మోడీ పై దత్తాత్రేయ ఒత్తిడి తెస్తే హర్షించేవాళ్ళమన్నారు. తెలంగాణ హక్కుల వైపు నిలబడాల్సిన దత్తాత్రేయ కేంద్రం అంతా చేసిందని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. తెలంగాణ కు 2 లక్షల కోట్ల రూపాయలు కేటాయించామని అమిత్ షా చెప్పినపుడు సీఎం కెసిఆర్ ఆధారాల తో సహా ఖండించారని గుర్తు చేశారు. దత్తాత్రేయ పాడిందే పాడరా అన్నట్టుగా... అమిత్ షా పాటనే మళ్లీ పాడారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడిన దానిపై సరైన వివరణ ఇవ్వకుండా దత్తాత్రేయ గాలి మాటలతో విమర్శలకు దిగడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీజేపీ అంటే భారతీయ జూటా పార్టీ అని దత్తాత్రేయ వ్యాఖ్యలు మరోమారు నిరూపించాయని కర్నె ప్రభాకర్ విరుచుకుపడ్డారు.తమకార్యాలయం పై బీజేపీ పేరు ను మార్చి కొత్త బోర్డు తగిలించుకోవాలంటూ అపహాస్యం చేశారు. నీతి ఆయోగ్ మిషన్ కాకతీయ ,మిషన్ భగీరథ లకు 24 వేల కోట్ల రూపాయలు సాయం చేయాలని ప్రతిపాదించినా కేంద్రం ఎందుకు తిరస్కరించిందో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. కేంద్రమంత్రి మేఘవాల్ నీతి ఆయోగ్ సిఫారసు ను తిరస్కరించామని పార్లమెంటు వేదిగా చెప్పినందుకు దత్తాత్రేయ సహా తెలంగాణ బీజేపీ నేతలు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. తెలంగాణ లో బీజేపీ శాఖ ను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకున్నా దత్తాత్రేయ వత్తాసు పలికేలా స్పందించడం దురదృష్టకరమన్నారు. సీఎం కెసిఆర్ ,మా ఎంపీ లు పలు దఫాలుగా ఒత్తిడి చేస్తే గానీ ఎయిమ్స్ లాంటి సంస్థలు తెలంగాణ కు రాలేదని పేర్కొన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన కు కేంద్రం ముందుకొచ్చినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదనే దత్తాత్రేయ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రానికి ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు రావాల్సిన నిధుల కన్నా అదనంగా ఒక్క పైసా నైనా కేటాయించారా ? అంటూ ప్రశ్నించారు. 24 గంటల విద్యుత్ సరఫరా కేంద్రప్రభుత్వం ఘనతే అయితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దాన్ని ఎందుకు అమలు చేయలేక పోతున్నారో దత్తాత్రేయ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతు బంధు ,రైతు బీమా .రుణమాఫీ లాంటి చర్యలతో వ్యవసాయానికి ఊతం





ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ఉదారంగా సాయం చేయాల్సిన భాద్యత కేంద్రప్రభుత్వానికి లేదా ?అంటూ ప్రశ్నించారు. తెలంగాణ నుంచి అగ్రభాగాన పన్నుల వాటా పొందుతున్న కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సాయం చేయాల్సిన కనీస భాద్యత లేదా ? అంటూ నిలదీశారు. తెలంగాణకు విభజన చట్టం కింద న్యాయం గా రావాల్సిన అంశాల పై తెలంగాణ బీజెపి నేతలు నో రెందుకు మెదపడం లేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టులకు సాయం విషయం లో తెలంగాణ పై శీత కన్ను దేనికని, బీజేపీ పాలిత రాష్ట్రాలకు అడగకుండనే సాయం చేస్తున్న కేంద్రానికి తెలంగాణ డిమాండ్ల పై స్పందించక పోవడం నేరం కాదా ? అంటూ కర్నె ప్రభాకర్ శరపరంపరగా ప్రశ్నాస్త్రలు సంధించారు. కేంద్ర సాయం పై బీజేపీ నేతలు అబద్దాలతో కూడిన పుస్తకాలు ఎన్ని వేసినా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. దత్తాత్రేయ వేసే అబద్దపు పుస్తకం పై చర్చకు సిద్ధంగా ఉన్నామని, చర్చ ఎక్కడో నిర్ణయిస్తే దత్తాత్రేయ స్థాయి కి తగ్గ నాయకుడిని పంపిస్తామన్నారు. బీజేపీ కి రాజ్యాంగం పట్ల విశ్వాసం లేదని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రొటెం స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలు నిరూపిస్తున్నాయన్నారు. తతక్షణమే రాజాసింగ్ తన వ్యాఖ్యల పై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారమే సీనియర్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ ను ప్రభుత్వం ప్రొటెం స్పీకర్ గా నియమించిందన్నారు. బీజేపీ లౌకిక వాద పార్టీ కాదని మరోసారి నిరూపితమైందన్నారు.

బీజేపీకి రాజీనామా చేయలేదు

ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ



ఢిల్లీ,సూర్యబ్యూరో: బీజేపీకి రాజీనామా చేసినట్లు వచ్చిన వార్తలను ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ ఖండించారు. తాను నియోజకవర్గ సమస్యలపై కేంద్ర పెద్దలతో మాట్లాడేందుకు ఢిల్లీకి వచ్చినట్లు స్పష్టం చేశారు. అసలు తానింకా బీజేపీ అధ్యక్షుడు అమిత్ షానే కలవలేదని వెల్లడించారు. గుడ్‌బై చెప్పి జనసేనలో చేరబోతున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఆయన భార్య ఇప్పటికే జనసేనలో కీలక రోలు పోషిస్తున్న నేపథ్యంలో ఆకుల సత్యనారాయణ కూడా జనసేనలో చేరబోతున్నారని ఊహాగానాలు వెలువడ్డాయి. ఇదిలా ఉంటే బీజేపీలోనే ఉన్నానని ఆకుల క్లారిటీ ఇచ్చి.. రాజీనామా చేసినట్లు వచ్చిన పుకార్లకు ఫుల్ స్టాప్ పెట్టారు

ఇది మోదీ ఎన్నికల జిమ్మిక్కు: వీహెచ్

హైదరాబాద్, సూర్య ప్రధాన ప్రతినిధిః ఎన్నికల ముందు వాగ్ధానాలు చేయడం ప్రతి ఒక్క రాజకీయ నాయకులకు అలవాటై పోయిందని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. అగ్రవర్ణాలకు రిజర్వేషన్ కోటా కేంద్రం ప్రకటించింది. అగ్రకులాల్లో ఆర్థికంగా వెనుకబడిన (ఈబీసీ) వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్టు ప్రకటించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఈ కోటా వర్తిస్తుందని మోదీ ప్రకటించారు. దీనిపై స్పందించిన వీహెచ్ మీడియాతో మాట్లాడుతూ ఇది మోదీ ఎన్నికల జిమ్మిక్కని విమర్శించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్రానికి పంపిస్తే.. అక్కడ బిల్లు పాస్ కాలేదని అన్నారు. ఇప్పుడు మోదీ కొత్త అస్త్రం తెరపైకి తెచ్చారని.. ఎన్నికలు దగ్గరపడడంతో అగ్రకులాల ఓటర్లను ఆకట్టుకునేందుకు మోదీ 10 శాతం రిజర్వేషన్ అంశం తీసుకువచ్చారని విమర్శించారు. 25 ఏళ్ల క్రితం అమలైన మండల కమషన్ 27 శాతం ఉంటే దాన్ని ఎందుకు అమలు చేయడం లేదని వీహెచ్ ప్రశ్నించారు. లోకల్ బాడీలో తమ రిజర్వేషన్ తగ్గించారని, మరి 10 శాతం రిజర్వేషన్ ఎట్లా సాధ్యమవుతుందో తనకు అర్థం కావడంలేదన్నారు



సంక్రాంతికి ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః సంక్రాంతి పండుగను పురస్కరించుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను నడిపించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఈనెల 11 నుంచి సికింద్రాబాద్-విశాఖపట్నం నడుమ నాలుగు ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. ఇందులో భాగంగా కాకినాడ పోర్టు-లింగంపల్లి వరకు, మచిలీ పట్నం-సికింద్రాబాద్ వరకు రాయన్‌పాడ్ ద్వారా రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. అలాగే సికింద్రాబాద్- విశాఖపట్నం-సికింద్రాబాద్ వరకు రెండు సువిధ స్పెషల్ రైళ్లు నడవనున్నాయి. ఇందులో 82733 నంబర్ గల సువిధ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 4 గంటలకు బయలుదేరి మరుసటి ఉదయం 4.50 గంటలకు విశాఖపట్నంకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 82734 నంబర్ గల రైలు విశాఖపట్నం నుంచి ఉదయం 5.35 గంటలకు బయలుదేరి మరుసటి రోజు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ రెండు ప్రత్యేక రైళ్లు కాజీపేట, ఖమ్మం, రాయన్‌పాడు, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడదవోలు, రాజమండ్ర, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతాయి. కాగా, పైన పేర్కొన్న అన్ని రైళ్లలో ఏసీ 2 టైర్, ఏసీ త్రీ టైర్, స్లీపర్ క్లాస్ కోచ్‌లుంటాయి. భీమవరం టౌన్ నుంచి ఒక రైలు : సంక్రాంతి పండుగ నేపథ్యంలో భీమవరంటౌన్ స్టేషన్ ద్వారా కాకినాడ పోర్టు నుంచి లింగంపల్లి వరకు ఒక సువిధ స్పెషల్ రైలును కూడా నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా నంబర్ 82730 గల రైలు కాకినాడ పోర్టు నుంచి ఉదయం 11 గంటలకు బయల్దేరి మరుసటి రోజు 9.55 గంటలకు లింగంపల్లికి చేరుకుంటుంది. ఈ రైలు కాకినాడ టౌన్, సామర్లకోట, ద్వార కవుడి, రాజమండ్ర, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, అకిత్వు, కైకలూరు, గుడివాడ, రాయన్‌పాడు, ఖమ్మం, కాజీపేట, సికింద్రాబాద్, బేగంపేట ఆగుతుంది. కాగా, ఈ రైలులో కూడా ఏసీ 2 టైర్, ఏసీ 3 టైర్, ఏసీ చైర్‌కార్, స్లీపర్‌క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లుంటాయి.

మచిలీపట్నం-సికింద్రాబాద్ వరకు మరొకటి.. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని సువిధ స్పెషల్ రైలును మచిలీపట్నం నుంచి సికింద్రాబాద్ వరకు ఒక ప్రత్యేక రైలును నడిపించనున్నారు. 82729 నంబర్ గల సికింద్రాబాద్ సువిధ స్పెషల్ రైలు జనవరి 20న మచిలీపట్నం నుంచి బయలుదేరి మరుసటి రోజు సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది. ఈ రైలు గుడివాడ, రాయన్‌పాడు, ఖమ్మం, వరంగల్, కాజీపేట స్టేషన్లలో ఆగుతుంది. ఈ ప్రత్యేక రైలులో ఏసీ 2 టైర్, ఏసీ 3 టైర్, ఏసీ చైర్ కార్, స్లీపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లుంటాయి. కాగా ఈ రైళ్లు విజయవాడ స్టేషన్‌ను తాకకుండా విజయవాడ బల్బ్ లైన్ ద్వారా నడుస్తాయి.

ప్రధాని మోడితో టీఆర్‌ఎస్ ఎంపీలు భేటీ

కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని వినతి



ఢిల్లీ, మేజర్‌న్యూస్ః టీఆర్‌ఎస్ పార్టీకి చెందిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు సోమవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. దేశ రాజధానిలో టీఆర్‌ఎస్ కార్యాలయానికి భూ కేటాయింపుపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ జితేంద్ర్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్య సభ, లోక్‌సభలో టీఆర్‌ఎస్‌కు 17 మంది ఎంపీలు ఉన్నారని పేర్కొ న్నారు. అర్బన్ డెవలప్‌మెంట్ గైడ్‌లైన్స్ ప్రకారం, పార్టీ కార్యాలయ నిర్మాణానికి 1000 చదరపు గజాల స్థలం ఇవ్వాలని కోరారు. రాజేం ద్రప్రసాద్ రోడ్డులో ఖాళీగా ఉన్న స్థలాన్ని టీఆర్‌ఎస్ పార్టీకి కేటాయించాలని ప్రధానిని కోరినట్లు ఎంపీలు తెలిపారు. జాతీయస్థాయిలో ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని భావిస్తోన్న టీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సంక్రాంతి పండుగ తరువాత ఢిల్లీలో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయ ఏర్పాటుకు శంకుస్థాపన చేసే అవకాశాలున్నాయి. హస్తినతోపాటు జిల్లాల్లోను కార్యాలయాల నిర్మాణాన్ని టీఆర్‌ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

13 నుంచి స్వీట్ అండ్ కైట్ ఫెస్టివల్



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధిః ఈ నెల 13 నుంచి 15వ తేదీ వరకు నగరంలోని సికిం ద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో అంత ర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ను నిర్వహించనున్నారు. ఈ ఉత్స వానికి సంబంధించిన బ్రోచర్ ను రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం సోమవారంనాడు సచివాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బుర్రా వెంకటేశం మాట్లాడుతూ..కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ ఈసారి అత్యంత ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. భారత దేశ సంస్కృతిని చాటే విధంగా ఈ ఫెస్టివల్ ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మహిళలు, పలు దేశాలకు చెందిన వారు ఆయా రాష్ట్రాలు, దేశాల స్వీట్స్ ను ఈ ఉత్సవాల్లో ప్రదర్శిస్తారని వెల్లడించారు. అదేవిధంగా పలు దేశాలకు చెందిన పతంగులను ఈ ఉత్సవాల్లో భాగంగా ఎగురవేస్తారని చెప్పారు. గత ఏడాది కైట్, స్వీట్ ఫెస్టివల్ కు 7 లక్షల మంది వచ్చారని, ఈ దఫా కూడా 10 లక్షల మంది వస్తారని అంచనా వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈబీసీ రిజర్వేషన్ బీజేపీ ఎన్నికల జిమ్మిక్కు: శ్రీధర్‌బాబు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ లబ్ధిపొందేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నదని కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నేత, ఎమ్మెల్యే డి.శ్రీధర్‌బాబు మండిపడ్డారు. కేంద్రం పార్లమెంట్‌లో మంగళవారం ప్రవేశపెడుతున్న ఈబీసీ రిజర్వేషన్ బిల్లు రాజకీయాల్లో చిచ్చురేపుతోంది. ఈబీసీ రిజర్వేషన్ బీజేపీ ఎన్నికల జిమ్మిక్కు అని కాంగ్రెస్ నేత శ్రీధర్‌బాబు ఆరోపించారు. రిజర్వేషన్లు 50శాతం మించడానికి వీలు లేదన్నారు. ఎన్నికల ముందు చర్చ చేసి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని, బీజేపీకి ఈబీసీ వర్గాల ప్రజలపై చిత్తశుద్ధి లేదని శ్రీధర్‌బాబు విమర్శించారు.

మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి

• బి సి విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి • విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సమావేశం డిమాండ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః బి సి విద్యుత్ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో జరిగిన రాష్ట్ర బి.సి విద్యుత్ ఉద్యోగుల సంఘం సమావేశానికి ముఖ్య అతిదిగా ఆర్.కృష్ణయ్య విచ్చేసి ప్రసంగించారు. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టడానికి చట్టపరమైన, రాజ్యంగా పరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవు. కేంద్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడం, బి సి వ్యతిరేక వైకరి అవలంబించడం మూలంగానే పెట్టలేదు. రాజ్యాంగ బద్ధమైన మండల్ కమీషన్ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. చట్టబద్ధమైన పార్లమెంటరి కమిటీ చైర్మన్ నాచియప్పన్ కమిటీ బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సు చేసింది. ఇక ఇటీవల సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ రిజర్వేషన్ల కేసు సందర్భంగా జనాభా ప్రకారం ఉద్యోగుల సంఖ్య లేకపోతే బీసీ లకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని తీర్పు చెప్పింది. అన్ని వైపుల నుంచి బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు పెట్టాలని సిఫార్సులున్నాయి. ఉంటే కానీ కేంద్ర ప్రభుత్వం ప్రమోషన్లలలో రిజర్వేషన్లు పెట్టకుండా బి.సి లకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగాలు ఉంటే బి సి ఉద్యోగులు కేవలం 7 లక్షల 50 వేలకే పరిమితం అయ్యారు. దేశ జనాభా లో 56 శాతం ఉన్న బి.సిలకు 14 శాతం ప్రాతినిధ్యం మాత్రమే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 71 సం. రాల తర్వాత కూడా బి.సిలకు న్యాయం జరగడం లేదు. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వరంగ సంస్థలు, కార్పొరేషన్లు, బ్యాంకింగ్, రక్షణ రంగం నుండి మొదలు కొని రాష్ట్రపతి, ప్రధానమంత్రి కార్యాలయాల వరకు బి సి లకు ప్రాతినిధ్యం లేదు. బి సి ఉద్యోగులు అటెండర్లు, వాచ్ మెన్లు గానే మిగిలిపోతూ, గెజిటెడ్ అధికారి కాకుండానే పదవి విరమణ చేస్తున్నారు. మండల్ కమీషన్ సిఫార్సు ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో 27 % బి సి రిజర్వేషన్లు ప్రవేశపెట్టిన 25 సంవత్సరాల తరువాత కూడా బి.సి ఉద్యోగుల శాతం పెరుగక పోవడం శోచనీయం. ఉద్యోగుల సంఖ్య 12.శాతం దాటకపోవడం బి సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించకపోవడం వల్లనే ఇంత అన్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమార స్వామి , ప్రధాన కార్యదర్శి వెంకన్న గౌడ్, బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, యాదగిరి, డాక్టర్ చంద్రుడు, అశోక్ కుమార్, రవీందర్, మేఘనాథ్, రామలింగం, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



బాబు ఒత్తిళ్లకు తలొగ్గితే కోర్టుకు వెళతాం



విజయవాడ, మేజర్‌న్యూస్: ఏపీ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపైన జరిగిన హత్యాయత్నం కేసు నిరూపించడానికి అవసరమైతే న్యాయ పోరటానికి దిగుతామం టున్నారు వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి అన్నారు. సోమవారంనాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షుడి మీద జరిగిన హత్యాయత్నం కేసులో చంద్రబాబు ఒత్తిళ్లకు తలొగ్గి పోలీసులు విచా రణకు సహకరించకపోతే వారిపైన కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామని హెచ్చ రించారు. పోలీసులు విచారణకు సహకరించాలని ఎన్ఐఏ చట్టంలో సెక్షన్ 9 స్పష్టంగా చెబుతోందని గుర్తు చేశారు. సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా అడ్డుకున్న చంద్రబాబు, ఇప్పుడు ఎన్ఐఏను కూడా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్ఐఏ విచారణను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్తే దానిపైన పోరాడాల్సిన బాధ్యత కూడా ఎన్ఐఏదేనని తెలిపారు. ఎన్ఐఏ విచారణకు సహకరించని అధికారులపై ఐపీసీ 166 సెక్షన్ ప్రకారం కోర్టులో రిట్ దాఖలు చేస్తామన్నారు.

అభద్రతాభావంలో ఉన్నారు

బాబుపై ఆనం విమర్శ

నెల్లూరు, మేజర్‌న్యూస్ఃసమస్యలను ప్రస్తావించేందుకు వెళ్లిన వ్యక్తులపై ఏపీ సీఎం చంద్రబాబు చిందులేయడం సిగ్గుచేటని వైసీపీ నేత, మాజీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు అభద్రతాభావంతో వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. అందుకే ఓ మహిళను ఫినిష్ చేస్తానని వ్యాఖ్యానించారని దుయ్యబట్టారు. నెల్లూరులోని తన ఇంట్లో జరిగిన మీడియా సమావేశంలో ఆనం మాట్లాడారు. ఏపీలో ఎవరిని ఎవరు ఫినిష్ చేస్తారో రాబోయే ఎన్నికల్లో తేలిపోతుందని ఈ సందర్భంగా ఆనం అన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 54 నెలల్లో ఏపీలో టీడీపీ సాధించిన అభివృద్ధి శూన్యమన్నారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పందిస్తూ జగన్ సీఎం అయితే మాజీ మంత్రి ఆనంకు ఉన్నత స్థానం కల్పిస్తారన్నారు. ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్థానాల్లో వైసీపీని గెలిపించుకునేందుకు సమష్టిగా కృషి చేద్దామన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం

• సామాజిక, కుల వివక్షకు గురయ్యే వర్గాలకే రిజర్వేషన్లు • అమెరికా వంటి దేశాల్లో నల్ల జాతీయులకే రిజర్వేషన్లు
• బీసీల ప్రయోజనాలను దెబ్బతీస్తే సహించేది లేదు • బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు కల్పించాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. ఇష్టమొచ్చినట్టుగా రిజర్వేషన్లు ఇస్తామంటే కుదరదని, అరవై శాతం రిజర్వేషన్లు పెంచుతామంటే ఊరుకోమని, కేంద్రం నిర్ణయాన్ని నిరసిస్తూ పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. సోమవారం నాంపల్లిలోని ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియం వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ బీసీ అయినప్పటికీ..బీసీల ప్రయోజనాలను దెబ్బ తీస్తే సహించేది లేదన్నారు. సామాజిక, కుల వివక్షకు గురయ్యే వర్గాలకు రిజర్వేషన్లు కల్పించారని, కానీ పేదరిక నిర్మూలన కోసం కాదని కృష్ణయ్య తెలిపారు. దేశంలోని 52శాతం గల బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదన్నారు. ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ అన్ని కులాల వారికి వారి వారి జనాభా ప్రకారం రిజరేషన్లు కల్పిస్తే..ఎవరికి అభ్యంతరం లేదన్నారు. కేంద్రంలోని 14లక్షల ఉద్యోగాలు, రాష్ట్రంలోని 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తే..అగ్రవర్ణాలకు న్యాయం జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 7దశాబ్దాలు గడిచిపోయినా. ఇంత వరకు బీసీలకు చట్ట సభలలో 12శాతం, ఉద్యోగ రంగంలో 14శాతం ప్రాతినిధ్యం దక్కలేదని, అసలు మనం ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని దుయ్యబట్టారు. ప్రధాని నరేంద్ర మోదీకి దమ్ముంటే దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీలకు 53 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.



8న అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రం

విజయవాడ, సూర్య బ్యూరో : కడప జిల్లా రాజంపేట మండలం పొలి గ్రామంలో అంతర్జాతీయ నైవుణ్యాభివృద్ధి కేంద్రాన్ని జనవరి 8వ తేదిన ప్రారంభించడం జరుగుతుందని ప్రభుత్వ సలహాదారు డా.రవికుమార్, పి.వేమూరి సోమవారం ఒక ప్రకటనలో తలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ఏపి ఎన్ఆర్‌టి ఈ సంస్థను ఏర్పాటు చేస్తున్నారన్నారు. జనవరి 8వ తేది మంగళవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర మార్కెటింగ్ మరియు వేర్‌హౌసింగ్, పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, ఫిషరీస్, సహకార శాఖ మంత్రి సి.హెచ్ ఆదినారాయణరెడ్డి, రాజంపేట శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ మేడ మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ఉన్నతాధికారులు, కడప జిల్లా పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు అధికారులు తదితరులు పాల్గొననున్నారు. ఈ శిక్షణా కేంద్రం ద్వారా ప్రతి ఏడాది 960 మందికి అంతర్జాతీయ స్థాయిలో నాలుగు విభాగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఇందుకోసం అంతర్జాతీయ శిక్షణా సంస్థ మెక్టన్ ట్రైనింగ్, టెక్నికల్ సర్వీసెస్స్, కతర్, మరియు స్నాతే కన్సల్టింగ్, సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ల, దుబాయి, యూఎఈ ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతున్నదని రవికుమార్ తెలిపారు. ఈ సర్టిఫికేట్ పొందిన యువతకు గల్ఫ్‌దేశాల్లో మంచి ఉపాధిఅవకాశాలు దక్కించుకునే అవకాశం ఉందన్నారు. ఇందుకు సంబంధించి గల్ఫ్‌కంపెనీలతో ఒక అవగాహన ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు.

సంపాదకీయం
editpage@suryaa.com

కుక్కపై రాళ్లు వేశాడని యువకుడిని కాల్చి చంపిన యజమాని

న్యూఢిల్లీ : తన పెంపుడు కుక్కపై రాళ్లు విసిరాడన్న ఆగ్రహంతో ఓ యువకుడిని కాల్చి చంపాడు ఒక వ్యక్తి. ఈ ఘటన న్యూఢిల్లీలోని వెల్‌కమ్ కాలనీలో జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, 30 సంవత్సరాల అఫ్తాక్ అనే యువకుడు నడిచి వెళుతుంటే మెహతాబ్ అనే వ్యక్తి పెంపుడు కుక్క అరిచింది. అఫ్తాక్‌ను కరిచేందుకు ప్రయత్నించింది. దీంతో అఫ్తాక్ రోడ్డుపై ఉన్న కొన్ని రాళ్లు తీసుకుని దానిపైకి రువ్వాడు. దీన్ని గమనించిన మెహతాబ్ ఇంటిలోకి వెళ్లి, తన తుపాకి తెచ్చి, అఫ్తాక్‌పై కాల్పులు జరిపాడు. అప్తా అఫ్తాక్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినా ప్రాణాలు దక్కలేదు. ఈ విషయంలో కేసు నమోదు చేశామని, ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని, అతన్ని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నా మని పోలీసు అధికారి అతుల్ ఠాకూ ర్ వెల్లడించారు.

మోదీ ఎన్నికల అస్త్రం!

ఎన్నికల ముంగిట ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బ్రహ్మాస్త్రాన్ని విడిచిపెట్టారు. అగ్రవర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లను కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లును మంగళవారం లోక్ సభలో ప్రవేశపెడతారు. దేశంలో 41శాతం ఓబీసీలున్నారు. అంటే దేశ జనాభాలో వీరి సంఖ్య 53కోట్లు. ఓబీసీలకు దేశంలో 27శాతం రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. తాజాగా ప్రకటనతో దేశంలో రిజర్వేషన్ల శాతం 59.5 కానుంది. 50శాతం మించి రిజర్వేషన్లు ఉండకూడదంటూ సుప్రీం కోర్టు మైనార్టీ రిజర్వేషన్లపై వ్యాఖ్యానానికి తిలోదకాలిచ్చిన సంగతి ఇక్కడ ప్రస్తావనార్హం. అయితే ఇక్కడ చిన్న తేడా ఉంది. అది మతపరమైన రిజర్వేషన్. మోదీ ప్రస్తుతం ఎత్తుకున్నది అన్నిటికీ అతీతంగా అగ్రవర్ణాల్లో పేదలకు న్యాయచేసే భారాన్ని. సహజంగానే ఏ నిర్ణయానికి పూర్తిస్థాయిలో ఆమోదముద్ర పడదు. వేయించుకోవాలి. ముందు అగ్రవర్ణాల రిజర్వేషన్స్ అమలుకు వీలుగా రాజ్యాంగ సవరణ చేయాలి. ఇది చేయాలంటే పార్లమెంటు అనుమతితో పాటు రాష్ట్రాలలో మూడింట రెండు వంతుల అంగీకారం తెలపాలి. ఒక పక్కన ఎన్నికలు తరుముకొచ్చేస్తున్నాయి. ఫిబ్రవరిలోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశముంది. అంటే ఈలోగానే పని పూర్తయిపోవాలి. దీనికి తోడు ఎదురయ్యే సవాళ్లు సైతం ఎదుర్కోగలగాలి. పెద్ద స్థాయిలో కాకపోయినా కొద్దిపాటి స్థాయిలో మోదీ నిర్ణయానికి నిరసన గళాలు వినిపించాయి. మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించే వీలు రాజ్యాంగంలో లేదని అంటున్నారు. బీసీల నేత ఆర్. కృష్ణయ్య దీనిపై ఘాటుగానే స్పందించారు. జనాభాలోని కులాల దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలనేది ఆయన డిమాండ్. జయప్రకాశ్ నారాయణ్ వంటి మేధావులు మోదీ నిర్ణయానికి అనుకూలంగా మాట్లాడారు. అదే సమయంలో దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఒకసారి రిజర్వేషన్ ఉపయోగించుకున్న వారు వాటిని విడిచిపెడితే మంచిదని కూడా సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ, ఈ కారణంగా దేశంలో ఎటువంటి అలజడులూ రేగకుండా చూసుకోవడం ముఖ్యం. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో మండల్ కమిషన్ సిఫార్సులను అమలుచేసేందుకు ప్రయత్నించడంతో రేగిన అల్లర్లను ఇప్పటికీ మరువలేకున్నాం. ఆ రిజర్వేషన్లకూ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయానికి సంబంధం లేనప్పటికీ అసలా మాట వింటేనే భయంతో వణికిపోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీ అంశమూ రాజకీయంగా మారిపోతున్న ప్రస్తుత తరుణంలో అగ్రవర్ణాలకు రిజర్వేషన్లను పార్టీలు ఏ విధంగా తీసుకుంటాయన్నది ప్రశ్న. అధికారమే పరమావధిగా సాగుతున్న పార్టీలు.. అవి అధికార పార్టీ కానివ్వండి.. ప్రతిపక్షాలు కానివ్వండి.. పంతాలూ పట్టుదలలకూ పోతూ వ్యవస్థను అతలాకుతలం చేస్తున్నారు. ఒక నిర్ణయం తీసుకుంటే దానికి సంబంధించి ప్రయోజనాలేమిటి... వాటిల్లే నష్టాలేమిటి అనేది ఏ పార్టీ ఆలోచించడం లేదు. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయాన్ని ఎన్నికల జిమ్మిక్కు లేదా మ్యాజిక్‌గా ప్రతిపక్షాలు అభివర్ణిస్తున్నాయి. వారు అలా భావించడంలో తప్పు లేదు. ఒకపక్క బీజేపీ గ్రాఫ్ పడిపోతోంది. ప్రతిపక్షాలు ఏకమవుతున్నాయి. ఎన్డీయే అధికారాన్ని సవాలు చేస్తున్నాయి. ఈ దశలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా ఇలాగే ఆలోచిస్తాయి. తమ పట్ల ఉన్న వ్యతిరేకతను కొంతయినా తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తాయి. రఫేల్ ఒప్పందంపై కాంగ్రెస్ భీకరంగా విమర్శల బాంబులు కురిపిస్తోంది. డీ మానిటైజేషన్, జీఎస్టీ అమలులో వైఫల్యాలు ఎటూ ఉండనే ఉన్నాయి. యువిలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తన అజెండాను పక్కాగా అమలుచేసుకుంటూ వెడుతోంది. లోక్‌సభలో రాహుల్ విరుచుకుపడుతున్నారు. మోదీ కాపలాదారు కాదు..దొంగ అంటూ.. ఆరోపిస్తున్నారు. ఆ విషయాన్ని ప్రజలలో ఎస్టాబ్లిష్ చేసేందుకు శతథా ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో అధికారంలో ఉండే పార్టీ పీఠాన్ని నిలుపుకోవడానికి అంతే ప్రయత్నిస్తుంది. ఒకప్పుడు ఎన్నికలంటే విలువలుండేవి. ఇప్పుడు విలువల వలువలను విప్పేస్తున్నారు. ఏం చేస్తే తమకు అనుకూలంగా మార్చుకోగలమనే తపన అన్ని పార్టీలూ ఒంటబట్టించుకున్నాయి. మోదీ అంటే సర్వేసర్వత్రా రాజకీయ వర్గాలలో ఆ మాటకొస్తే సొంత పార్టీలోనూ వ్యతిరేకత నెలకొంది. మిత్రపక్షాలు దూరమవుతున్నాయి. ఇప్పటికే శివసేన, టీడీపీ ఎన్డీయే నుంచి బయటకొచ్చేశాయి. అంటే కొత్త మిత్రులను వెతుక్కోవలసిన అగత్యం 2014లో అప్రతిహత విజయం సాధించిన బీజేపీకి దాపురించింది. అందుకే కొత్త నేతను సిద్ధం చేసి పెట్టుకుంది. మోదీ నిర్ణయం ఓట్లని రాలుస్తుందీ.. బీజేపీని మళ్లీ పీఠంపై కూర్చోబెడుతుందా వేచి చూడాల్సిందే. మోదీ ఇక్కడితో ఆగుతారా మరేమైనా ప్రజాకర్షక నిర్ణయాలు ప్రకటించబోతున్నారా అనేది కూడా ఆసక్తికరంగా మారింది.

రాజకీయానికి పునాదులు పంచాయతీలు

తెలంగాణ రాష్ట్రంలో పంచాయితీల పాలకవర్గాల ఎన్నికలకు నగారా మోగింది. సహజంగా అనేక గ్రామాలు వర్గ రాజకీయాలతో ముడిపడినందున ఒక్కసారిగా పల్లెల్లో పరిస్థితి మారిపోయింది. అన్ని చోట్ల ఉద్రిక్త వాతావరణం ఏర్పడిందని కూడా పేర్కొనవచ్చు. డా రాజకీయ నేతలకు వ్యూహ ప్రతివ్యూహాలు రూపొందించుకోవడానికి, బలమైన అనుచరవర్గం తయారుచేసుకోవడానికి పంచాయితీ ఎన్నికలను ఒక పావుగా వాడుకోవడానికి అవకాశం వుంటుంది. ఒకప్పుడు సర్పంచులుగా ఎన్నికవడం అంటే.... హోదా కింద గౌరవ మర్యాదలకింద భావించేవారు. మొదట గ్రామ పంచాయితీ సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ఆ తరువాత అంచలంచెలుగా ఎదగాలని నిర్ణయించుకునేవారు. ప్రారంభంలో ఉమ్మడి రాష్ట్రంలో మూడంచెల పంచాయితీ వ్యవస్థ వుండేది. సర్పంచ్‌లుగా గెలిచిన వారిలో ఒకరు సమితి అధ్యక్షునిగా ఎన్నికయ్యేవారు. ఈ హోదా ఎమ్మెల్యే హోదాకు సమానంగా వుండేది. మొత్తం అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లతో ఒక పంచాయితీ సమితి వుండేది. పంచాయితీ సమితి ప్రెసిడెంట్లుగా ఎంపికైనవారిలో ఒకరిని జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నుకునేవారు. ఇపడు ఒక సమితి స్థానంలో నాలుగైదు మండల ప్రజా పరిషత్తులు ఏర్పడ్డాయి. మొదట సర్పంచ్‌లుగా గెలిచిన వారిలో చాలామంది భవిష్యత్తులో మంత్రుల స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులైన జలగం వెంగళరావు, కోట్ల విజయభాస్కరరెడ్డి లాంటి ప్రముఖులు మొదట సమితి ప్రెసిడెంట్లుగా ఎన్నికైనవారే. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా వున్నపడు 1985లో నూతన పంచాయితీరాజ్ చట్టం తీసుకు రావడంతో సమితులు రద్దయ్యాయి. చివరిగా సమితి అధ్యక్షుల ఎన్నికలు ఉమ్మడి రాష్ట్రంలో 1980లో జరిగాయి. ఎన్.టి.రామారావు తీసుకొచ్చిన కొత్త పంచాయితీ చట్టంలో కూడా మూడంచెల పంచాయితీ వ్యవస్థ (సర్పంచ్, మండల పరిషత్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు) ఉన్నప్పటికీ నేరుగా ప్రత్యక్ష ఎన్నికలు ఏర్పాటు చేశారు. సర్పంచ్‌తో పాటు మండల అధ్యక్షుని, జిల్లా పరిషత్ అధ్యక్షుని నేరుగా ప్రజలు ఎన్నుకునేలా చట్టంలో మార్పులు చేశారు. 1986లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. అప్పట్లో దేవేందర్‌గౌడ్ లాంటి నేతలు జిల్లా పరిషత్ ఛైర్మన్లుగా ఎంపికయ్యారు. తరువాత ఉమ్మడి రాష్ట్రంలోనే ఐదంచెల పంచాయితీ వ్యవస్థ 1995లో అమలులోకి వచ్చింది. గ్రామ సర్పంచుతో పాటు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జిల్లా పరిషత్ ఛైర్మన్ అనే ఐదు విభాగాల వ్యవస్థలు ఏర్పడ్డాయి. ఎంపీటీసీల నుంచి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిని, జడ్పీటీసీల నుంచి జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎన్నుకుంటున్నారు. జడ్పీటీసీలు మండల స్థాయి నిడివితో ఓటర్ల ద్వారా ఎన్నికవుతున్నారు. ఎంపీటీసీలు చిన్న గ్రామ పంచాయితీ అయితే.... ఒకరు, పెద్ద పంచాయితీ అయితే... ఇద్దరు ముగ్గురు అనే విధంగా 2000 నుంచి 3000 మంది ఓటర్లతో ఒక్కొక్కరు ఎన్నికవుతున్నారు. గతంలో గ్రామపంచాయితీలకు ఒక పద్ధతి ప్రకారం కాకుండా ఆరేడు సంవత్సరాలకు ఇంకా పైబడి ఎన్నికలు జరిగేవి. ఇలా 11 సంవత్సరాల తరువాత 1980లో ఎన్నికలు జరిగాయి. తరువాత 1987లో ఏడు సంవత్సరాలకు ఎన్నికలు జరిగాయి. ఈ విధంగా అస్థవ్యస్థంగా వున్న పంచాయితీ వ్యవస్థకు రాజ్యాంగ పరిధిలో చట్టభద్రత వుండాలని 1989లో అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ నూతన పంచాయితీ చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలయ్యేలా తీసుకొచ్చారు. గ్రామ పంచాయితీలకు ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎమ్మెల్యే, ఎం.పీ.ఎన్నికల తరహాలో క్రమం తప్పకుండా ఎన్నికలు జరిగేలా సర్పంచులకే నేరుగా చెక్‌పవర్ వుండాలనీ కేంద్రం నుంచి వారి ఖాతాలోకి నిధులు వెళ్లాలని భావించారు. ఆ నిధులకు పంచాయితీరాజ్ రోజ్‌గార్ నిధులు అని పేరు పెట్టారు. అయితే.... అప్పట్లో రాజీవ్‌గాంధీ ఈ చట్టానికి నాందీ పలికి మొదట ఆర్డినెన్స్ తీసుకొచ్చారు. దీనికి 1992లో పీ.వీ.నరసింహారావు ప్రధానమంత్రిగా వున్నపడు 73వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగ భద్రత ఏర్పడింది. మొదట్లో సర్పంచ్ పదవిని హోదాకింద భావించినవారు.... రానురానూ రాజకీయ, వ్యాపార, ఆర్థిక లాభాల కొరకు ఉపయోగించుకునేలా మారారు. ప్రపంచీకరణలో భాగంగా అనేక గ్రామాలలో, నేషనల్ హైవే పక్కన వుంటున్న పల్లెలలో భూమి విలువ పెరగడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం వృద్ధి చెందడం, కొత్త కొత్త వ్యాపార పరిశ్రమలు, కార్పొరేట్ కళాశాలలు రావడం వంటివి శరవేగంగా మార్పులు చెందుతూ వచ్చాయి. ఇందులో భాగంగా రియల్ ఎస్టేట్ వెంచర్లకు, పరిశ్రమల యజమానులకు తప్పనిసరిగా గ్రామపంచాయితీ పాలకవర్గం అనుమతి అవసరం కావడంతో తద్వారా సర్పంచ్‌లకు, ఇతర పాలకవర్గ సభ్యులకు భారీఎత్తున కమీషన్ల రూపంలో ఆదాయం వస్తున్నది. ఇలాగే.... కొన్ని మేజర్ పంచాయితీలనందు ఈత, తాటి, చింత వనాలు వుండడం, చేపలు, రొయ్యలు పెంపకానికి కత్రిమంగా చెరువులు ఏర్పడడం, సహజసిద్ధంగా వున్న చెరువులలో కూడా చేపల వేలాన్ని, వనాల వేలాన్ని వేలంపాటలో పంచాయితీ తరపున పాడటం, గ్రామాలలో సిమెంట్ రోడ్లకు, కుగ్రామాల అనుసంధానంలో భాగంగా కీలు రోడ్లు ఏర్పడటం వీటిలో కొన్నింటికి నేరుగా కేంద్ర ప్రభుత్వ నిధులు, వరల్డ్ బ్యాంక్ నిధులు వస్తుండడం వల్ల వీటి కాంట్రాక్ట్ పనుల ద్వారా సర్పంచులకు, వార్డ్ మెంబర్లకు భారీగా ఆదాయం ఈ మధ్య సమకూరుతోంది. అందుకే .....కొన్ని మేజర్ పంచాయితీ ఎన్నికలలో కోటి రూపాయలవరకు గెలుపునకు ఖర్చు పెట్టే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత పంచాయితీ ఎన్నికలు ఉమ్మడి రాష్ట్రంలో 2013లో నిర్వహించారు. ఈ ఎన్నికలలో అంతకు ముందు 2007లో జరిగిన ఎన్నికలలో చిత్తూరు జిల్లా తిరుపతి సమీపంలోని తిరుచా నూరు, రేణిగుంట, హైదరాబాద్ శివారులో వున్న శంషాబాద్, విజయవాడ, గుంటూరు నగరాల మధ్య వున్న కొన్ని గ్రామ పంచాయితీలలో, విశాఖ జిల్లాలో వున్న కొన్ని తీర ప్రాంత గ్రామ పంచాయితీల ఎన్నికలలో సర్పంచుల అభ్యర్థులు కోటి రూపాయల వరకు వెచ్చించారు. నేడు తెలంగాణలో జరుగుతున్న ఇటువంటి కొన్ని ముఖ్యమైన గ్రామ పంచాయితీలలో మరింత హెచ్చు స్థాయిలో ఖర్చు పెట్టడానికి అభ్యర్థులు సిద్ధంగా వున్నారు. హోదా, గౌరవాలను దృష్టిలో పెట్టుకొనేకాకుండా భవిష్యత్తు రాజకీయాలకు ఈ పదవి పునాది ఏర్పడుతుందని కేవలం వెయ్యి మంది ఓటర్లు వున్న చిన్న పంచాయితీలలో ఆదాయం లేకపోయినప్పటికీ కొంత మంది 10 లక్షల నుంచి 20 లక్షలు వెచ్చించడానికి సిద్ధమవుతున్నారు. నేటి ఈ గ్రామ పంచాయితీల కోలాహలం చూస్తుంటే..... మహాత్మాగాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్యం ఇక భవిష్యత్తులో ఎండమావిగా మారే ప్రమాదం ఉందని యావన్మంది గ్రహించాలి.

తిప్పినేని రామదాసప్పనాయుడు
ఛైర్మన్, ముద్ర వ్యవసాయ, నైపుణ్యాభివృద్ధి బహుళార్థ సహకార సంఘం,
సెల్ : 99898 18212

ఆంధ్రలో పొత్తుపై కాంగ్రెస్ డైలమా?



మల్యాల పళ్లంరాజు
9705347795

- టీడీపీతో కలిస్తే ఏమవుతుందనే సందేహం
- వ్యూహ రచనలో పార్టీలు
- మహాకూటమిపై సందేహాలు
- పార్లమెంటు ఎన్నికల్లో పొత్తు వద్దంటున్న కాంగ్రెస్ సీనియర్లు
- తెలంగాణలో టీడీపీ అపకీర్తి మూటగట్టు కొందన్న నేతలు

కొత్త సంవత్సరం వచ్చేసింది. 2019 అనగానే రానున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలే గుర్తుకువస్తాయి. ఈ ఎన్నికలకోసం వివిధ రాజకీయ పార్టీలు ఇప్పటికే వ్యూహరచనలో తలమునకలై ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ తో సహా జాతీయ స్థాయిలో బీజేపీ యేతర ప్రతిపక్షాల మహా కూటమి ఏర్పాటుకు ఇప్పటికే సన్నాహాలు జోరుగా సాగిస్తున్నారు. కేంద్రంలో కాంగ్రెస్, ఇతర పార్టీల కూటమి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే లక్ష్యంతో మహాకూటమి ఏర్పాటు సన్నాహాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తెలుగుదేశం అధినేత తెలంగాణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని ప్రజాకూటమిలో భాగంగా పలు స్థానాల్లో పోటీచేశారు. భవిష్యత్ లోనూ కాంగ్రెస్ తో పొత్తు కొనసాగగలదని కూడా ప్రకటిస్తూ వస్తున్నారు. అయితే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎదురైన చేదు అనుభవం దృష్ట్యా రెండు తెలుగు రాష్ట్రాలలోని కాంగ్రెస్ నాయకులు, తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో కాంగ్రెస్ టీడీపీ పొత్తు భవిష్యత్‌పై అనుమానాలు తలెత్తుతున్నాయి.

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా టీడీపీ కాంగ్రెస్ ప్రజాకూటమిగా జతకట్టడాన్ని ఆ రాష్ట్ర ఓటర్లు తిరస్కరించారని, ఇరు పార్టీల పొత్తును కింది శ్రేణి కార్యకర్తలు చిత్తశుద్ధితో బలపరచలేదని, ఫలితంగా ఓట్ల బదలాయింపు జరగలేదని ఈ ఎన్నికల ఫలితాల విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలోని కొందరు కీలక నేతలు ఇదే భావన వ్యక్తం చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ (తెలుగుదేశంతో సహా) ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోరాదని ఇప్పటికే కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి సీనియర్లు వాదిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2019 పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశంతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకోవాలా లేక ఒంటరిగా పోటీ చేయాలా అన్న అంశం చర్చనీయాంశంగా మారింది.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీతో జాతీయ స్థాయిలో మహా కూటమి ఏర్పాటుకు చేస్తున్న ప్రయత్నాల మాట ఎలా ఉన్నా.. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ కింది స్థాయి కార్యకర్తలు ఇప్పటికీ పొత్తుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా లేరు. తెలంగాణలో టీడీపీ కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోకుండా ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధించి ఉండేదని ఆ పార్టీ కార్యకర్తలు అభిప్రాయ పడుతుండగా, కాంగ్రెస్ శ్రేణుల్లోనూ ఇదే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ టీడీపీ పొత్తు వల్ల తెలంగాణలో కాంగ్రెస్ కనీసం మరో 30 సీట్లు కోల్పోయిందని వాదిస్తున్న కాంగ్రెస్ అభిమానులు లేకపోలేదు.

అభినవ చాణక్యుడు చంద్రబాబు ఆలోచన మరో విధంగా ఉంది. ఏ ఎన్నికలు వచ్చినా తెలుగుదేశం ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకోవడం ఆనవాయితీ. అందుకే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు కొనసాగించాలని కోరుతున్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్న ఏకైక లక్ష్యంతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో కలసి మహా కూటమి తను రూపొందించుతూ ఏపీలో కాంగ్రెస్‌తో పొత్తు లేకపోతే మహా కూటమికి అర్థమే వుండదని భావిస్తున్నారు. ప్రస్తుతం అసెంబ్లీలో కనీస ప్రాతినిధ్యం లేని కాంగ్రెస్ కు ఓ 5 పార్లమెంటు సీట్లు, 25 అసెంబ్లీ సీట్లు కేటాయించడం ద్వారా ఏపీలో కాంగ్రెస్ టీడీపీ పొత్తు కొనసాగించాలని కోరుకుంటున్నారు. ఇందుకోసం తెలంగాణ ఎన్నికల ముందే కాంగ్రెస్ పొత్తును వ్యతిరేకించిన దేశం ముఖ్య నాయకులను ఒప్పించేందుకే సంసిద్ధమవుతున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ తో చేయి కలిపినందువల్ల తెలుగుదేశం పార్టీకి వచ్చిన లాభం కన్నా, వచ్చిన నష్టం, అపకీర్తి ఎక్కువని చాలామంది పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. అయినా చంద్రబాబు ఏపీలో కాంగ్రెస్ తో పొత్తును మొండిగా కొనసాగిస్తే, ఏపీలోనూ తెలంగాణ పరిస్థితి ఎదురౌతుందనే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని చంద్రబాబుకు సుస్పష్టంగా చెప్పే ధైర్యం సీనియర్ నాయకులు కూడా చేయలేకపోతున్నారు. చంద్రబాబు ఆలోచన మరోలా ఉంది. పొత్తులో 5 పార్లమెంటు, 25 అసెంబ్లీ సీట్లను కాంగ్రెస్ అంగీకరించకుండా ఒంటరిగా 175 స్థానాల్లో పోటీ చేసేందుకు సన్నద్ధమైతే, ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలవచ్చుకదా. ఆ విధంగా ప్రతిపక్ష వైఎస్ ఆర్ సీపీను చావుదెబ్బకొట్టవచ్చుకదా అన్న ధోరణిలోనూ ఆలోచిస్తున్నారు. అందుకే ముందస్తు వ్యూహంలో భాగంగా తనను దుమ్మెత్తి పోస్తున్న పవన్ కల్యాణ్ జనసేన పార్టీకి స్నేహ హస్తం అందించేందుకు సంసిద్ధమయ్యారు. ఉత్తరాదిలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపొందినంత మాత్రాన ఎపిలో కాంగ్రెస్ ఓటు బ్యాంకు గతం కన్నా పెరిగిన అంచనాలు లేవు. కాంగ్రెస్ కు కొన్ని సీట్లు ఇచ్చితే వారు కాస్తా ఓటమి పాలైతే తెలంగాణ లాగా మొదటికే మోసం వస్తుందనే భయం ముఖ్యమంత్రి తో పాటు టిడిపి నేతలతో వుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రలో దాదాపు తుడిచి పెట్టుకుని పోయిన కాంగ్రెస్ నామమాత్రంగానే మిగిలింది. ఆంధ్రప్రదేశ్‌లో పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా. వాస్తవానికి కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంతా జగన్ వైఎస్ ఆర్ పార్టీ వెంటపోయింది. పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రులు ఇప్పటికే ఆ పార్టీలో చేరారు. కాంగ్రెస్‌ను విడిచి పెట్టలేక, ఏ పార్టీలోనూ చేరలేని నాయకులే ఆ పార్టీని అంటిపెట్టుకుని ఉంటున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ 175 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేసేందుకు తగిన అభ్యర్థులు లేరు. గెలిపించే కార్యకర్తలు లేరు. అందువల్లనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కొంత డైలమాలో ఉన్నారు. కాంగ్రెసును వదలి పెట్ట లేరు. వారి వలన వచ్చే ఓట్లు పెద్దగా వుండని తెలుసు. అయినా తప్పదు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ తో మహా కూటమి నిర్మాతగా తాను చేస్తున్న ప్రయత్నాలు సజావుగా సాగాలంటే, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోక తప్పని పరిస్థితి. అందువల్ల కాంగ్రెస్ తో ఏపీలో పొత్తు కోసమే చివరివరకూ చంద్రబాబు కట్టుబడి ఉంటారని అన్పిస్తున్నది. పార్లమెంటు ఎన్నికల నాటికి రాజకీయ చిత్రంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే.





రామానుజమ్...కేసీయారిజమ్...



రమేశ్ హజారి
9390919090

- ప్రజల త్యాగాలు-కేసీఆర్ పోరాట పటిమ
- తెలంగాణ సాకారానికి కీలకాంశాలు
- స్వయం పాలన నిలబెట్టుకోవడమే ప్రధాన లక్ష్యం
- నిర్దిష్ట కార్యాచరణపైనే సీఎం మొగ్గు

మొన్నటి ఎన్నిక ల్లో కెసీఆర్ సారు గెలిస్తే గడ్డం తీస్తనని యాదగిరి నర్సన్నకు మొక్కుకున్న. పొద్దుగాల లేశీ గుట్టకు పోయిన ఇచ్చిన మాట నిలవెట్టుకున్న.. సారు ప్రమాణ స్వీకారం చేసే టయానికి తిరిగి వచ్చిన. నువ్వు నాస్తికునివిగానే..మల్ల గిదేంది..అని కొంతమంది మిత్రులు నన్ను నిలదీసే ప్రయత్నం చేసింద్రు. అయితే నా స్టయిల్లో నీను వాల్లను సమాధానపరిచిన్ననుకోన్రి...అది వేరే విషయం.(నీను ఏమి చెప్పి సమాధానపరిచిన్నో...వొక వ్యాస రూపంలో మల్లా చెప్త.. ఇక్కడ దాని కొనసాగింపు చెప్పదలుచుకున్న) నాస్తికత్వమా, ఆస్తికత్వమా అనేదానికంటేగూడా..ప్రజల త్యాగాలు, కేసీయార్ గారి పోరాట పటిమ రాజనీతిజ్ఞత దార్శనికతతో మనుగడలోకి వచ్చిన తెలంగాణ స్వయం పాలనను నిలవెట్టుకోవడమే నేటి వర్తమాన ప్రధాన లక్ష్యం. వచ్చిన తెలంగాణ ఎక్కుతున్న నిచ్చెన మెట్ల మీంచి జారిపడకుంటా చూస్కోవా లె., కాలానుకూల నిర్దిష్ట కార్యాచరణ ను చేపట్టాలి. అందుకు అనుసరించవలసిన అన్ని మైన్ స్ట్రీమ్ మార్గాలనూ అనుసరించాల్సిందే. సిఎం కేసీయార్ అదే చేస్తున్నరు. మందులు కనిపెట్టే మల్టీనేషన్ కంపినోల్లు ముందుగాల వాటిని ఎలుకల మీద ప్రయోగాలు చే స్త రు. అనేక రాజకీయ సిద్ధాంతాలను పట్టుకొచ్చిన ఆంధ్ర ఆధిపత్య వ్యవస్థలు అట్లనే తెలంగాణ ప్రజలను ప్రయోగశాలలో ఎలుకలుగా మార్చి నరు. దశాబ్దాలపాటు తెలంగాణ సామాజిక రాజకీయ ఆర్థిక సాంస్కృతిక ప్రయోగాలకు బలి చేసిన్రు. ఇంకా ఆగకుండా అటువంటి విఫలయత్నం చేస్తనే వున్నరు. అయినా చింతాకుమందం వురోగతిలేదు. కారణమేందంటే వాల్ల ప్రయోగాలకు నిర్దిష్టత లోపించడం. సామాజిక వైరుధ్యాలను అంచనావేయడంలోని వారి అవగాహన రాహిత్యం, విప్లవాన్ని(మార్పు) సాధించేందుకు, నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ చేపట్టడంలో విఫలమవడం.వేల ఏండ్ల నించి కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకుపోయిన మత ధర్మకర్తల సిద్ధాంతకర్తల పాటి కూడా ఈ దేశీయ అధునాతన విప్లవకారులు, తమ విప్లవ కార్యాచరణను ప్రజల్లోకి తీసుకపోలేక పోయిన్రు. వారి వారి ఫ్యూడల్ స్వీయ మానసిక ధోరణుల చుట్టూ విప్లవ సిద్ధాంతాలను తిప్పింద్రు. అది మార్పును అడ్డుకునేందుకు పనిచేసిందే తప్ప మార్పుతేలేక పోయింది.

నాటి సామాజిక విలువల ప్రకారం, పై వర్గాలకే పరమితమైన ఆధ్యాత్మిక చింతన కింది కులాలకూ విస్తరించాలని భావించిన రామనుజుడు తన తాత్వికతను కిందికులాలకు అందించే కార్యాచరణకు పూనుకున్నరు. ఉత్పత్తిలో భాగమయ్యే సకలజనులు ముక్కు, మూతి మూసుకుని జపం చేస్తూ కూసుంటే కుదరదు కావట్టి...వారి భౌతిక జీవితానికి ప్రాధాన్యతనిస్తూనే ఆధ్యాత్మిక దైవ చింతనను అలవాటు చేయాలనుకున్నడు. దైనందిన భౌతిక జీవన గమనాన్ని ఆధ్యాత్మికతకు అనుసంధానించనిదే మానవ మనుగడకు పరమార్థం దొరకదు అనే జ్ఞానంతోని వేయి సంవత్సరాల క్రితం దక్షిణ భారతాన విశి ష్టాదై ్వత సిద్ధాంతాన్నీ ప్రారంభించి దేశవ్యాప్తంగా విస్తరింప చేసిండు రామానుజుడు. నేడు ఆయుధాల తో చేసే విప్లవ కార్యాచరరణ ఎంతటి రాడికల్ చర్యో నాడు రామానుజుని కార్యాచరణ కూడా అంతే. అది నాటి ప్రజలను విశేషంగా ఆకట్టుకోని రామానుజుని పథాన నడిపించింది. ప్రజల ఆదరణ పొందింది. దీని ద్వారా మనం ఏమి అర్థం చేసుకోవాలంటే ...మార్పు కావాలంటే నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలె.. అని.ఆధ్యాత్మిక భౌతిక కోణం లో ఇక్కడ కొన్ని అంశాలను శ్రద్ధగా పరిశీలిద్దాం.. జీవం జీవి వేరుకారు రొండు వొక్కటే అనీ, జగము మిథ్య



అనీ (పాశ్చాత్య దేశాల్లో కాంట్, హెగెల్ విశ్లేషించినారనే భావన వలే) అద్వై ్వత దర్శనాన్ని ముందుకు తెచ్చిన ఆది శంకరుని సిద్ధాంతం.. తర్వాతి కాలంలో తీవ్ర వక్రీకరణకు గురై నది. 'మిథ్య' అంటే 'శూన్య' 'భ్రమ' అనే తప్పుడు భావన ప్రచారంలోకి వచ్చిన నేపథ్యంలో, శంకరానంతర అద్వై ్వతం, దైనందిన భౌతిక జీవనాన్ని విస్మరించి ధ్యానానికి పెద్ద పీటవేసింది. అంతా వుత్తదే అనే భావన మనిషిని బైరాగిని చేసి ప్రాపంచిక వ్యవహారాలనుంచి దూరం చేసి..వొక (ఉతోపియన్) ఊహాజనిత లోకాన్ని సృష్టించింది.అట్లాకాదు., తన గమ్యాన్ని చేరుకునేందుకు వాహిక భౌతిక శరీరమే..దాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదు... భౌతిక శరీరం ద్వారా మాత్రమే ఆధ్యాత్మిక అలౌకికతత్వాన్ని చేరుకోవాలె...అందుకు కొన్ని సన్మార్గాలను అనుసరించాలె, కుల, మత సారస్యతను పాటించాలని చెబుతుంది రామానుజుని విషిష్టాద్వై ్వత సిద్ధాంతం. టు రీచ్ ది గోల్, ది మీన్స్ అండ్ ఇట్ ప్రోపం ప్రాక్టీస్.. ఆల్సో ఇంపార్టెంట్ అనే అంతస్సారమే విశిష్టాద్వై ్వతంలో ఇమిడివున్నది. ఆత్మ శరీరం వొక్కటే అనే భావన మాత్రమే సరిపోదు. శరీరం(కార్యం) ద్వారా ఆత్మను(ఆచరణ) సమన్వయపరుచుకోని పరమాత్మను (గమ్యాన్ని) చేరాలె..ఇదీ గమ్యాన్ని చేరే రామానుజుని మార్గం. వక్రీకరణకు గురైన శంకరుని అద్వై ్వతాన్ని, దాని కాళ్ళపై నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా 'విశిష్ఠఅద్వై ్వతాన్ని' రామానుజుడు సరికొత్త సామాజిక-ఆధ్యాత్మిక విప్లవంగా ముందుకు తీసుకోచ్చాడు. అదే తీరులో తెలంగాణాలో రకరకాల రూపాల్లోని మార్క్సిజం, వివిధ అస్తిత్వ ఉద్యమాల సారాన్ని సమకాలీన సామజిక, రాజకీయ పరిస్థితులకు సృజనాత్మకంగా కెసిఆర్ అన్వయించారు. రామానుజుడు విశిష్టాద్వై ్వతం లాగా వివిధ మార్క్సిస్ట్, అస్తిత్వ ఉద్యమాల అంతస్సారాన్ని సమకాలీన పార్లమెంటరీ ప్రజాస్వామ్య యుగంలో వినూత్న రూపంలో 'కేసీయారిజం'గా నేడు అవతరించింది. తెలంగాణ ఉద్యమానికి.. గమ్యం తెలుసు (తెలంగాణ సాధన) అదెట్ల వస్తదో తెలుసు (పార్లమెంటులో బిల్లు పెట్టడం ద్వారా) కానీ అందుకు సంబంధించిన కార్యాచరణ (ఎన్నికల్లో పాల్గొనే పార్లమెంటరీ పంథా) మాత్రం కెసీఆర్ కు పూర్వం, నిర్ధిష్టితకు విరుద్ధం గా సాగింది.ఎన్నికల బహిష్కరణ విధానాన్ని అట్లనే అనుసరిస్తే ఈ దేశంలో తెలంగాణ రాష్ట్రం వచ్చేదా.? అందికే కేసీయార్ ఉద్యమంలోకి అడుగుపెట్టినంకనే తెలంగాణ దిశగా దిశగా గమ్యాన్ని చేరుకునే దారి సుగమం అయింది. కేసీఆర్ ప్రాక్టైజ్‌డ్ ఎ ప్రోపర్ ప్రాక్టీస్ టు రీచ్ టార్గెటెడ్ గోల్, అండ్ అచ్చీవ్‌డ్ ఇట్ . దీన్నే కారల్ మార్క్స్ ఏమంటండే.....నిర్దిష్ట పరిస్థితులకు నిర్దిష్ట కార్యాచరణ అని చెప్తడు.కానీ దాన్ని విస్మరించి..కమ్యునిజంలోనే అంతావున్నదనే మంత్రాన్ని పటిస్తూ వర్తమాన దైనందిన జీవనానికి సంబంధించిన నిర్దిష్ట కార్యాచరణను విప్లవ మేధావి వర్గం నిర్లక్ష్యం చేసింది..అది వేరే విషయం. ఈ రెంటినీ పోల్చడంలో ప్రధాన ఉద్దేశం.. అనుసరణీయం అయిన పంథా అవసరాన్ని తెలిపేందుకే. శంకరుని అద్వై ్వతం., గుణాత్మకంగా రూపాంతరం చెంది కుల, మత సామరస్యతను బోధించే , సామాజిక అసమానతలను తిరస్కరించే రామానుజుని విశిష్టాద్వై ్వత రూపంలో సమాజానికి ఆనాడు విముక్తి మార్గం చూపించింది. అదే తీరులో నేడు కేసీయారిజం తెలంగాణ సమాజానికే కాదు, దేశానికే ఒక వెలుగు బాటగా నిలిచింది. తెలంగాణ రావాలని అందరూ కోరుకున్నరు కానీ ఎట్లా వస్తదో., వచ్చినంక ఎట్లా నిలబడుతదో...కేసీయారిజమ్ చూయించింది. రేపు దేశానికి కూడా దశ దిశ ను చూయించ బోతున్నది.



వెనక్కి తగ్గిన ట్రంప్: గోడకు బదులు స్టీల్ కంచె

వాషింగ్టన్: మెక్సికో సరిహద్దులో గోడ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గారు. గోడకు బదులుగా స్టీల్‌తో దృఢమైన కంచె ఏర్పాటు చేయాలని ట్రంప్ యంత్రాంగం నిర్ణయించింది. ఈ విషయాన్ని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. అమెరికా పాక్షిక షట్‌డౌన్ ముగించేందుకు తన యంత్రాంగం, డెమోక్రటిక్ పార్టీ నేతలతో చర్చలు జరుపుతోందని ట్రంప్ వెల్లడించారు. త్వరలో సమస్య పరిష్కారమవుతుందన్నారు. మెక్సికోతో సరిహద్దులో గోడ నిర్మాణానికి నిధులు కేటాయిస్తేనే ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదిస్తానని ట్రంప్ పట్టుబట్టడం.. అందుకు డెమోక్రటిక్ నేతలు అంగకరించకపోవడంతో అక్కడ పాక్షిక షట్‌డౌన్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో డెమోక్రటిక్ నేతలు కూడా పట్టుదలతో ఉండడంతో షట్‌డౌన్ ముగించేందుకు ట్రంప్ కాస్త తన పట్టు వీడారు. మేము ప్రస్తుతం సరిహద్దులో కాంక్రీటు గోడకు బదులుగా స్టీలు కంచె ఏర్పాటు చేయాలని ప్రణాళిక వేస్తున్నాం. ఇది దృఢంగా ఉండడమే కాకుండా వలసలను అడ్డుకుంటుంది. ఇదే మంచి పరిష్కారం. స్టీలు కంచెను అమెరికాలోనే తయారుచేస్తాం అని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు మైక్ పెన్స్, పలువురు కీలక డెమోక్రటిక్ నేతలతో చర్చలు అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. డెమోక్రాట్లకు, పెన్స్‌కు జరిగిన సమావేశం ఫలవంతంగా జరిగిందని ట్రంప్ తెలిపారు. సరిహద్దు రక్షణ గురించి చాలా అంశాలు చర్చించినట్లు చెప్పారు. స్టీలు కంచె విషయంపై కూడా చాలా మంది అభిప్రాయాలు తీసుకున్నామన్నారు.

బిజినెస్

4-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,198.13
గరిష్ఠం	36,236.70
కనిష్ఠం	35,734.01
ముగింపు	**35,850.16**
మార్పు (పా)	155.06
మార్పు (శా)	0.43

&

నిఫ్టీ	
ఆరంభం	10,699.70
గరిష్ఠం	10,737.55
కనిష్ఠం	10,638.85
ముగింపు	**10,771.80**
మార్పు (పా)	44.45
మార్పు (శా)	0.41

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,257.46	+38.29	+0.34
S&P BSE SENSEX Next 50	32,579.94	+9.23	+0.03
S&P BSE 100	11,048.40	+32.66	+0.30
S&P BSE Bharat 22 Index	3,468.34	+17.70	+0.51

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HDIL	27.20	+1.75	+6.88
DISHTV	41.45	+2.35	+6.01
REPCOHOME	417.65	+22.65	+5.73
VSTIND	3,231.40	+161.90	+5.27
GODREJPROP	713.95	+34.80	+5.12

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TATASTEELPP	73.45	-8.15	-9.99
IBULHSGFIN	793.50	-36.80	-4.43
GPPL	96.35	-4.35	-4.32
DENABANK	13.75	-0.60	-4.18
LAKSHVILAS	82.90	-3.45	-4.00

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
BERGEPAINT	318.20	190.67	6025933
AXISBANK	637.45	93.68	1472429
YESBANK	186.95	78.67	4132250
MARUTI	7349.00	45.75	62188
INFY	671.15	45.26	675873

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	69.4814	యూరో	79.3890
యన్	64.21	పౌండ్	88.5943

అమ్మకాల ఒత్తిడికి గురైనా లాభాలు

- 155 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్
- 44 పాయింట్లు లాభపడ్డ నిఫ్టీ
- లాభపడ్డ ఇన్ఫోసిస్, మారుతి, ఓఎన్జీసీ
- పుంజుకున్న బంగారం, వెండి ధరలు
- రూ. 40 వేల మార్క్‌ను దాటిన కిలో వెండి ధర
- పెరిగిన పెట్రోలు ధర
- లీటరు పెట్రోలుపై 21 పైసల పెంపు
- 8 పైసలు పెరిగిన డీజిల్ ధర
- ఢిల్లీలో రూ. 68.50కి పెట్రోలు ధర



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు కొత్త వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో అమ్మకాల ఒత్తిడికి గురైనప్పటికీ... చివర్లో లాభాలను గడించాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 155 పాయింట్లు పెరిగి 35,850కి చేరుకుంది. నిఫ్టీ 44 పాయింట్లు వుంజుకుని 10,772 వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంక్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మారుతి, ఎన్టీపీసీ, ఓఎన్జీసీ తదితర కంపెనీలు లాభాలను మూటగట్టుకున్నాయి. యస్ బ్యాంక్, కోల్ ఇండియా, బజాజ్ ఆటో, డాక్టర్ రెడ్డీస్, బజాజ్ ఫైనాన్స్, హిందాల్కో షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో టీసీఎస్, ఇన్ఫోసిస్, మారుతీ, యాక్సిక్ బ్యాంక్, ఇన్‌ఫ్రాటెల్, టాటా మోటార్స్, టైటాన్ షేర్లు లాభాలను ఆర్జించగా.. బజాజ్ ఫైనాన్స్, డా.రెడ్డీస్, యస్ బ్యాంక్, హిందాల్కో, కోల్ ఇండియా, బజాజ్ ఆటో షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి.

వుంజుకున్న బంగారం, వెండి ధరలు: పసిడి, వెండి ధరలు పెరిగాయి. కొనుగోలుదారుల అండతో సోమవారం బంగారం ధర పెరిగింది. రూ.150 పెరగడంతో పది గ్రాముల బంగారం ధర రూ.32,650కి చేరింది. అంతర్జాతీయ పరిణామాలు, డాలరు విలువ పడిపోవడంతో పాటు బంగారు ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ ఊపందుకోవడంతో పసిడి ధర వుంజుకున్నట్లు బులియన్ మార్కెట్ వర్గాలు వెల్లడించాయి.

పసిడి బాటలోనే వెండి పయనిస్తోంది. గత వారం స్వల్పంగా తగ్గిన వెండి ధర మళ్లీ వుంజుకొని రూ.40వేల మార్క్‌ను దాటింది. రూ.410 పెరగడంతో కేజీ వెండి రూ.40,010కి చేరింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ రావడంతో వెండి ధర పెరిగినట్లు ట్రేడర్లు చెబుతున్నారు. అటు అంతర్జాతీయంగా పసిడి ధర పెరుగుదలను నమోదు చేసుకుంది. న్యూయార్క్ మార్కెట్లో బంగారం ధర 0.33శాతం పెరగడంతో ఔన్సు 1,289.50 డాలర్లు పలుకుతోంది.

పెరిగిన పెట్రోలు ధర: చాలా రోజులుగా తగ్గుతూ వస్తున్న పెట్రోలు ధర సోమవారం నాడు స్వల్పంగా పెరిగింది. నేడు లీటరు పెట్రోలు ధరను 21 పైసల మేరకు, డీజిల్ ధరను 8 పైసల మేరకు పెంచుతున్నట్టు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు ప్రకటించాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఇటీవల క్రూడాయిల్ ధరలు స్వల్పంగా పెరిగిన నేపథ్యంలోనే ఓఎంసీలు ధరను పెంచాయి. పెరిగిన ధరల తరువాత ఢిల్లీలో పెట్రోలు ధర రూ. 68.50, డీజిల్ ధర రూ. 62.24గా ఉండగా, ముంబైలో పెట్రోలు ధర రూ. 74.16, డీజిల్ ధర రూ. 65.12గా ఉంది.

అనిల్ అంబానీకి సుప్రీం నోటీసులు



- ఎరిక్‌సన్ పిటిషన్ నేపథ్యంలో అనిల్ అంబానీకి సుప్రీం కోర్టు నోటీసులు
- నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలి -సుప్రీం
- తొలి విడతగా రూ. 118 కోట్లను చెల్లిస్తామన్న ఆర్‌కాం
- మొత్తం చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పిన ఎరిక్‌సన్

న్యూఢిల్లీ: రిలయన్స్ కమ్యూనికేషన్స్ చైర్మన్ అనిల్ అంబానీకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఎరిక్‌సన్ ఇండియా దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై స్పందన కోరుతూ సోమవారం నోటీసులు జారీ చేసింది. దీనికి నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాల్సిందిగా జస్టిస్ ఆర్.ఎఫ్. నారిమన్ నేతృత్వంలోని ధర్మాసనం అంబానీ, ఇతరులను ఆదేశించింది. అయితే బకాయి కింద రూ. 118 కోట్లను అంగీకరించాల్సిందిగా ఆర్‌కాం తరవున వాదించిన న్యాయవాదులు కపిల్ సిబల్, ముకుల్ రోహతగి కోర్టును కోరారు. అయితే ఎరిక్‌సన్ దీనికి ససేమిరా అంది. మొత్తం బకాయిని డిపాజిట్ చేయాలని తేల్చి చెప్పింది. దీంతో కోర్టు రిజిస్ట్రీలో రూ. 118 కోట్ల డిమాండ్ డ్రాఫ్ట్‌ను డిపాజిట్ చేయాల్సింగా ఆర్‌కాంను కోరింది.

అలాగే రిలయన్స్ జియోతో కూర్చొని చర్చించి సమస్యను పరిష్కరించుకోవాల్సిందిగా ఆర్‌కాంకు నారిమన్ సూచించారు. పరస్పరం సమస్యను పరిష్కరించుకోని పక్షంతో తామేమి చేయలేమని వ్యాఖ్యానించారు. మరోవైవు స్పెక్ట్రం ట్రేడ్ మార్గదర్శకాలకు కట్టుబడి ఆర్‌కాం కొనుగోళ్లపై సిద్ధంగా ఉన్నారా అని జియోను కూడా కోర్టు ప్రశ్నించింది. అయితే ముందస్తు బకాయిలతో ఉన్న సమస్యల నేపథ్యంలో, ఆర్‌కాంకు ఫిజికల్ గ్యారంటీ ఇచ్చేందుకు తాము సిద్ధంగా లేమని జియో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే కోర్టుకు తెలిపారు. స్వీడిష్ టెలికాం పరికరాల తయారీదారు ఎరిక్‌సన్ ఇటీవల ఆర్‌కాంపై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. అనిల్ అంబానీని అరెస్టు చేయాలని, దేశం విడిచి పారిపోకుండా నియంత్రించాలంటూ ఎరిక్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. తమకు చెల్లించాల్సిన రూ.550 కోట్లు చెల్లించకుండా కావాలని తాత్సారం చేస్తోందని ఆరోపించింది. బకాయిల చెల్లింవునకు వ్యక్తిగతంగా హామీ ఇచ్చిన అనిల్ అంబానీ గడువు తీరినా స్పందించడం లేదని, తద్వారా కోర్టు గడువును కూడా ఉల్లంఘించారని ఎరిక్‌సన్ తన పిటిషన్‌లో పేర్కొన్న సంగతి తెలిసిందే.

ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ విజయవంతం



ఫగ్వారా: పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫిషినల్ యూనివర్శిటీ(ఎల్‌పీయూ) ఆధ్వర్యంలో నిర్వహించిన 106వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి దేశ, విదేశాల నుంచి అత్యధిక సంఖ్యలో శాస్త్రవేత్తలు హాజరయ్యారు. భారత్ నుంచి 20 వేలమంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. 700కు మించిన శాస్త్రవేత్తలు ఈ సదస్సులో తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. అదేవిధంగా 150 స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. మొత్తం 30 వేల మంది ప్రజలు ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

ఫెడెక్స్‌కు ఫార్చ్యూన్ మ్యాగజైన్ గుర్తింపు

న్యూఢిల్లీ: ఫెడెక్స్ కార్ప్‌నకు ఫార్చ్యూస్ మ్యాగజైన్ తమ సంస్థకు గుర్తింపు అందించినట్లు, వైవిద్యత గల ఉత్తమ కార్యాలయాలు 2018 జాబితాలో తమకు మరోసారి గుర్తింపు లభించినట్లు ఫెడెక్స్ తెలిపింది. మహిళలు ఎదుర్కొన్న అనుభవాలు, వ్యక్తుల వర్ణం, సమాజంలోని సభ్యులు, బూమర్స్, వయోవృద్ధుల సంఖ్య ఆధారంగా వైవిధ్యతను గుర్తించి బెస్ట్ వర్క్‌ప్లేస్‌లను ఫార్చ్యూస్ గుర్తిస్తుంది. అలాగే ఈ జాబితాలో వైకల్యం గలవారిని కూడా లెక్కించడం జరుగుతుంది. తన పని ప్రదేశంలో వారు ఎదుర్కొంటున్న పరస్పర సహకారం, విశ్వాసం, గౌరవం మొదలైనవాటిపై ఉద్యోగులను సర్వే చేసి, ర్యాంకింగ్‌లను అందిస్తారు. అలాగే అదే వర్క్‌ప్లేస్‌లో తమ సహోద్యోగులతో తమ అనుభవాలను పోల్చుకునే అవకాశం కూడా ఇక్కడ పరిగణిస్తారు.

నగదు కొరత లేకుండా చూస్తాం

- సమస్యపై చర్యలు తీసుకుంటాం
- నిల్వల సమస్య లేదు
- చిన్న మధ్య తరహా పరిశ్రమలతో శక్తికాంత్ దాస్ భేటీ
- నేడు బ్యాంకింగేతర ఆర్థిక కంపెనీలతో సమావేశం



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థలో నగదు కొరత సమస్య ఉంటే.. దానిపై భారత రిజర్వు బ్యాంకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ అన్నారు. ప్రస్తుతానికి నగదు నిల్వల సమస్య చాలా వరకు తీరిందని వెల్లడించారు. సోమవారం నాడు శక్తికాంత్ దిల్లీలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగదు కొరత సమస్య తగ్గిందని, తరచూ ఈ అంశంపై సమీక్ష చేస్తున్నామని చెప్పారు. మంగళవారం నాడు శక్తికాంత్ బ్యాంకింగేతర ఫైనాన్షియల్ కంపెనీలతో సమావేశం కానున్నట్లు తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల వునర్నిర్మాణం కోసం వచ్చే రుణాల దరఖాస్తుల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని శక్తికాంత్ బ్యాంకులకు సూచించారు. ఆర్థిక వ్యవస్థలోకి నగదును పంపించడం అవసరాలను బట్టి ఉంటుందని, ఆర్బీఐ తగినంత నగదు నిల్వలను ఉంచుతుందని ఆయన పేర్కొన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థ డబ్బు కోల్పోవడాన్ని ఆర్బీఐ ఇష్టపడదని ఆయన వెల్లడించారు. చిన్న మధ్యతరహా వాణిజ్య సంస్థల రుణాల వునర్వ్యస్థీకరణపై ప్రతిపాదనలను బ్యాంకులు బేరీజు వేయాలని సూచించారు.

నగదు లభ్యతపై మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నగదు లభ్యత అవసరాలను కేంద్ర బ్యాంక్ పూర్తిస్థాయిలో పరిష్కరించిందని చెప్పుకొచ్చారు. అవసరమైతే మరింత లిక్విడిటీని మార్కెట్‌లో ప్రవేశపెట్టేందుకు ఆర్బీఐ చర్యలు చేపడుతుందని చెప్పారు. ప్రభుత్వం, ఆర్బీఐ మధ్య పలు అంశాలపై సంప్రదింవులు జరుగుతున్నా కేంద్ర బ్యాంక్ పరిధిలోని అంశాలపై తుది నిర్ణయం ఆర్బీఐదేనని తెలిపారు.

విస్తరణ ప్రణాళికల్లో మ్యాక్స్



హైదరాబాద్: భారతదేశపు సుప్రసిద్ధ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్‌ఫ్యాషన్ హైదరాబాద్‌లో తమ19వ స్టోర్‌ను సికింద్రాబాద్‌లోని ఎంజీరోడ్‌లో ఉన్న బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూమ్ పక్కన ప్రారంభించింది. ఈ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణా రీజియన్ టెరిటరీ హెడ్ ప్రశాంత్ పౌల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ పౌల్ మాట్లాడుతూ సరికొత్త ధోరణులు, శైలులతో మా వినియోగదారులకు సంతప్తి కలిగించడానికి మేమెప్పుడూ ప్రయత్నిస్తుంటాం. హైస్ట్రీట్ ఫ్యాషన్‌తో పాటుగా వింటర్ వేర్‌ల సమ్మేళనంలా మా వింటర్ శ్రేణి ఉంటుంది. ప్రొగ్రెసివ్ ఫ్యాబ్రిక్ పద్ధతిలో స్మార్ట్ క్యాజువల్ క్లాతింగ్ కలిగి ఉంటుంది. మోనాటనీ బ్రేక్ చేయాలని ఆరాటపడే నవతరపు ఫ్యాషన్ ప్రియులను దష్టిలో ఉంచుకుని దీనికి రూపకల్పన చేశామని తెలిపారు.

తొలగించిన సెక్షన్‌పై అరెస్టులా?

- ఇదే నిజమైతే చాలా సీరియస్
- అధికారులను జైలుకు పంపుతామని సుప్రీంకోర్టు హెచ్చరిక
- ఐటీ చట్టంలోని సెక్షన్ 66(ఏ) తొలగింపు
- దాని ప్రకారం 22 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



న్యూఢిల్లీ: తొలగించబడిన చట్టం పేరును చెబుతూ, పలువురిని అరెస్ట్ చేస్తున్నారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. 2015 నాటి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలో సెక్షన్ 66(ఏ)ను ఇప్పటికే తొలగించగా, 22 మందిని ఈ చట్టం కింద ప్రాసిక్యూట్ చేశారని పీయూసీఎల్ (పీవుల్స్ యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్) వేసిన పిల్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. మేము చాలా తీవ్రమైన చర్యలకు ఆదేశిస్తాం. ఇదే నిజమైతే చాలా సీరియస్ అవుతుంది. వారిని అరెస్ట్ చేయమని ఆదేశించిన అధికారులను జైలుకు పంపించక తప్పదు. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ఏనాడో నిర్ణయమైపోయింది. దాన్ని చూవుతూ అరెస్ట్ లేంటి?. నాలుగు వారాల్లో ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి అంటూ ధర్మాసనం కేసు విచారణను వాయిదా వేసింది.

పెరిగిన ప్రత్యక్ష పన్నుల వసూళ్లు

న్యూఢిల్లీ: ఏప్రిల్-డిసెంబరు 2018 మధ్య ప్రత్యక్ష పన్నుల వసూళ్లు 14.1 శాతం పెరిగినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనికి సంబంధించిన తాజా గణాంకాలను సోమవారం విడుదల చేసింది. మొత్తం రూ.8.74 లక్షల కోట్ల మేర ప్రత్యక్ష పన్నులు వసూలు అయినట్లు ఆర్థిక శాఖ పేర్కొంది. ఇక పన్ను రీఫండ్లు రూ. 1.30 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇవి 17 శాతం అధికమని ఆర్థిక శాఖ వెల్లడించింది. ఇక అడ్వాన్స్ ట్యాక్స్ కింద రూ. 3.64 లక్షల కోట్లు వసూలయ్యాయి. ఏడాది క్రితం ఇదే సమయంతో పోలిస్తే ఇవి 14.5 శాతం అధికం. రీఫండ్లను జారీ చేసిన అనంతరం నికర వసూళ్లు రూ. 7.43 లక్షల కోట్లుగా ఉన్నాయి.


బడ్జెట్‌లో నిర్దేశించుకున్న ప్రత్యక్ష పన్నుల వసూళ్ల లక్ష్యం రూ. 11.50 లక్షల కోట్లలో ఇది 64.7 శాతంగా ఉన్నట్లు ఆర్థికశాఖ తెలిపింది. ఏప్రిల్-డిసెంబరులో కార్పొరేట్ ఆదాయ పన్ను 14.8 శాతం, వ్యక్తిగత ఆదాయ పన్ను 17.2 శాతం వృద్ధి చెందాయి. రీఫండ్‌లను పరిగణనలోకి తీసుకున్న అనంతరం వ్యక్తిగత ఆదాయవు పన్నుల వసూళ్లలో నికరంగా 14.8 శాతం వృద్ధి ఉండగా, కార్పొరేట్ పన్ను వసూళ్లు 16 శాతం పెరిగాయి. ఏడాది క్రితం వసూళ్లలో ఆదాయం వెల్లడి పథకం కింద వచ్చిన రూ. 10.844 కోట్లు ఉన్నాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో అవి లేవని ఆర్థిక శాఖ పేర్కొంది.

నేడు ఆటో, క్యాబ్ సంఘాల బంద్

- మోటార్ వాహనాల చట్టం తెస్తున్న కేంద్రం
- వ్యతిరేకిస్తున్న కార్మిక సంఘాలు
- బలవంతంగా రుద్దుతున్నారని ఆవేదన

హైదరాబాద్: తెలంగాణలో ఆటోలు, క్యాబ్ లపై ఆధారపడి ప్రయాణించేవారికి ఇబ్బంది ఎదురుకానుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న మోటార్ వాహనాల సవరణ బిల్లు-2018ని నిరసిస్తూ రేపు ఆటోలు, క్యాబ్ లు నిలిచిపోనున్నాయి. ఈ మేరకు బంద్ కు దిగుతామని ఆటో, క్యాబ్ కార్మిక సంఘాలు ప్రకటించాయి. ఈ సందర్భంగా తెలంగాణ ఆటోడ్రైవర్ల యూనియన్ ఐకాస కన్వీనర్ మహమ్మద్ అమానుల్లాఖాన్, ఏఐటీయూసీ నేత బి.వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ.. మోటార్ వాహనాల బిల్లును కేంద్రంపై బలవంతంగా రుద్దుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ఆటో, క్యాబ్ బంద్, ఎల్లుండి నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీయే ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఫైనాన్షియర్ల దోపిడీని అరికట్టాలని కోరారు. ఈ సందర్భంగా బంద్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

పెరిగిన బీఎండబ్ల్యూ వాహన విక్రయం



న్యూఢిల్లీ: ప్రముఖ బీఎండబ్ల్యు గ్రూప్ ఇండియా అత్యధిక సామర్థ్యాన్ని ప్రదర్శించేలా తన మూడు బ్రాండ్లయిన బీఎండబ్ల్యు, మినీ, బీఎండబ్ల్యు మోటార్ వాహనాలు విక్రయిస్తూ వస్తోంది. గడచిన 2018లో బీఎండబ్ల్యు గ్రూప్ మొత్తం 11,105 వాహనాలను విక్రయించింది. ఇది 2017తో పోలిస్తే 13 శాతం అబివృద్ధిగా నమోదైంది. బీఎండబ్ల్యు ఇండియా అత్యధికంగా 10,405 వాహనాలను విక్రయించి 11 శాతం అభివృద్ధిని నమోదు చేసింది. అలాగే మినీ ఇండియా 66శాతం అభివృద్ధితో 700 యూనిట్లను విక్రయించింది. అదేవిధంగా స్మాల్ ప్రీమియం కార్ల సెగ్మెంట్‌లోనూ అభివృద్ధి సాధ్యమైంది. అదే విధంగా మోటార్ సైకిళ్ల ఉత్పత్తులు ప్రారంభించిన తొలి సంవత్సరంలో 2,187 వాహనాలను విక్రయించింది.

ఘనంగా బాష్ పవర్ టూల్స్ సిల్వర్ జూబ్లీ


బెంగళూరు: మెటల్ వర్కింగ్ పరిశ్రమల్లో అగ్రగామి తయారీదారు, మార్కెటీర్ అయిన బాష్ పవర్ టూల్స్ ఇండియా భారతదేశంలో తన 25 ఏళ్ల ప్రయత్నాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. బాష్ పవర్ టూల్స్ 25 ఏళ్ల కిందట 1993లోతన భారతీయ కార్యకలాపాలను ప్రారంభించింది. వర్క్ షాప్ ఫర్ ప్రిసిషన్ మెకానిక్స్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అనే సిద్ధాంతంపై ఇది నెలకొల్పబడింది. వినియోగదారులకు ఇది మెరుగైన జీవితం కోసం అందుబాటు పరిష్కారాలను అందిస్తోంది. ఈ సందర్భంగా బాష్ పవర్ టూల్స్ రీజనల్ బిజినెస్ డైరెక్టర్ ఫణీస్ పీకే మాట్లాడుతూ పాతికేళ్లుగా భారతదేశంలో బాష్ పవర్ టూల్స్ పలు సంస్థలకు విశ్వసనీయ వ్యాపార భాగస్వామిగా కొనసాగుతూ వస్తోందన్నారు.

ఐఫోన్ ఎలెవన్ ఫోన్ వీడియో లీక్

న్యూఢిల్లీ: కొత్త ఐఫోన్ మోడల్ ఎప్పుడెప్పుడు మార్కెట్లోకి వస్తుందా? అని ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్ ఫోన్ ప్రియులు ఎదురు చూస్తుంటారనడంలో సందేహం లేదు. ఇక, ఈ సంవత్సరం సెప్టెంబర్ లో మార్కెట్లోకి వస్తుందని భావిస్తున్న ఐఫోన్ ఎలెవన్ లో అదరగొట్టే ఫీచర్లు ఉన్నాయట. ఈ ఫోన్ కు సంబంధించిన వీడియో ఒకటి లీకై, వైరల్ అవుతోంది. ఇందులో కనిపిస్తున్న ప్రకారం, నూతన మోడల్ లో వెనుకవైవు మూడు కెమెరాలు ఉన్నట్టు తెలుస్తోంది. తన తాజా మోడల్ ఐఫోన్ ఎక్స్ ఎస్ లో వెనుక రెండు కెమెరాలు అమర్చిన యాపిల్, కొత్త మోడల్‌లో 3డీ ఇమేజ్ లకు మద్దతిచ్చేలా మరో కెమెరాను అమర్చనుంది.

కైగా అణు విద్యుత్ కర్మాగారం ప్రపంచ రికార్డు

- కర్నాటకలోని కైగా ప్లాంటు ఘనత
- 962 రోజుల పాటు నిరంతరాయ ఉత్పత్తి
- 2,300 గంటల పాటు నిలిపివేత
- ఆపై నిర్వహణ కార్యకలాపాల పర్యవేక్షణ



న్యూఢిల్లీ: 2018వ సంవత్సరం వెళుతూనే భారత్‌కు మరో ఖ్యాతిని తీసుకువచ్చింది. సుదీర్ఘకాలంగా అణువిద్యుత్ కర్మాగార కార్యకలాపాలు నిర్వహించి సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పింది.ఈ ఘనత కర్నాటకలోని కైగా జనరేటింగ్ స్టేషన్(కేజీఎస్) యూనిట్-1లో 220 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిచేయడంతో సాధ్యమైంది. కింగా-1 ఏకంగా నిరంతరాయంగా 962 రోజులపాటు ఉత్పత్తిసాగిస్తూ ఈ రికార్డును నెలకొల్పింది. డిసెంబరు 31, 2018తో ఈ రికార్డు సాధన పూర్తయ్యింది. నిరంతరాయంగా 31 నెలల పాటు కైగా-1 అణు విద్యుత్ ఉత్పత్తిని సాగించింది. ఈ రికార్డు అనంతరం కైగా-1 యూనిట్‌ను సుమారు 2300 గంటల పాటు నిలిపివేసి మెయింటనెన్స్ యాక్టివిటీస్‌ను పర్యవేక్షించనున్నారు. తరువాత దీనిని తిరిగి ప్రారంభించనున్నారు. గతంలో ఈ రికార్డును యూకేలోని హేషామ్-2 యూనిట్-8 సాధించింది. ఇది 940 రోజుల్లో ఈ రికార్డును పూర్తి చేసింది. ఇది కూడా నిరంతరాయ అణువిద్యత్ ఉత్తత్తితోనే సాధ్యమైంది. కాగా కింగా-1 రెండు ప్రపంచ రికార్డులను అధిగమించింది. గత ఏడాది అక్టోబరులో పీహెచ్‌డబ్ల్యూఆర్ ద్వారా 895 రోజుల పాటు నిరంతరాయంగా అణువిద్యుత్ ఉత్పాదనను సాగిస్తూ సరికొత్త రికార్డును స్థాపించింది. ఇదే రికార్డును అంతకు ముందు 1994లో కెనడాకు చెందిన పికెరింగ్ యూనిట్-7... 894 రోజుల పాటు విద్యుత్ ఉత్పాదనను సాగించి సాధించింది. కాగా కైగా-1 యూనిట్ తాజాగా 962 రోజు కూడా అణు విద్యుత్ ఉత్పాదనను సాగించి ప్రపంచ రికార్డును స్థాపించింది. దీనిని కింగా-1... 2016, మే 13న నెలకొల్పింది. ఈ వ్యవధిలో కింగా-1 5 బిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని సాగించి, సంస్థాగతంగా ఉన్న సామర్థ్యంలో 99.3 శాతాన్ని వినియోగించింది. ఈ అణు రియాక్టర్ స్థాపించి 18 ఏళ్లు గడిచాయి. 2000 నవంబరు 16న ఈ రియాక్టర్‌ను నెలకొల్పారు. ఇది ఉత్తర కన్నడ జిల్లాలలోని కర్వార్ తాలూకాలో ఉంది. ప్రస్తుతం దేశంలో కింగా జనరేటింగ్ స్టేషన్ యూనిట్-1, రాజస్థాన్ ఆటిమిక్ పవర్ స్టేషన్(ఆర్‌ఏపీఎస్) యూనిట్-3, ఆర్‌ఏపీఎస్ యూనిట్-5 అణువిద్యుత్ ఉత్పత్తిని సాగిస్తున్నాయి.

‘బిగ్ బాస్ 3’లో సందడి చేయబోయేది వీరేనా?

హైదరాబాద్ : ‘బిగ్ బాస్’ .. ‘బిగ్ బాస్ 2’ షోలు బాగా పాప్యులర్ కావడంతో, ’బిగ్ బాస్ 3’ కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దాంతో ‘బిగ్ బాస్ 3’ షోను సాధ్యమైనంత త్వరగా ప్రారంభించడానికి నిర్వాహకులు సన్నాహాలు చేసుకుంటున్నారు. ఈ సారి బిగ్ బాస్ హౌస్‌లో సందడి చేయబోయేది వీరేనంటూ కొంత మంది సెలబ్రిటీల పేర్లు వినిపిస్తున్నాయి. రేణు దేశాయ్, ఉదయభాను, శోభిత ధూళిపాల, గద్దె సింధూర, యూట్యూబ్ స్టార్ జాహ్నవి, వరుణ్ సందేశ్, కమల్ కామరాజు, జాకీ, హేమచంద్ర, రఘు మాస్టర్, ‘జబర్దస్త్’ పొట్టి నరేశ్ తదితరులు పాల్గొననున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇక ఈ షోకి హోస్ట్‌గా చిరంజీవి గాని, వెంకటేశ్ గాని వ్యవహరించవచ్చని తెలుస్తోంది. క్రితం సారి ఈ షోకి సంబంధించిన విషయాలు కొన్ని ముందుగానే లీక్ కావడం నిర్వాహకులను ఇబ్బంది పెట్టింది. అందువలన ఈ సారి అలాంటివేమీ జరగకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

పశ్చిమ బెంగాల్ కలెక్టర్ జులుం

పోలీసు స్టేషన్లో యువకుడిని చితక్కొడుతున్న వీడియో

కోలకతా : పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, అలీపుర్ దౌర్ జిల్లా మేజిస్ట్రేట్ (కలెక్టర్) నిఖిల్ కుమార్‌కు చెందిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. అతని భార్యపై ఫేస్‌బుక్ ఖాతాలో అనుచిత వ్యాఖ్యలు చేశాడన్న కారణంతో ఓ యువకుడిని పోలీసు స్టేషన్‌కు పిలిపించి, అతన్ని దారుణంగా కొట్టారు నిఖిల్. ఎటువంటి ఫిర్యాదూ చేయకుండానే విచారణ పేరిట యువకుడిని చిత్ర హింసలు పెట్టారు. పోలీసులు చూస్తుండగానే జరిగిన ఈ ఘటనను అక్కడే ఉన్న మరో పోలీసు చిత్రీకరించినట్టు తెలుస్తుండగా, ఇప్పుడది సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా, కలెక్టర్‌పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ యువకుడు తనను క్షమించాలని ప్రాధేయపడుతున్నా నిఖిల్ నిర్మల్, ఆయన భార్య వినలేదు. మీ ఇంటికి వచ్చి నిన్ను చంపుతానని యువకుడిని బెదరించారు కూడా. ఈ వీడియో బయటకు వచ్చిన తరువాత స్పందించాలని కోరినా నిర్మల్ నుంచి రెస్పాన్స్ రాలేదు. ఇక స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైతం ఈ విషయమై నోరెత్తలేదు. యువకుడిని కొట్టిన కలెక్టర్‌పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

త్వరలో ప్రతి ఇంటికీ సురక్షిత నీటి సరఫరా

• జలధార కార్యక్రమాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు • ఇంటింటికీ కొళాయి ద్వారా ఉచిత తాగునీరు పథకానికి రూ.22,300 కోట్లు • తాగునీటి సమస్యల్లేని పల్లెలే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ కృషి



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :జలధారలు ప్రతీ ఇంట్లో వర్షించనున్నాయి. సురక్షిత తాగునీరు ప్రతీ పల్లెకూ చేరనుంది. ఇకపై ఎపిలో కొన్ని ప్రాంతాలలో వేసవిలోనూ దాహం కేకలు వినిపించవు. సురక్షిత నీరు నేరుగా ప్రతీ ఇంటికీ చేరనుంది. ఇది కలకాదు. ప్రణాళిక అంతకంటే కాదు. కార్యరూపం దాల్చనున్న మంత్రి నారా లోకేష్ రూపొందించిన పథకం. ఇంటింటికీ కొళాయి ద్వారా నీటిని సరఫరా చేసే ఈ బహత్తర కార్యక్రమానికి జలధారగా నామకరణం చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి.

ప్రతీ పల్లెకూ, ప్రతీ ఇంటికీ తాగునీరు : ఆంధ్రప్రదేశ్లో ప్రతీ పల్లెకూ, ఆ పల్లెలో ప్రతీ ఇంటికీ కొళాయి ద్వారా నీరందించే పథకం జలధార టెండర్లు పూర్తయి పనులు ప్రారంభం అవుతున్నాయి. రాష్ట్రంలోని 48363 నివాస ప్రాంతాలకు తాగునీరు అందించే లక్ష్యంతో రూ.22,300 కోట్లతో రూపొందించిన వాటర్ గ్రిడ్ పథకం పనులు జోరందుకుంటున్నాయి. సంక్రాంతి తరువాత మొదటి దశలో తాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాలలో ఇంటింటికీ కొళాయి ద్వారా నీరందించే లక్ష్యంతో అధికార యంత్రాంగం ఉరుకుపరుగులతో పనిచేస్తోంది. మొత్తం 13 జిల్లాలకు గానూ,10 జిల్లాలకు టెండర్లు పిలిచారు. చిత్తూరు, తూర్పుగోదావరి, శ్రీకాకుళం జిల్లాలకు ఇంకా టెండర్లు పిలవాల్సి ఉంది. టెండర్లు పూర్తయిన జిల్లాలలో 2019 వేసవి నాటికి నీరందించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నారు.

పల్లెల కన్నీరు చూడలేక : ఆంధ్రప్రదేశ్లో దాదావు 70 శాతం గ్రామీణ ప్రాంతాలే. చాలావరకూ పల్లెలు వానాకాలంలో చుట్టూ వరదలో ఉంటాయి. వేసవి వచ్చేసరికి చుక్కనీరు లేని విచిత్రమైన భౌగోళిక పరిస్థితులున్నాయి. వర్షాభావ పరిస్థితులతో, కాలాలతో సంబంధంలేకుండా కొన్ని జిల్లాలలో ఎప్పుడూ తాగునీటి కష్టాలే. పల్లెల్లో ప్రజలు తాగునీటికి పడుతున్న ఇబ్బందులు చూడలేక.. ఎప్పటి నుంచో దీనికి ఓ శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి నారా లోకేష్ చేపట్టిన అపర భగీరథ ప్రయత్నం ఇది. పల్లెల్ని వేధిస్తున్న తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారమే ప్రధాన లక్ష్యం అంటున్న లోకేష్ త్వరలో ఎపిలో ప్రతీ ఇంటికీ కొళాయిల ద్వారా చేరనున్న జలధార ఆలోచన నుంచీ ఆచరణ వరకూ వెనుక ఉండి, అంతా తానై మంత్రి నారా లోకేష్ పథకాన్ని రూపొందించారు. ఎన్టీఆర్ సుజల పేరుతో హబ్ అండ్ల స్పోక్ మోడల్లో నారా లోకేష్ రూపొందించిన పథకంపై మొదట్లో అపోహలున్నాయి. నీటి ఏటీఎంలా? పల్లెటూర్లో బోర్లే పనిచేయవు. మళ్లీ వాటర్ ఏటీఎంలా? అంటూ వెటకారవు మాటలు వినిపించాయి. అయితే పైలెట్ ప్రాజెక్టోపాటు ఉద్దానం ప్రాంతంలో ఎన్టీఆర్ సుజల అందిస్తున్న సేవలు చూసి, ఇప్పుడు ఈ పథకం రూపకర్త మంత్రి నారా లోకేష్ పై ప్రశంసల వర్షం కురుస్తోంది. సుజల అమలవుతున్న ప్రాంతాలలో ప్రజలు తమకు శుద్ధజలాలు అందిస్తున్న లోకేష్‌ని దీవిస్తున్నారు. ఎన్టీఆర్ సుజల స్ఫూర్తితో జలధార వైపు మంత్రి నారా లోకేష్ వడివడిగా అడుగులు వేశారు.

ఆలోచన, ఆచరణ అంతా లోకేష్‌దే : అధికారులతో కొన్ని వందల సమీక్షలు, పదుల సంఖ్యలో సర్వేలు, ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలపై అధ్యయనాలు, నిపుణులతో భేటీలు, ఇంజినీరింగ్ ప్రముఖులతో చర్చలు, ఇవన్నీ మంత్రి నారా లోకేష్ ఒక్కరే నిర్వహించారు. చివరికి వాటర్ గ్రిడ్ ఏర్పాటే సమస్యలకు శాశ్వత పరిష్కారమని నిర్ణయించుకుని కార్యాచరణకు దిగారు. ఇతర రాష్ట్రాల్లో పథకం అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు ఆంధ్రప్రదేశ్లో తలెత్తకుండా, సాంకేతిక సమస్యలు ఎదురుకాకుండా పకడ్బందీ ప్రణాళిక రూపొందించారు.

సర్వేలు ఇలా : సంప్రదాయబద్ధమైన శాస్త్రీయ సర్వేలతోపాటు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నీటి వనరుల గుర్తింపు, నీటి తరలింపు, సరఫరాకు సంబంధించి అంచనాలతో మాస్టర్ డిజైన్ రూపొందించారు. డ్రోన్లు, అధునాతన డీజీపీఎస్ టెక్నాలజీ ద్వారా సర్వే సాగింది. దీనివల్ల వ్యయం తగ్గడంతోపాటు..కచ్చితత్వం, సమస్యలు రాకుండా ఉండే వ్యవస్థ ఏర్పాటు సాధ్యం కానుంది. రాష్ట్రంలోని 48 వేలకు పైగా నివాస ప్రాంతాల్లో ప్రతి ఇంటింటికీ కొళాయి ద్వారా తాగునీరందించేందుకు సర్వేలు, అంచనాలు, డిజైన్లు అన్నీ సాంకేతిక సహకారంతో పూర్తి చేశారు. వీటిపై అనుమానాలు, అభ్యంతరాలు, సందేహాలను నిపుణులతో చర్చించిన తరువాత ఫైనల్ ప్రాజెక్ట్ నివేదిక రూపొందించారు.

దశల వారీగా : నీటి లభ్యత ఆధారంగా రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలను 3 జోన్లుగా విభజించారు. నీటి లభ్యత ఎక్కువగా ఉన్న శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాల్లో పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం అయ్యింది. నీటి సమస్యలు తీవ్రంగా ఎదుర్కొంటున్న ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు జిల్లాలకూ వీలైనంత తొందరగా ఇంటింటికీ కొళాయి ద్వారా నీరందించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారు. మొదటి దశలో రూ. 15 వేల కోట్లతో జలధారను పూర్తిచేసి వేసవి నాటికి నీరిచ్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదిక మీద పనులు చేయిస్తున్నారు.

నీరు పంపిణీ తీరు : జలధారలో భాగంగా ఇంటింటికీ కొళాయి ద్వారా నీరిచ్చేందుకు నీటివనరుల గుర్తింపు, భవిష్యత్ లో పెరగబోయే జనాభాను దష్టిలో ఉంచుకుని అధికారులు దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేశారు. 2040 నాటికి పెరిగే జనాభాకు అనుగుణంగా జలధార ప్రాజెక్టు రూపకల్పన చేశారు. ఒక్కో మనిషికి రోజుకు 70 లీటర్ల చొప్పున ఇచ్చేందుకు ఆవాస ప్రాంతాల వారీగా గణన పూర్తి చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 1 కోటి 61 లక్షలకు పైగానే ఉన్న జనాభాకు ఏడాది పాటు సరఫరా చేయాలంటే 26.272 టీఎంసీలు నీరు అవసరం అవుతుందని గుర్తించారు. నీటి లభ్యత ఉన్న ప్రాంతాలలో ఒక్కో గ్రామానికి ఒక్కో పథకం కింద నిర్వహించాలని, వర్షాభావ ప్రాంతాలలో మల్టీ విలేజ్ స్కీమ్స్ ద్వారా పథకాన్ని అమలు చేయాలని నిర ్ణయించారు. తాగునీటి అవసరాలకు జలధార పథకాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు వీలుగా సాగునీటి ప్రాజెక్టుల నుంచి నీటిని తీసుకునేందుకు అన్ని అనుమతులు తీసుకున్నారు. నీటి లభ్యత లేని జిల్లాలలో అక్కడికి సమీపంలోని ప్రాజెక్ట్ నుంచి నీటిని తీసుకుని ఎక్కువ గ్రామాలకు కలిపి ఒకే స్కీమ్ ఏర్పాటు చేసి ఇంటింటికీ నీరందించనున్నారు.

నిధులు..నిర్మాణం..నిర్వహణ : ఆంధ్రప్రదేశ్‌లో పల్లెల్లో తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి ఉద్దేశించిన ఈ పథకానికి ప్రస్తుత అంచనాల ప్రకారం రూ. 22,300 కోట్లు వెచ్చించనున్నారు. ఈ నిధులలో సింహభాగం ప్రభుత్వమే సమకూర్చింది. మిగిలిన నిధులను రుణాల రూపంలో ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంకు, యితర జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్నారు. జలధారకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధమైన పైపులు, డిజైన్లు, స్ట్రక్చర్ల ద్వారా పథకం నిర్మాణం పూర్తి కానుంది. ఇంటింటికీ కొళాయి ద్వారా నీరందించే పథకం ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశారు.

జలధారతో కొన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం : జలధార పూర్తయితే గ్రామీణ ప్రాంతాలను ప్రధానంగా పీడిస్తున్న తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారం కానుంది. అలాగే కలుషిత జలాలతో ప్రబలుతున్న వ్యాధులను అరికట్టి గ్రామీణ జనం ఆరోగ్యాన్ని కాపాడేందుకు జలధార ఎంతో ఉపయోగపడనుంది. ఇంటింటికీ నీరివ్వడం ద్వారా వారి అవసరం మేరకే నీటిని తీసుకోవడం వల్ల నీటి వ థాని అరికట్టే అవకాశం ఉంది.

నా కల..జలధార మంత్రి నారా లోకేష్ : జలధార పథకం ఇవాళ రూపొందించినదేం కాదు. జలధార అనే పేరు ఇప్పుడు పెట్టినా.. ఇది ఎప్పటి నుంచో నా మదిలో మెదులుతున్న ఆలోచన. కొన్నేళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమనిధి సమన్వయకర్తగా, పార్టీ కార్యదర్శిగా కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నప్పుడు రోజూ దినపత్రికలలో పల్లెల్లో దాహం కేకలు, గొంతెండుతున్న గ్రామాలు, వార్తలే ఎక్కువగా కనిపించేవి. వీటికి శాశ్వత పరిష్కారం లేదా? అని ఆలోచించాను. ప్రభుత్వం నిధులిస్తోంది. నీరందిస్తోంది. అయినా రోజురోజుకూ తాగునీటి సమస్యలు పెరుగుతూనే ఉన్నాయి. ఏం చేస్తే పల్లెలకు సురక్షితమైన తాగునీరు పుష్కలంగా అందుతుంది అని ఆలోచించాను. అప్పటికే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చేపట్టిన ఎన్టీఆర్ సుజలకు హబ్ అండ్ల స్పోక్ మోడల్ డిజైన్ చేసి పైలెట్ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేయించ గలిగాను. ఇదే సమయంలో మంత్రివర్గంలోకి నన్ను తీసుకుని ఐటీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధితోపాటు గ్రామీణ నీటిసరఫరా విభాగం శాఖల బాధ్యతలు అప్పగించారు ముఖ్యమంత్రి. ఏ సమస్య అయితే పరిష్కరించలేమా? అనే కోణంలో ఆలోచిస్తున్నానో అదే విభాగాన్ని నాకు అప్పగించారు సీఎం. ఈ శాఖను సమర్థవంతంగా నిర్వహించడం మంత్రిగా నా బాధ్యత. నగరాలలో పెరిగి, విదేశాలలో విద్యాభ్యాసం చేసి వచ్చిన నాకు యువమంత్రిగా పల్లెల బాగోగులు చూసుకునే మంత్రిత్వశాఖను సమర్థవంతంగా నిర్వహించడం అనేది సవాల్లాంటిది. నేనూ ఛాలెంజ్ ని స్వీకరించాను. ఒక వ్యక్తిగా ఏ సమస్యలు పరిష్కరించాలని ఆలోచించానో అవి పరిష్కరించే బాధ్యతలు చూసే మంత్రిత్వశాఖను నేనే చూడటం ఇప్పుడు నా బాధ్యతను మరింత పెంచింది. పెరుగుతున్న జనాభా, తరుగుతున్న జలవనరులు, తీవ్రం అవుతున్న తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం వాటర్ గ్రిడ్ల ద్వారా మాత్రమే సాధ్యం అని నిపుణులతో చర్చించిన తరువాత, అధికారుల నివేదికలు పరిశీలించాక అర్థమైంది. అధునాతన టెక్నాలజీ వినియోగించి సర్వేలు పూర్తి చేయించాం.

మేఘాలయలో మరో గని ప్రమాదం : ఇద్దరి మృతి



షిల్లాంగ్: మేఘాలయలోని ఈస్ట్ జయంతియా జిల్లాలో మరో అక్రమ బొగ్గు గనిలో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందారు. ఇదే జిల్లాలో అక్రమ బొగ్గు గనిని సమీపంలోని నది ముంచెత్తడంతో పదిహేను మంది కూలీలు అందులోనే చిక్కుకుపోయిన సంగతి తెలిసిందే. గత నెల 11న ఈ ఘటన జరగగా ఇప్పటి వరకు వారి ఆచూకీ తెలియరాలేదు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా, అదే జిల్లాలో అలాంటిదే మరో ఘటన జరగడం గమనార్హం. జిల్లాలోని జలయా గ్రామంలోని గని నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. ఎలద్ బరే అనే వ్యక్తి కనిపించడం లేదని ఇచ్చిన ఫిర్యాదుపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అతని మృతదేహం ఓ అక్రమ బొగ్గు గని వద్ద పోలీసులకు లభ్యమైంది. ఇంకొంత లోపలికి వెళ్లి చూడగా మరో మృతదేహం కనిపించింది. ఇద్దరూ బొగ్గు సేకరిస్తుండగా గని కూలి చనిపోయారని పోలీసులు తెలిపారు. గని యజమాని కోసం గాలిస్తున్నట్లు చెప్పారు. నిషేధం కొనసాగుతున్నా మైనింగ్ చేస్తున్న 8 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ 2014లోనే అక్రమ మైనింగ్‌ను నిషేధించింది. అయినప్పటికీ అక్రమంగా గనులు తవ్వి ఎంతో మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.

ఆమె అక్రమాస్తులకు నిజమైన యజమాని ఇమ్రాన్ ఖాన్

- **ముస్లిం లీగ్ నేత ఔరంగజేబ్ ఆరోపణ**
- **ఇమ్రాన్ ఖాన్ వ్యాఖ్యలకు పీఎంఎల్ కౌంటర్**
- **అలీమా అక్రమాస్తులకు ఇమ్రానే యజమాని**
- **ఆమె అక్రమాస్తులపై విచారణ ఎందుకు జరగడం లేదు?**



ఇస్లామాబాద్ : అలీమా ఖాన్ అక్రమాస్తులకు నిజమైన యజమాని ఆమె అన్న, ప్రధాని ఇమ్రాన్ ఖానే అని పాకిస్తాన్ ముస్లిం లీగ్ (పీఎంఎల్) అధికార ప్రతినిధి మరియం ఔరంగజేబ్ ఆరోపించారు. అలీమా అక్రమాస్తులు, మనీ లాండరింగ్ అంశాలపై విచారణ ఎందుకు జరగడం లేదని ఔరంగజేబ్ ప్రశ్నించారు. ఇటీవల పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మాట్లాడుతూ, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ, పీఎంఎల్‌పై విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీల నేతలకు సంబంధించిన పనామా పేపర్స్, ఫేక్ అకౌంట్స్ కేసులపై సంయుక్త విచారణ బృందాల రిపోర్టులను, దేశం ఎలా నాశనమైంది అనే అంశానికి సంబంధించి కేస్ స్టడీలుగా తీసుకోవాలంటూ ఎద్దేవా చేశారు. దీనికి ప్రతిస్పందనగా ఇమ్రాన్‌పై ఔరంగజేబ్ పై వ్యాఖ్యలు చేశారు.

మొదటి పేజీ తరువాయి

వైసిపిలోకి జోరుగా వలసలు



పలికారు. విదేశాల్లో ఉండి పార్టీకోసం పనిచేస్తున్న పలువురు ప్రవేశాంధ్రులు ఈసందర్భంగా జగన్‌ను కలిసారు. కళింగపట్నంకుచెందిన మత్స్యకారులు ప్రభుత్వ తీరుపై ఫిర్యాదుచేసారు. తిత్లీ తుఫాన్‌లో ఎం తనష్టపోయిన ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందడంలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తంచేసారు. తుఫాన్‌లో 200లకు పైగా ఇళ్లు కూలిపోయాయని చేపల వేట కోసం తమకు జట్టీలు నిర్మించాలని మత్స్యకార కుటుంబాలకు చెందిన మహిళలు జగన్‌ను కోరారు. మధ్యాహ్నం పాదయాత్రలో బోరివంక చేరుకున్న జగన్మోహన్‌రెడ్డికి పెద్ద ఎత్తున మహిళలు ఆహ్వానం పలికారు. అనంతరం కంట్రీబ్యూటరీ పెన్షన్ పథకం, సీపీఎస్ ఉద్యోగులు యాత్రకు సంఘీబావం ప్రకటించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను వారు ప్రస్తావించారు. సీపీఎస్ రద్దుచేయాలని వేడుకున్నారు. జననేత జగన్‌తోపాటు జిల్లాకు చెందిన నాయకులు పిరియాసాయిరాజ్, నియోజకవర్గ నాయకులు, అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంకల్పయాత్రలో జగన్‌తో నడిచారు.

మళ్లీ స్టీఫెన్‌సన్‌కే అవకాశం

- **ఎన్నికల కమిషనర్, యంత్రాంగానికి ప్రశంస**
- **తొలి కేబినెట్ భేటీలో నిర్ణయం**



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : తెలంగాణ అసెంబ్లీలో నామినేటెడ్ శాసనసభ్యుడిగా ఆంగ్లో ఇండియన్ స్టీఫెన్‌సన్‌ను నియమించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ సమావేశంలో తీర్మానం చేసింది. నియామకానికి సంబంధించిన ప్రతిని గవర్నర్ నరసింహన్‌కు పంపింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన సోమవారం తెలంగాణ తొలి మంత్రివర్గ సమావేశం జరగింది. సమావేశంలో హోంమంత్రి మహమూద్ అలీ పాల్గొన్నారు. ఎమ్మెల్యేలతో పాటే నామినేటెడ్ సభ్యుడి ప్రమాణ స్వీకారం జరపాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఇతర సభ్యులతో పాటుగానే ప్రమాణ స్వీకారం చేయడానికి వీలుగా అసెంబ్లీలో నామినేటెడ్ సభ్యుడి నియామకం జరపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. సాధారణంగా నామినేటెడ్ సభ్యుడి నియామకంలో జాప్యం జరుగుతుంది. దీనివల్ల నామినేటెడ్ మెంబర్ ఇతర సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేయడం సాధ్యపడదు. ఫలితంగా విలువైన పదవీ కాలాన్ని కోల్పోతారు. ఈ సమస్యను నివారించడానికి తెలంగాణ ప్రభుత్వం తన మొదటి కేబినెట్ సమావేశంలోనే అసెంబ్లీలో నామినేటెడ్ సభ్యుడి నియామకానికి నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో గంగా జమునా తహజీబ్ ను కొనసా గించ డానికి ప్రభుత్వం అసెంబ్లీకి సంబంధించిన వ్యవహారాల్లో నిర్ణయాలు తీసుకుం టున్నది. ప్రొటెమ్ స్పీకర్‌గా ముస్లిం వర్గానికి చెందిన ముంతాజ్ అహ్మద్ ఖాన్‌ను నియమించింది. రజిత్‌కుమార్, ప్రభుత్వ యంత్రాంగానికి ప్రసంశ : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించినందుకు కేంద్ర ఎన్నికల సంఘాన్ని మంత్రివర్గం అభినందించింది. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్, ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశంసించింది. ఎన్నికైన సభ్యులకు రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనల ప్రతులను తెలుగు, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో పుస్తకాలు, బుక్‌లెట్ల రూపంలో ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయించింది. సభ్యులకు అందించే ప్రతులను సీఎం కేసీఆర్‌కు అసెంబ్లీ కార్యదర్శి చూపించారు.

స్టీఫెన్ సన్‌నే ఎందుకు?: తెలంగాణ శాసనసభ వాస్తవ బలం 120. ఇందులో 119 మంది ఎన్నికల ద్వారా వస్తారు. మిగిలిన స్థానంలో ఆంగ్లో ఇండియన్ సభ్యుడిని నియమిస్తారు. గత ప్రభుత్వంలో స్టీఫెన్‌సన్ ఆంగ్లో ఇండియన్ శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో ఓటుకు నోటు ఉదంతం జరిగింది. ఆ సమయంలో స్టీఫెన్‌సన్ తన వద్దకు బేరసారాలకు వచ్చిన వ్యక్తుల సమాచారాన్ని సీఎం కేసీఆర్‌కు అందించి, వారిని పట్టుకునేందుకు అనువుగా వ్యవహరించారు. నిజాయతీగా వ్యవహరించినందున ఆయనకే మళ్లీ అవకాశం ఇచ్చారు. స్టీఫెన్‌సన్ ఎంపికతో తెరాస బలం 91కి చేరుతుంది. ఆంగ్లో ఇండి యన్ సభ్యుడికి ఎమ్మెల్యేలతో సమానంగా అవకాశాలుంటాయి. శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లోనూ ఓటు వేయవచ్చు.

సభ్యులకు రాజ్యాంగం, అసెంబ్లీ నిబంధనల ప్రతులు : తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికైన శాసనసభ్యులకు భారత రాజ్యాంగం ప్రతులను, తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో అసెంబ్లీకి సంబంధించిన వివిధ నిబంధనల పుస్తకాలను, బుక్ లెట్లను, ఇతర సమాచారాన్ని అందివ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సబంధించిన ప్రతులను అసెంబ్లీ కార్యదర్శి వేదాంతం నర్సింహచార్యులు ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రికి చూపించారు.

మొదటి పేజీ తరువాయి

కలప స్మగ్లర్లపై ఉక్కుపాదం




కాపాడితే పచ్చదనం : అడవుల్లో సహజంగా చెట్లు పెరుగుతాయి. అడవుల ద్వారా లభించే పచ్చదనమే ఎక్కువ. ఓ వైపు అడవులు నశించిపోతుంటే, హరితహారం లాంటి కార్యక్రమాల ద్వారా ఎన్ని చెట్లు పెంచినా పెద్దగా ప్రయోజనం ఉండదు. అడవులను కాపాడితే పచ్చదనం కాపాడినట్లే. అడవులను కాపాడడమంటే, భూమిధర్మాన్ని కాపాడినట్లే. కలప స్మగ్లింగ్ వల్ల అడవులకు పెద్ద ముప్పు వాటిల్లుతుంది. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కలప స్మగ్లింగ్ జోరుగా సాగుతున్నది. కొందరు కలప స్మగ్లింగ్ చేయడమే పనిగా పెట్టుకున్నారు. అలాంటి ప్రాంతాలను, వ్యక్తులను గుర్తించాలి. అక్కడ నిబద్ధత కలిగిన అధికారులను నియమించాలి. కలప స్మగ్లింగ్ అరికట్టడమే లక్ష్యంగా వారు పనిచేయాలి. పోలీసుల సహకారంతో అటవీశాఖ అధికారులు కార్యాచరణ రూపొందించాలి. సాయుధ పోలీసుల అండతో కలప స్మగ్లింగ్ ను నూటికి నూరు శాతం అరికట్టాలి. కలప స్మగ్లింగుకు పాల్పడే వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దు. కఠిన చర్యలు తీసుకోవాలి. వారికి సహకరించే అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలి. రాజకీయ నాయకులు ఎవరైనా స్మగ్లింగ్ కు పాల్పడినా వదిలిపెట్టవద్దు, టిఆర్ఎస్ నాయకులు ఎవరైనా ఈ పనిచేస్తే ముందు వారిపైనే చర్యలు తీసుకోండి. గతంలో నక్సలైట్ల కారణంగా అడవుల్లోకి వెళ్లడం సాధ్యం కావట్లేదు అని సాకులు చెప్పేవారు. ఇప్పుడు అలాంటి సమస్య కూడా లేదు. అడవులను కాపాడడమే లక్ష్యంగా పనిచేయండి. పోలీస్, అటవీ అధికారులు సంయుక్త సమావేశం ఏర్పాటు చేసుకుని కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలి అని ముఖ్యమంత్రి ఆదేశించారు.

అక్రమాలు అరికట్టాలి : కొందరు పలుకుబడి కలిగిన వ్యక్తులు ఇండ్లు నిర్మించుకునే సందర్భంలో తాము ఎంత కావాలంటే అంత కలప అందిస్తామని కొందరు అధికారులు తరచూ చెపుతుంటారని సిఎం చెప్పారు. అడవుల్లో చెట్లు నరకడం వల్లే ఈ కలప సమకూరుతున్నదని, ఇలాంటి అక్రమాన్ని అరికట్టాలని సూచించారు. కట్టె కోత మిషన్ల (సామిల్స్) నిర్వహణపై కూడా నియంత్రణ ఉండాలని, కొత్తగా ఎలాంటి సామిల్స్ కు అనుమతి ఇవ్వవద్దన్నారు. అడవులను రక్షించడంతో పాటు, చెట్ల నరకివేత వల్ల పోయిన అడవిని పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. రూట్ స్టాక్ ను ఉపయోగించుకుని అడవుల పునరుద్ధరణ చేపట్టాలని సూచించారు. సామాజిక అడవుల అభివృద్ధి కన్నా, అటవీ ప్రాంతంలో అడవి పెంచడం సులువు, ఎక్కువ ఉపయోగం అని సిఎం అన్నారు.

తెలంగాణకు హరితహారం కార్యక్రమం కింద ప్రతీ ఏటా నాటే మొక్కల సంఖ్యను పెంచాలి. వచ్చే వర్షాకాలం నుంచి ఏడాదికి వంద కోట్ల చొప్పున మొక్కలు నాటాలి. దీనికి అవసరమైన కార్యాచరణ రూపొందించాలి అని ముఖ్యమంత్రి చెప్పారు. హైదరాబాద్ నగరం పరిధిలో లక్షా 50 వేల ఎకరాల అటవీ బ్లాకులున్నాయి. కానీ అందులో చెట్లులేవు. ఈ అటవీ బ్లాకుల్లో పెద్ద ఎత్తున చెట్లు పెంచాలి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో ప్రస్తుతం విపరీతమైన వాయు కాలుష్యం ఉంది. చెట్లు లేకపోవడం, వాహన కాలుష్యం వల్ల ఈ పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ నగరంలో కూడా వాహనాల సంఖ్య పెరుగుతోంది. కాలుష్యం పెరుగుతోంది. దీన్ని నివారించాలంటే చెట్లు పెంచడం ఒక్కటే మార్గం. అన్ని పార్కులు, అటవీ బ్లాకుల్లో విరివిగా చెట్లు పెంచాలి. వాటిలో వాకింగ్ పాతులు కూడా నిర్మించి ఉపయోగంలోకి తేవాలి అని ముఖ్యమంత్రి సూచించారు. చెట్ల పెంపకం కార్యక్రమానికి నిధుల కొరత లేదని సిఎం అన్నారు. కాంపా నిధులు, నరేగా నిధులు, బడ్జెట్ నిధులు, నగర పాలక సంస్థల ద్వారా వచ్చే నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. పచ్చదనం పెంచడానికి తీసుకునే చర్యలకు నిధుల కొరత ఉండదని, చిత్తశుద్ధితో పనిచేయాలని సిఎం కేసీఆర్ కోరారు.

అగ్రవర్ణ పేదలకు కోటా



రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16లకు సవరణలు చేయాల్సి ఉంటుంది. వ్యక్తికి రూ. 8లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం, 5 ఎకరాల కంటే తక్కువ సొంత వ్యవసాయ భూమి, వెయ్యి చదరపు అడుగుల కంటే తక్కువ విస్తీర్ణంలో ఇల్లు, నోటిఫైడ్ పురపాలిక పరిధిలో 109 గజాల కంటే తక్కువ నివాస స్థలం, నోటిఫైడ్ కాని మున్సిపాలిటీ పరిధిలో 209 గజాల కంటే తక్కువ స్థలం ఉన్నవారిని ఆర్థికంగా వెనుకబడిన వారిగా పరిగణిస్తారని తెలుస్తోంది. వీరికి రిజర్వేషన్ వర్తించే అవకాశం ఉంటుందని సంబంధిత వర్గాల నుంచి సమాచారం. ఇప్పటి వరకు రిజర్వేషన్ వల్ల ఎలాంటి ప్రయోజనం పొందని ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈ రిజర్వేషన్లు అందుతాయని తెలుస్తోంది. కుల ఆధారిత రిజర్వేషన్లు 50శాతం మించకూడదని గతంలో సుప్రీంకోర్టు వెల్లడించింది. అయితే ఈ పది శాతం రిజర్వేషన్‌పై సవరణలను పార్లమెంటు ఆమోదిస్తే కోటా 50శాతం దాటి పోనుంది.



టోనీ బ్లెయిర్‌తో సీఎం చంద్రబాబు భేటీ

అమరావతి, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ భేటీ అయ్యారు. అనంతరం ఆర్టీజీఎస్‌ను టోనీ బ్లెయిర్ సందర్శించారు. ఆయనకు ఆర్టీజీఎస్ పనితీరును చంద్రబాబు వివరించారు. రియల్ టైం గవర్నెన్స్ పనితీరుపై టోనీ బ్లెయిర్ ప్రశంసలు గుప్పించారు. ఇటీవలే సింగపూర్‌లో టోనీ బ్లెయిర్‌ను కలిశానని చంద్రబాబు చెప్పారు. అమరావతి రావాలని టోనీ బ్లెయిర్‌ను ఆహ్వానించానని, మనం ఒక మంచిపని చేస్తే ప్రపంచమంతా తెలుస్తుందన్నారు. టోనీ బ్లెయిర్ గొప్ప నేత, ఆయన ఇక్కడికి రావడం సంతోషమని చంద్రబాబు పేర్కొన్నారు. తాను విజన్-2050 రూపొందించానని చంద్రబాబు తెలిపారు. 2022నాటికి దేశంలోని మూడు అత్యుత్తమ నగరాల్లో ఏపీ ఒకటిగా నిలుస్తుందన్నారు. ఏడు మిషన్లు ఏర్పాటు చేసుకుని ముందుకెళ్తున్నామని, తాము తక్కువ ఖర్చుతో ఫైబర్ గ్రిడ్డను పూర్తి చేశామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి ఇంటర్నెట్, టీవీ, ఫోన్ కనెక్షన్ ఇస్తున్నామని వెల్లడించారు. ఆధార్ మాదిరిగా భూమికి భూధార్ నెంబర్ ఇస్తున్నామని, అన్ని ప్రభుత్వ శాఖలను ఆర్టీజీఎస్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు. ఆర్టీజీఎస్‌లో కూర్చొని రాష్ట్రం మొత్తం పర్యవేక్షించవచ్చని తెలిపారు. కంటెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, విద్య, వ్యాపారం, విజ్ఞానం తదితర రంగాలకు కావాల్సిన కంటెంట్ అందజేస్తున్నామని టోనీ బ్లెయిర్‌తో చంద్రబాబు చెప్పారు.


జగన్‌పై ఆధ్యాత్మిక దాడికి టీడీపీ కుట్ర



• విద్రోహ కార్యక్రమాలకు పూనుకుంటున్న టీడీపీ నేతలు • జగన్‌పై అభాండాలు వేసేందుకుటీడీపీ భారీ పన్నాగం • కుట్రకు ఆద్యుడు ముఖ్యమంత్రి చంద్రబాబు • మీడియా సమావేశంలో వైఎస్సార్ సీపీ ప్రధానకార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి

(సూర్యబ్యూరో శ్రీకాకుళం) ప్రజా సంకల్ప యాత్రముగింపు అనంతరం తిరుమలలో పర్యటించనున్న సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ పై ఆధ్మాత్మిక దాడికి టిడిపి కుట్రలు పన్నుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. విద్రోహ పూర్వక కార్యక్రమాలకు టిడిపి పూనుకుంటొందని ఆయన ధ్వజమెత్తారు. ఆధ్యాత్మిక దాడికి టిడిపి నేతలు కుట్రలు పన్నుతుండగా వాటిని ప్రోత్సహిస్తున్న కపటనాటక సూత్రదారి చంద్రబాబు నాయుడుగా ఆయన వ్యాఖ్యానించారు. ఇచ్ఛావురంలోని పైలాన్ నిర్మాణ ప్రాంతం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రవిజయం సాధించడంతో టిడిపి నేతలు అసూయచెందుతున్నారన్నారు. అందుకే జగన్ తిరుమల-తిరుపతి పర్యటన సందర్భంగా హిందుత్వ శక్తులను రెచ్చగొట్టు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతిపక్ష నేత హైందవ భావాలను దెబ్బతీశారన్న దుష్ప్రచారానికి కుట్రపన్నారన్నారు. గతంలో జగన్ తిరుమల పర్యటనలో చంద్రబాబు తప్పుడు వార్తలు రాయించారని ఆరోపించారు. ఎల్లో మీడియా పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసిందన్నారు. ఈసారి కూడా అలాంటి దుష్ప్రచారం చేసేందుకు చంద్రబాబు పన్నాగం పన్నుతుండగా టీడీపీ నేతల కుట్ర సమాచారం తమకి ముందే తెలిసి పోయిందన్నారు. ఈకుట్రలను ప్రజలు ప్రతిఘటించాలని కోరారు. జగన్ కు ఆయన కుటుంబానికి వెంకటేశ్వర స్వామిపై ఎనలేని భక్తి భావాలున్నాయన్నారు. గతంలో శ్రీవారికి మొక్కులు చెల్లించుకున్నారన్నారు. పాదయాత్ర ప్రారంభం సందర్భంగా ఆయన స్వామిని దర్శించుకున్న విషయాన్ని గుర్తు చేసారు. పాదయాత్ర ముగియగానే మొక్కు చెల్లించేందుకు జగన్ తిరుమలకు వెళతారున్నారు. కాలి నడక ద్వారా తిరుమలకు చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాజకీయ ప్రయోజనాల కోసం ఎంతటి కైనా దిగజారుతారన్నారు. జగన్ పాదయాత్ర జయవంతమైందన్న ఉక్రోషంతో ఆయన హైందవ శక్తులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబు కుటిల రాజకీయ కుట్రలను ప్రజలు గమనించాలన్నారు. ప్రజాసంకల్ప య్యాత్ర కొనసాగుతున్నవుడు చంద్రబాబు విషం చిమ్మారని, పాదయాత్ర గురించి అనేక వెకిలి మాటలన్నారని గుర్తు చేసారు. మంత్రులు, టీడీపీ నేతలు అనేక కువిమర్శలు చేశారన్నారు. పాదయాత్ర విజయవంతం అవుతుందని తెలిసి చివరకు జగన్‌పై హత్యా యత్నం కూడా జరిగిందన్నారు. ఇది వరకు జగన్‌పై తప్పుడు కేసులు నమోదు కావడానికి చంద్రబాబే కారణమన్నారు. 16 నెలల జైలులో ఉన్నపుడు బెయిలు కూడా రాకుండా చూశారని ఆరోపించారు. ఇవుడు కుట్రలు కుతంత్రాలతో జగన్ ప్రభంజనాన్ని ఆడ్డుకునేందుకు ప్రతయ్నాలు చేస్తున్నారన్నారు. జగన్ కి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులంతా అండగా నిలవాలని ఆయన కోరారు.

ఢిల్లీకి సీఎం చంద్రబాబు



అమరావతి, సూర్య బ్యూరో : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. రేవు సాయంత్రం బీజేపీయేతర పక్షాల నేతలతో చంద్రబాబు భేటీ అవుతారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, మాయావతి, శరద్‌పవార్, ఫరూక్ అబ్దుల్లా, దేవెగౌడ, సీతారాం ఏచూరిని కలవనున్నారు. కూటమి విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతలు చర్చించనున్నారు. అంతేకాకుండా టీడీపీ ఎంపీలతో సమావేశంకానున్నారు. కేంద్రంతో పోరాటంపై ఎంపీలకు ఆయన దిశానిర్దేశం చేస్తారు. ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలు, పోలవరం, వెనుకబడిన జిల్లాల నిధులపై ఎంపీలతో బాబు చర్చించనున్నారు.


జయహో బిసి పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కళా



విశాఖపట్టణం, సూర్య ప్రతినిధి : మద్రిపాలెంలోని అంబేద్కర్ భవన్‌లో "జయహో బిసి-రజక" కార్యక్రమంలో మంత్రి కళావెంకటరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయహో బిసి పోస్టర్‌ను మంత్రి కళావెంకటరావు ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బిసిల అభ్యున్నతకు ఎనలేని క షిచేస్తున్నారన్నారు. దోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్, దోబీ ఘాట్ల నిర్మాణానికి నిధులు 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు. రజక ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఘనత ముఖ్యమంత్రిదేనన్నారు. ఈనెల 27న రాజమహేంద్రవరంలో నిర్వహించే సభకు లక్షలాదిగా తరలిరావాలన్నారు. ఈ నాలుగేళ్లలో బిసి సబ్ ప్లాన్ 41వేల కోట్లు బడ్జెట్ కేటాయించామన్నారు. బిసిలకు సముచిత న్యాయం కల్పించింది కేవలం తెలుగుదేశం పార్టీ మ్రామేనన్నారు. దేశంలోనే తొలిసారిగా బిసి సబ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు. తెలుగుదేశం హయాంలో బిసిలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఆన్నారు. బిసి విద్యార్థులు విదేశాలలో ఉన్నత చదువులకు 15 లక్షలు ఇచ్చామన్నారు. ఆదరణ పథకం ద్వారా 90 శాతం సబ్సిడీతో చేతి వత్తులు చేసే పనివారికి పనిముట్లు ఇచ్చామన్నారు. పదవుల్లో, సంక్షేమంలో, అభ్యున్నతిలో బీసీలకే పెద్దపీట వేశామన్నారు. పేదరికంలేని, ఆర్థిక అసమానతలు లేని సమాజం ఏర్పాటే చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాల కోసంకషి చేస్తున్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మళ్ళీ గెలవాలన్నారు.


హంద్రీనీవా నీరు ఉన్నా తప్పని కరవు

• చెరువులకు అందని చుక్క నీరు • పంటలు రాక అప్పులపాలవుతున్న రైతన్న • సాగు,తాగు నీరు లేక ప్రజల ఇక్కట్లు • తప్పని వలసలు



వెల్దుర్తి,మేజర్‌న్యూస్(కర్నూలు):కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో రైతులు,ప్రజలు సాగు,తాగు నీటి కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారు. 2012 సంవత్సరంలో మండలంలోని మల్లెపల్లె సమీపాన అనంతవెంకటరామిరెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి పథకము పంపింగ్ స్టేషన్ 3 నుఆనాటి ప్రభుత్వం ప్రారంభించింది. మండలంలో హంద్రీకాలువ వెళుతుండటంతో సాగు,తాగు నీటి ఇబ్బందులు తీరుతాయని ప్రజలు అనందోత్సవాలు జరుపుకున్నారు. కాని పంపింగ్ స్టేషన్ ప్రారంభం నుండి నేటి వరకు ఎగువ ప్రాంతాలకు నీరు వెళుతున్నా ఇంత వరకు వెల్దుర్తి మండలానికి చుక్క నీరు విడుదల చేయలేదు. మండలంలో 2011జనాభా లెక్కల ప్రకారం దాదాపు 62 వేలకు పైగా జనాభా ఉన్నారు. మండలంలో ఖరీఫ్‌లో దాదాపు 17 వేల హెక్టార్ల భూమి రైతులు సాగు చేస్తున్నారు. రబీలో దాదాపు 3 వేల హెక్టార్లభూమిలో రైతులు పంటలు సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు పండక,పంటల కోసం చేసిన అప్పులు ఎక్కువై తీర్చే మార్గం కానరాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విదంగ మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రస్తుతం వేసవి రాకముందే తాగు నీటి సమస్య నెలకొంది. ప్రస్తుతం భూగర్భ జలాలు అడుగంటి పోవడంతోమండల కేంద్రమైన వెల్దుర్తిలో దాదాపు 10 రోజుల కొకమారి నీరు విడుదల చేస్తున్నట్లుప్రజలు పేర్కొంటున్నారు. మండలంలోని 14 చెరువులకు హంద్రీనీవా సుజల స్రవంతి కాలువ నుండి నీరు అందిస్తామన్న అధికారులుఏళ్లు గడుస్తున్నా నేటి వరకు చుక్క నీరు ఇవ్వలేదు. చెంతనే నీరున్నా రైతన్న బెంగ మాత్రం నేటి వరకు తీరలేదు. చెరువులకునీరు ఇస్తే దాదాపు 4 వేల ఎకరాలలోని ఆయకట్టు భూములలో పంటలు పండుతాయి. అదేవిదంగ భూగర్భ జలాలు పెరుగి బోర్లలో నీరు పుష్కలంగా దొరుకుతుంది. అంతేకాకుండ రైతు కూలీలకు పనులు దొరకడంతో గుంటూరు తదితర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండ నివారించవచ్చు. అదేవిదంగ పశువులకు సైతం మేత సమస్య తీరుతుంది. సంబంధిత ప్రజాప్రతినిధులు,అధికారులు కల్పించుకుని వెల్దుర్తికి హందీనీవాకాలువ నుండి నీటని విడుదల చేయాలని రైతులు,ప్రజలు కోరుతున్నారు.

మోడీకి ఓటమి భయంతోనే చంద్రబాబుపై విమర్శలు



(మేజర్ న్యూస్ రణస్థలం) రాష్ట్ర విభజన హామీలును అమలు చేయకుండా నమ్మకద్రోహం చేసిన ప్రధానమంత్రి మోడీ,కుట్ర రాజకీయాలుకు తెర లేపారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం రుచిం చుకోలేని మోదీ,రాష్ట్రంలో గల అభివృద్ధి నిరోధు కులతో రహస్య పొత్తు పెట్టుకున్నారని రాష్ట్ర మాన వ వనరుల అభివృద్ధి సభ్యులు మరియు ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పల నాయుడు అన్నారు. చంద్రబాబు గారు దేశ వ్యాప్తం గా బీజేపి వ్యతిరేక కూటమిని ఏకం చేసి, బీజేపి ప్రభుత్వం యొక్క వైఫల్యాలును ప్రజలుకు తెలియ జేయడంతో,మోదీ ఓటమి భయంతో చంద్ర బాబు గారిపై విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలుగుదే శంపార్టీ నాడైనా, నేడైనా తెలుగు వారి ఆత్మాభిమా నమే ముఖ్యంగా, కేంద్రం నిరంకుశ విధానానికి వ్య తిరేకంగా పోరాడుతుందని,మోదీ వ్యాఖ్యలు 5కోట్ల ఆంధ్రుల మనో భావాలును దెబ్బతీసేలా ఉన్నాయని అన్నారు. విభజన హామీలును అమలు చెస్తే ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందు తుందనే అక్కసు తో మోడీ ద్వయం విభజన హామీలున అమలు చేయలేదు .కేంద్రం సహకరించకపోయినా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తన కున్న అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి నిరోధుకు లైన జగన్మోహన్ రెడ్డి,కేసీఆర్ లుతో రహ స్య పొత్తు ను కొనసాగిస్తున్నారని అన్నారు. ముగ్గురు మోడీ లు కలిసి వచ్చినా చంద్రబాబుని ఏ మీ చేయలేరని, చంద్రబాబుకు అండగా 5కోట్ల ఆంధ్రులం ఉన్నామని అన్నారు

భోగికి పవన్ కల్యాణ్ తెనాలి రాక



అమరావతి, సూర్యబ్యూరో: సంక్రాంతి పండగ సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ తెనాలికి వస్తున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేత నాదెండ్ల మనోహర్ సోమవారం మీడియాతో మాట్లాడుతూ, జనసేన సైనికులు, కార్యకర్తలు, నాయ కులు, ప్రజలందరూ పవన్ ని ఘనంగా ఆహ్వానించాలని కోరారు. ఈ నెల 13వ తేదీ భోగి పండగ రోజంతా ఆయన ఇక్కడే గడుపుతారని, రైతులు, మహిళలు, యువతతో ఆయన సమావేశమవుతారని చెప్పారు. మన ప్రభుత్వం ఏర్పడితే భవిష్యత్తులో ఇక్కడ చేయాల్సిన కార్యక్రమాల గురించి, ప్రత్యేకంగా మహిళలు, రైతుల గురించి విశ్లేషించుకోవడానికి ఇది మంచి అవకాశమని చెప్పారు.

బాబు పేరు గిన్నిస్ బుక్‌లో ఎక్కించాలి

వైసీపీ ఎంపీల విమర్శ

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్:ఏపీ ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తూ వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలు పార్లమెంట్ ముందు ధర్నాకు దిగారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని గాంధీ విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విజయసాయి రెడ్డి మాట్లాడుతూ విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు అవినీతి చక్రవర్తి అని, ఆయన పేరును గిన్నిస్ బుక్‌లో రికార్డు చేయాలని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాలుగున్నరేళ్లు అధికారంలో ఉండి రూ.లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఏపీ ప్రత్యేక హోదా కోసం వైసీపీ నాలుగేళ్ల నుంచి పోరాడుతోందని, వైఎస్ జగన్‌తోనే అది సాధ్యమని విజయసాయి రెడ్డి గుర్తుచేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో 25 ఎంపీ సీట్లను గెలిపిస్తే ప్రత్యేక హోదా సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు. జగన్‌పై హత్యాయత్నం కేసులో కుట్ర దాగుంది కాబట్టే చంద్రబాబు భయపడుతున్నారని, ఎన్ఐఏకు సహరించవద్దని చంద్రబాబు పోలీసులకు డైరెక్షన్ ఇస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఢిల్లీ వచ్చినంత మాత్రనా ఏపీకి ఒరిగేదేమీ లేదని, దేశ రాజకీయాల్లో ఏ పార్టీ కూడా ఆయనను నమ్మదని అన్నారు. పోలవరం ప్రాజెక్టులో జరుగుతున్న పనులన్నీ నాసిరమైనవే అని, ప్రాజెక్టు అంచనాలను రూ.16 వేల కోట్లనుంచి రూ.50 వేల కోట్లకు పెంచినందుకు గిన్నిస్ బుక్ రికార్డు చెయ్యాలన్నారు. నిర్వాసితులకు న్యాయం చేయనుందుకు కూడా ఆయన పేరును రికార్డు చేయాలని వ్యాఖ్యానించారు.



పోరాట యాత్రలకు స్వస్తి



జనసేన అధినేత పవన్ కల్యాణ్

అమరావతి,సూర్యబ్యూరో: జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యూహాన్ని మార్చబోతున్నారు. దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పోరాట యాత్రలు నిర్వహిస్తున్న ఆయన వాటికి స్వస్తి చెప్పనున్నారు. ఈ మేరకు పవన్ తాజాగా నిర్ణయం కూడా తీసేసుకున్నారు. ఇకపై జిల్లాల్లో పర్యటిస్తారు కానీ సమస్యలను తెలుసుకుంటూ వాటిపై స్పందిస్తూ ఆయన పర్యటన సాగనుంది. ఎన్నికలకు పెద్దగా సమయం లేకపోవడంతో పార్టీ కార్యాలయంలో కూడా పవన్ ఉండాల్సిన పరిస్థితి ఉంది. అలా జనసేన కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటూనే.. సంక్రాంతి నుంచి జిల్లాల్లో తిరగాలని పవన్ నిర్ణయించారు.

ఏపిలో దూకుడు పెంచిన టిడిపి

• టీడీపీలో ఎన్నికల కసరత్తు • పార్టీ, ప్రభుత్వపరంగా వ్యూహాలు • సంక్షేమ పథకాలపై కీలక దృష్టి • మరింత పకడ్బందీగా అమలు • పార్టీ యంత్రాంగంలో చురుకు • సామాజిక వర్గాల వారీగా సమీక్షలు • సభ్యత్వాల నమోదుపై సీరియస్

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి):తెలంగాణ ఎన్నికల హడావుడి ముగియడంతో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కసరత్తు ముమ్మరం చేసింది. జరగనున్న అసెంబ్లీ, లోక్‌సభా సమరానికి ప్రణాళికాబద్ధంగా సిద్ధమవుతోంది. పూర్తిస్థాయిలో నవ్యాంధ్రపై దృష్టి కేంద్రీకరించింది. ఇటీవల ముగిసిన సెమీ ఫైనల్స్ ఫలితాలను కూడా టీడీపీ విశ్లేషిస్తోంది. తెలంగాణలో అధికార పార్టీ ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి గెలువు సాధించగా, మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేకతతో అధికార పార్టీలు ఓటమి పాలయ్యాయి. టీఆర్ఎస్ గెలువులో సంక్షేమ పథకాలు ప్రధాన పాత్రపోషించాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఇక్కడ కూడా సంక్షేమ పథకాల అమలు తీరుపై మరో సారి నిశితంగా సమీక్షించాలని టీడీపీ నేతలు నిర్ణయించారు. కొత్త పథకాలు చేపట్టడం కాకుండా, ఇప్పటికే ఉన్న వాటి అమలు తీరును సమీక్షించి, అవి పక్కాగా అమలయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ దిశగా ఇప్పటికే కొంత మేథో మధనం జరిగింది. "నవ్యాంధ్రలో తెలంగాణకు మించిన సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. అచ్చంగా ఒకే రకమైనవి కాకపోయినా, ఒకటిరెండు అక్కడ ఎక్కువుంటే, ఒకటిరెండు ఇక్క డ ఎక్కువ ఉన్నాయి. స్థూలంగా చూస్తే ఏపీలోనే మంచి పథకాలున్నాయి. ఉదా హరణకు పక్కా ఇళ్లు తెలంగాణలో వేలలో నిర్మిస్తున్నారు. ఏపీలో ఆ సంఖ్య లక్షల్లో ఉంది. ప్రజల్లో వీటి ప్రభావం బలంగా ఉంది. అందుకే ప్రారంభించిన పథకాలపై ముందు దష్టి పెట్టి వాటి అమలు తీరును పరిశీలిస్తున్నారు. ఏవైనా లోటు పాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకొంటాం" అని టీడీపీ ముఖ్యనేత ఒకరు వివరించారు.

'సామాజిక' సంఘీభావం:ప్రభుత్వ ప్రయత్నాలకు సమాంతరంగా పార్టీ యంత్రాంగాన్ని కూడా కదిలించే కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టింది. ప్రస్తుతం అన్ని నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇది కొన్నిచోట్ల బాగానే జరుగుతున్నా మరి కొన్నిచోట్ల నత్తనడక నడుస్తోంది. సభ్యత్వ నమోదులో వెనుకబడి ఉన్న నియోజకవర్గాలను గుర్తించి అక్కడి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు పార్టీ రాష్ట్ర కార్యాలయం క్లాస్ తీసుకొంది. పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న సామాజిక వర్గాల్లో పట్టు సడలకుండా చూసుకొనే కసరత్తు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 30వ తేదీన రాజమండ్రిలో 'జయహో బీసీ' పేరుతో భారీ సభను ఏర్పాటు చేశారు. దీనికి ముందు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీ సదస్సులను జరువుతున్నారు. బీసీల్లోని వివిధ వర్గాల వారిని ఈ సదస్సులకు ఆహ్వానించి వారి సంక్షేమానికి ప్రభుత్వ పరంగా తీసుకొంటున్న చర్యలు వివరిస్తున్నారు. ఇంకా చేయాల్సిన వాటిపై వారి మనోగతం తెలుసుకొంటున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముఖ్యులను పిలిపించి వారితో చర్చించాలని నిర్ణయించారు. ఇప్పటివరకూ చేపట్టిన పథకాలు వివరించి ఇంకా ఏమేం చేయాలో వారి సలహాలు, సూచనలు తీసుకొంటారు. బీసీ సదస్సు తర్వాత వరుసగా గిరిజన గర్జన, క్రైస్తవ సదస్సు నిర్వహించాలనీ నిర్ణయించారు.

సభ్యత్వాల నమోదుపై సీరియస్:పార్టీ సభ్యత్వాల నమోదుపై తెలుగుదేశం అధిష్టానం దష్టి సారించింది. సభ్యత్వాల నమోదు లక్ష్యాలలో ఇంకా కష్ణా, గుంటూరు జిల్లాలు 50 శాతం కూడా చేరుకోలేదు. నవంబరు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. డిసెంబరు 24తో గడువు ముగుస్తుంది. కష్ణాజిల్లాలో 9 లక్షలు, గుంటూరు జిల్లాలో 11 లక్షల సభ్యత్వాలు చేయాలని లక్ష్యం విధించారు. ఇప్పటి వరకు కష్ణాజిల్లాలోని 16 నియోజకవర్గాలలో కలిపి 4 లక్షల సభ్యత్వాలు అయ్యాయి. ఇందులో 2.10 లక్షలు రెన్యువల్స్ కాగా 2.01 లక్షలు నూతన సభ్యత్వాలు, రెండేళ్లకొకసారి టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపడుతుంది. 2016లో జిల్లాలో మొత్తం సభ్యత్వాలు 6.50 లక్షలు ఉన్నాయి. దీనిని ఈ ఏడాది 9 లక్షలకు పెంచారు. నియోజకవర్గాల వారీగా పెరిగిన జనాభా ప్రకారం నూతన సభ్యత్వాల లక్ష్యం పెంచారు. ఈ ఏడాది 4 లక్షలపైన కొత్త సభ్యులను చేర్చవలసి ఉండగా ఇప్పటి వరకు 48 శాతం మ్రామే అయ్యాయి.

గుంటూరులో 32 శాతమే:గుంటూరు జిల్లాతో పోలిస్తే కష్ణాజిల్లా పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఈ జిల్లాలో 11 లక్షల సభ్యత్వాల లక్ష్యాలకుగాను 32 శాతం చొప్పున ఇప్పటి వరకు 3.52 లక్షలు మామే పూర్తయ్యాయి. ఇందులో కూడా రెన్యువల్స్ అధికంగా ఉన్నాయి. ఇప్పటి వరకు అయిన 3.52 లక్షలలో 2.32 లక్షల సభ్యత్వాలు రెన్యువల్స్ కాగా, నూతన సభ్యత్వాలు 1.21 లక్షలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వాల నమోదులో పశ్చిమ గోదావరి జిల్లా 50 శాతం, కర్నూలులో 48 శాతంతో తొలి రెండు స్థానాలలో ఉన్నాయి. కష్ణాజిల్లా మూడవ స్థానంలో ఉండగా గుంటూరు జిల్లా 32 శాతంతో చిట్టచివరి స్థానంలో ఉంది.

విజయవాడలో సెంట్రల్ ఫస్ట్:విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సభ్యత్వాల చేర్పింవులో తొలి స్థానంలో ఉంది. ఈ నియోజకవర్గంలో 2016లో 37 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది 57 వేల సభ్యత్వాలను లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 25 వేల సభ్యత్వాలతో 44 శాతం పూర్తయింది. జిల్లా సగటుతో పోలిస్తే ఇక్కడ కూడా తక్కువే ఉన్నప్పటికీ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలతో పోలిస్తే కాస్త నయంగా ఉంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 55 వేల సభ్యత్వాలను పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 34 శాతం చొప్పున 18 వేల సభ్యత్వాలు మాత్రమే నమోదయ్యాయి. విజయవాడ తూర్పు కూడా 18 వేల సభ్యత్వాలతో వెనుకంజలో ఉంది.

గుడివాడ ఫస్ట్-పెడన లాస్ట్ :జిల్లాలో గుడివాడ నియోజకవర్గం సభ్యత్వాల చేర్పింవులో అగ్రస్థానంలో ఉంది. ఈ నియోజకవర్గంలో 52 వేల సభ్యత్వాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 శాతం చొప్పున 35 వేల సభ్యత్వాల నమో దు పూర్తయింది. ఆ తరువాత నందిగామ నియోజకవర్గం 59 శాతంతో రెండవ స్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గంలో 2016లో 47 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది 60 వేల సభ్యత్వాల నమోదు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకుగాను 35 వేల సభ్యత్వాలు ఇప్పటి వరకు పూర్తయ్యాయి. మంత్రి దేవినేని ఉమా ప్రాతినిధ్యం వహిస్తున్న మైలవరం నియోజకవర్గం 58 శాతం సభ్యత్వాల నమోదుతో మూడవ స్థానంలో నిలువగా, మరో మంత్రి కొల్లు రవీంద్ర ప్రాతినిధ్యం వహిస్తున్న మచిలీపట్నం నియోజకవర్గం 34 శాతంతో ఆఖరు నుంచి రెండవ స్థానంలో ఉంది. మైలవరంలో ఇప్పటి వరకు 37 వేల సభ్యత్వాలు పూర్తి కాగా మచిలీపట్నంలో 17 వేలు మ్రామే అయ్యాయి. పామర్రు నియోజకవర్గం 33 వేల సభ్యత్వాలతో 54 శాతంతో జిల్లాలో నాలుగవ స్థానంలో ఉంది. గన్నవరం 48 శాతం, నూజివీడు 47 శాతం, తిరువూరు 46 శాతం, అవనిగడ్డ 45 శాతం, జగ్గయ్యపేట 44 శాతం, పెనమలూరు 42 శాతం, కైకలూరు 41 శాతాలతో ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. పెడన నియోజకవర్గంలో 48 వేల సభ్యత్వాలను చేర్పించాల్సి ఉండగా కేవలం 14 వేలు మ్రామే నమోదయ్యాయి. ఈ నియోజకవర్గం 29 శాతం నమోదుతో జిల్లాలో ఆఖరి స్థానంలో ఉంది. గ్రామ దర్శిని కార్యక్రమాలను కొంత మంది ఎమ్మెల్యేలు షెడ్యూలు ప్రకారం పూర్తి చేయలేకపోయారు. దీని ప్రభావం సభ్యత్వాల చేర్పింవుపై పడింది. గ్రామ దర్శిని కార్యక్రమాలను పూర్తి చేసిన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సభ్యత్వాల విషయంలో కూడా స్పీడుగా ఉన్నారు. సభ్యత్వాల లక్ష్యాలకు దూరంగా ఉన్న నాయకులు తక్షణమే వాటిపై దష్టి పెట్టి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అదిష్టానం నుంచి ఆదేశాలు అందాయి.

శ్రీకాకుళం హడ్కో కోలనీలో మోడీ పథకాల ప్రచారం



పార్లమెంట్ కన్వీనరు డా. కణితి, అసెంబ్లీ కన్వీనరు చల్లా

(మేజర్ న్యూస్ శ్రీకాకుళం)బిజెపి శ్రీకాకుళం పార్లమెంటు కన్వీనరు డా. కణితి విశ్వనాథం, శ్రీకాకుళం అసెంబ్లీ కన్వీనరు చల్లా వెంకటేశ్వర రావు అధ్వర్యంలో ఈ రోజు నగరంలోని హడ్కో కోలనీలో 'ఇంటింటికి బిజెపి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. కణితి విశ్వనాథం మాట్లాడుతూ పేదల కోసం, మధ్యతరగతి వారికోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని, అర్హులందరూ పథకాలను ఉప యోగించుకోవాలని కోరారు. ఏ రాష్ట్రానికీ ఇవ్వనన్ని నిధులు, పథకాలు, జాతీ య విద్యా సంస్థలు మన రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడి ఇచ్చారని, కానీ కేంద్రం ఇస్తున్న సహకారాన్ని అందుకోలేని దుస్థితిలో తెలుగుదేశం ప్రభు త్వంఉందని ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణ రావు, చల్లా వెంకటేశ్వర రావులు మాట్లాడుతూ రాష్ట్రానికి అనేక నిదులిచ్చినా కూడా, అభివ ద్ధి చేయటంలో చంద్రబాబు నాయుడు వెనకబడ్డారని, రాబోయే ఎన్నికలలో బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోటగిరి నారాయణ రావు, నగర అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర రావు, పార్ల మెంట్ కన్వీనరు డా. కనితి విశ్వనాథం, పైడి వేణుగోపాలం, పూడి తిరుపతి రావు, శవ్వానఉమామహేశ్వరి, శవ్వాన వెంకటేశ్వర రావు, ఎస్.వి.రమణ మూర్తి, నాగేశ్వర రావు, దుర్గారావు గాంధీ, దయాసాగర్, కలగ అప్పారావు ,తమ్మినేని పురుషోత్తం, చెల్లయ్య, కొర్రాయి బాలక ష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సీఎంగా ఉండటం ఎపి ప్రజల అదృష్టం: సోమిరెడ్డి

వెంకటాచలం, సూర్య ప్రతినిధి : వెంకటాచలంమండలం నిడిగుంటపాళెంలో జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. పేదలకు ఇళ్ల పట్టాలు మంత్రి సోమిరెడ్డి పంపిణీ చేశారు. సాంస్కతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్న చిన్నారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిడిగుంటపాళెం వాసులకు ఉపయోగపడేలా గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రోడ్డు నిర్మాణం జరిగింది. మళ్లీ ఇప్పుడు రూ.1.60 కోట్లతో రోడ్డు వునర్నిర్మిస్తున్నామన్నారు. తిరుమలమ్మపాళెం వాసులకు ఇచ్చిన మాట మేరకు హైలెవల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాల పదేళ్ల హయాంలో జరిగిన పనులకు, ఈ నాలుగున్నరేళ్లలో జరిగిన అభివద్ధిపై ఏ గ్రామ విషయంలోనైనా చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. కష్టపడి పనిచేసే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజల అదష్టమన్నారు. పేదలకు పట్టాలు పంపిణీ జరగకుండా కోర్టు ద్వారా అడ్డంకులు సష్టించారు. ఎట్టకేలకు సమస్యలు అధిగమించి ఈ రోజు పట్టాలు పంపిణీ చేశామన్నారు. పొదలకూరు మండలం ముదిగేడు, ముత్తుకూరు మండలం పిడతాపోలూరులో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తుంటే కోర్టు స్టేలతో అడ్డుకోవడం దురదష్టకరమన్నారు.

దేగపూడి-బండేపల్లి కాలువ పనులను కూడా కోర్టు స్టేతో అడ్డుకోవడానికి శతవిధాలా ప్రయత్నించారన్నారు. కొందరు నెల్లూరు రాజకీయ సంప్రదాయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు.



ఆంధ్రప్రదేశ్‌కు మోడీ వెన్నుపోటు

• ప్రధానిపై మంత్రి నారా లోకేష్ ఎదురుదాడి • తనపై ఆరోపణలకు ఘాటుగా సమాధానం • 25 ఎంపీ సీట్లు గెలుస్తాం • ప్రధానిని చంద్రబాబే ఎంపిక చేస్తారు • విభజన హామీలు, ప్రత్యేక హెూదా సాధిస్తామన్న లోకేష్



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :రాష్ట్ర విభజనతో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇస్తామని మాటిచ్చిన మోడీ హోదా ఇవ్వకుండా ఏపీకి వెన్నుపోటు పొడిచారని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు. అన్నిరంగాల్లో అభివద్ధిలో దూసుకుపోతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తన కుట్రలు, కుతంత్రాలు కూడా ఏమీ చేయలేకపోవడంతోనే తనపై అక్కసు వెళ్లగక్కుతున్నారని మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. జన్మభూమి సభలో పాల్గొనేందుకు కష్ణాజిల్లా తిరువూరు నియోజకవర్గం ముష్టికుంట్ల గ్రామం వచ్చిన మంత్రి, ప్రధాని మోడీ తనపై చేసిన వ్యాఖ్యలకు ఘాటుగానే సమాధానం ఇచ్చారు. కష్ణాజిల్లా వారి మనుమడిని, అల్లుడ్ని అంటూ ప్రసంగం ఆరంభించారు లోకేష్. నాకు ఊహ తెలిసేసరికి మా తాత విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మహానాయకుడు నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి అని, తాను చెడ్డీలు వేసుకునేటప్పటికే తన తండ్రి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్‌ని ప్రపంచపటంలో పెట్టారని చెబుతూ తన ఘనమైన రాజకీయ వారసత్వాన్ని సభికులకు వివరించారు. తాత ఆశయం, తండ్రి అడుగుజాడల్లో ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లో ప్రవేశించి, గ్రామాలను అభివద్ధి చేయడమే తాను చేసిన తప్పా? అని ప్రశ్నించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచమే ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ప్రగతి మార్గంలో పయనింపజేయడమే నేను చేసిన నేరమా? అని నిలదీశారు. ప్రధాని మోడీ అధికారంలోకొచ్చేటప్పుడు అవినీతిపరుల భరతం పడతానని ప్రగల్భాలు పలికారని, అయితే అవినీతిపరుల్ని తన చంకనెక్కించుకుని అభివద్ధికారకులను లక్ష్యంగా దాడులు చేస్తున్నారని లోకేష్ మండిపడ్డారు. మోడీ అవినీతిపరుల్ని అరెస్ట్ చేయాలంటే, దొంగబ్బాయి ఆయన పక్కనే ఉన్నాడని, ఎందుకు అరెస్ట్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. అన్నిరంగాల్లో అభివద్ధిపథంలో పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్‌ని ఎలాగైనా దెబ్బకొట్టాలనే లక్ష్యంతో తనపైనా, సీఎం చంద్రబాబుపైనా లేనిపోని ఆరోపణలు చేస్తూ..కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబుని రోజూ తిట్టే జగన్ ఆంధ్రప్రదేశ్‌కి అడుగడుగునా అన్యాయం చేస్తున్న మోడీని పల్లెత్తుమాట కూడా ఎందుకు అనడని ప్రశ్నించారు. అసెంబ్లీకి తాను రాకుండా, తన పార్టీ ఎమ్మెల్యేలను రానివ్వని దొంగబ్బాయి, ఠంచనుగా జీతాలు, అలవెన్సులు మాత్రం తీసుకుంటున్నారని ఎద్దేవ చేశారు. ప్రజాసమస్యలపై అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీసే పని మానేసి, డ్రామాలాడుతున్నారని విమర్శించారు. మొన్నటివరకూ ప్రత్యేక హోదా కోసమంటూ రాజీనామా నాటకం రక్తి కట్టించగా, మోడీ ఇంట్లో విజయసాయిరెడ్డి కనిపించడంతో ఇది రాజీనామా కాదు. రాజీడ్రామా అని ప్రజలకు తెలియడంతో మరో కొత్త నాటకానికి తెరలేపారని ఎద్దేవ చేశారు. లేని సానుభూతి రప్పించుకునేందుకు కోడికత్తి డ్రామా ఆడితే...చివరికి ఆ కత్తి వీరుడు వైసీపీ కార్యకర్తే అని తేలడంతో, తమను ఆడిస్తున్న ఢిల్లీ మోడీషాల నేతత్వంలో కోడికత్తి కేసును ఎన్ఐఏకి అప్పగించడం వెనుక కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని లోకేష్ పేర్కొన్నారు. ఇక ముచ్చటగా మూడోది, ఆవు, అంబులెన్స్ డ్రామాతో జగన్ ఎలా అభాసుపాలయ్యారో లోకేష్ వివరించారు.తన పాదయాత్రలో వచ్చిన అంబులెన్స్, ఆవూ చంద్రబాబు కుట్రని ఆరోపించిన దొంగబ్బాయి, చివరికి తన యాత్రకు వచ్చి గాయపడిన వైసీపీ కార్యకర్తను ఆస్పత్రికి తరలించేందుకు వచ్చిన అంబులెన్స్ అని తెలిసినా, ఇదే డ్రామా కొనసాగించడం, ఆయన కుట్రరాజకీయాలకు నిదర్శనమని లోకేష్ విమర్శించారు. కుల, మత, ప్రాంతాల పేరుతో ఏపీలో చిచ్చు రగిలించేందుకు దొంగబ్బాయి ఢిల్లీ పెద్దలతో కలిసి పన్నుతున్న కుట్రలు, తెలుగువారి ఐక్యత ముందు కొట్టుకుపోతాయని హెచ్చరించారు. ప్రత్యేక హోదాకోసం టీడీపీ ఎంపీలు పోరాడితే కేసులు, ఐటీ, ఈడీ దాడులతో బెదిరిస్తున్నారని, ఇటువంటి దాడులకు బెదిరే ప్రసక్తేలేదన్నారు. ఎస్పి, బీఎస్పీ పొత్తు ఖరారైన నేపథ్యంలో అఖిలేష్‌యాదవ్‌పై సీబీఐ కేసులు బనాయించారని లోకేష్ ఆరోపించారు. సోమువీర్రాజుతో ముఖ్యమంత్రి చంద్రబాబును తెలుగులో తిట్టించి, హిందీలో అనువదించుకుని మరీ రాక్షసానందం పొందుతున్న మోడీ, నీకుట్రలు తెలుగువారి ముందు సాగవంటూ హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ, బీజేపీ నేతలు కలిసి ఓట్లడిగేందుకు వస్తారని, వారిని సాదరంగా ఆహ్వానించి భోజనం పెట్టి, ఏపీకి ప్రత్యేక హోదా ఎప్పుడు ఇస్తారని నిలదీయాలని లోకేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఏపీలో 25 ఎంపీ సీట్లు తెలుగుదేశం గెలుచుకునేలా మీరంతా కషి చేస్తే, దేశప్రధానిని మన సీఎం చంద్రబాబే ఎంపిక చేసి, ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలన్నీ సాధిస్తారని చెప్పారు. వేలాది మంది కార్యకర్తలు సభ పూర్తయ్యేవరకూ ఎంతో క్రమశిక్షణతో వ్యవహరించినందుకు ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ముగించారు.



ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట

• చంద్రన్న పాలనలోనే అన్నీ వర్గాల ప్రజలు అభివృద్ధి • కష్టకాలంలోనూ ఆగని నవ్యాంధ్ర అభివృద్ధి • ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి • ప్రజా సమస్య పరిష్కారానికే జన్మభూమి సభలు • 22వ వార్డులో 'జన్మభూమి-మా ఊరు సభ'లో మంత్రులు పత్తిపాటి, శిద్ధా రాఘవరావు

అమరావతి, సూర్యప్రతినిధి : ప్రజా ఆరోగ్యానికి రాష్ర్ట ప్రభుత్వం పెద్ద పీట వేసినట్లు రాష్ట్ర మంత్రులు పత్తిపాటి పుల్లారావు, శిద్ధా రాఘవరావు అన్నారు. చిలకలూరిపేట 22వ వార్డులో జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో మంత్రులతో పాటు రాష్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పనులు గురించి వివరించారు. విద్యా, వైద్య రంగానికి చంద్రన్న ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. ఆర్థిక కష్టాల్లో కూడా అభివృద్ధికి ఢోకా లేకుండా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతోందన్నారు. చంద్రబాబు హాయంలోనే అన్నీ వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వ పథకాలుపై పూర్తి స్ధాయిలో అవగాహన పెంచుకోని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిలకలూరిపేటలో గహ ప్రవేశాలకు 5 వేల ఇళ్ళు సిద్ధంగా ఉన్నాయని మంత్రి పత్తిపాటి తెలిపారు.ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకే 'జన్మభూమి-మాఊరు' మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. ఎన్టీఆర్ విద్యోన్నతి కింద ఉచితంగా సివిల్స్ కోచింగ్, విదేశీ విద్యకు రూ. 15 లక్షలు ఆర్థిక సహాయం, ముఖ్యమంత్రి యువనేస్తం పథకం కింద యువతకు నెలకు రూ. 1000 నిరుద్యోగ భతికల్పిస్తున్న ప్రభుత్వం టిడిపి అన్నారు.'జన్మభూమి-మాఊరు' కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగంచేసుకోవాలన్నారు. పోలవరం పూర్తి అయితే రాష్ట్రంలో తాగు, సాగునీటికి ఇబ్బంది ఉండదు మంతిశిద్దా రాఘవరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జానీమూన్, రూరల్ ఎస్పీ రాజశేఖర్‌బాబు,అధికార సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.




ఎపి వేదికగా భారత సాహస పర్యటన నిర్వాహకుల సదస్సు

•పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా •అరకు కేంద్రంగా 17 నుండి 20 వరకు కార్యక్రమాలు •రాష్ట్ర సాహస పర్యటన హంగులకు అంతర్జాతీయ స్థాయి ప్రచారం •సాహస పర్యటన - భవిష్యత్తు సవాళ్లు, అవకాశాలపై కీలక చర్చ •సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు



(వెలగపూడి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :సాహస పర్యటన నిర్వాహకుల సదస్సుకు ఆంధ్రప్రదేశ్ వేదిక కాబోతుంది. ఆంధ్రా ఊటీగా ప్రసిద్ధి గాంచిన అరకు ఇందుకు సిద్ధం అవుతుండగా, పర్యాటక రంగానికి విశేష ప్రోత్సాహం ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు ప్రత్యేక సహకారాన్ని అందిస్తోంది. జాతీయ స్ధాయిలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని అగ్రస్ధానంలో నిలపాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షల మేరకు పర్యాటక శాఖ చేస్తున్న కసరత్తు వేగవంతం అయ్యింది. సంక్రాంతి వేడుకల తదుపరి జనవరి 17 నుండి 20 తేదీ వరకు ఈ కార్యక్రమం జరగనుండగా, ఇది రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత ఊపును తీసుకురానుందని పర్యాటక, భాషా సాంస్క తిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సోమవారం సచివాలయంలో సదస్సు కార్యాచరణకు సంబంధించి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఎపిటిడిసి ఎండి, ఎపిటిఎ సిఇఓ హిమాన్షు శుక్లా, సదస్సు సహ ఛైర్మన్ శేఖర్ బాబు తదితరులు ఈ సమీక్షలో పాల్గొనగా, కార్యక్రమానికి స్వయంగా ముఖ్యమంత్రి హాజరయ్యే అవకాశం ఉన్నందున నిర్వహణకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా మీనా అధికారులను అదేశించారు. సాహస పర్యటన – భవిష్యత్తు సవాళ్లు, అవకాశాలు అనే అంశం నేపథ్యంలో సదస్సు నిర్వహిస్తున్నామని ఈ రంగం ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు అయా విషయాలపై చర్చలో పాల్గొంటారన్నారు. మూడు రోజులు కార్యక్రమాల నేపథ్యంలో పారా మోటరింగ్, వాటర్ రోలర్, హాట్ ఎయిర్ బెలూనింగ్, కయాకింగ్, సైకిలింగ్, హైక్స్, జార్బ్ తదితర సాహస పర్యాటక అంశాల ప్రదర్శన ఉంటుందన్నారు. రోప్ యాక్టివిటీ, జిప్ లైన్ వంటివి సదస్సు ప్రాంగణంలోనే జరగనుండగా, మిగిలిన అంశాలు బహిరంగ ప్రదేశాలలో నిర్వహిస్తారని మీనా వివరించారు. కార్యక్రమం నిర్వహణ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం పలు రూపాలలో ప్రయోజనం పొందనుందన్నారు. రాష్ట్రం భౌగోళికంగా విభిన్న ప్రత్యేకతలు సంతరించుకోగా, సాహస క త్యాలకు అవసరమైన అన్ని హంగులు ఇక్కడ ఉన్నాయని సదస్సు నిర్వహణ ద్వారా వీటికి జాతీయ స్ధాయిలో ప్రాచుర్యం లభిస్తుందన్నారు. కడప జిల్లాలోని గండికోట రాష్ట్రానికి ప్రధాన సాహస పర్యాటక ప్రాంతం కాగా, హార్సీ హిల్స్, తలకోన, ఓర్వకల్లు, మహానంది, అరకు, మారెడుమిల్లి ప్రాంతాలు భూగోళ పరమైన సాహస పర్యాటకానికి అనువైనవన్నారు. జల అధారిత సాహస క్రీడలకు అమరావతిలోని ఎన్‌టిఆర్ సాగర్, తాడిపత్రి రిజర్వాయర్, గోదావరి జలాలు అనువుగా ఉన్నాయని మీనా వివరించారు. మరోవైపు వాయి క్రీడలకు అనువైన ప్రాంతాలకు కూడా ఆంధ్రప్రదేశ్‌లో కొదవలేదని ఆక్రమంలో వుట్టపర్తి, నాగార్జున సాగర్, కర్నూలులలో వైమానికతలం అందుబాటులో ఉందని సాహస వాయి క్రీడలకు ఇది ఉపయోగకరం కాగా సదస్సు ద్వారా జాతీయ స్ధాయి సాహస పర్యటన నిర్వాహకులకు వీటికి సంబంధించిన పూర్తి అవగాహన ఏర్పడుతుందన్నారు. తద్వారా పర్యాటకుల పాదముద్రలు మరింతగా పెరిగే అవకాశం ఉందని, మరోవైపు అంతర్జాతీయ పర్యాటకుల రాక కారణంగా విదేశీ మారక ద్రవ్యం కూడా సమకూరుతుందన్నారు.



మోడీ విఫలం, బాబు ఫెయిల్యూర్ ప్రజాశాంతి పార్టీకి ఏర్పాటుకు కారణం: కే.ఏ.పాల్



విజయవాడ, సూర్య బ్యూరో : మోడీ హామీల అమలులో విఫలమయ్యారని, చంద్రబాబు హామీల అమలులో ఫెయిల్యూర్ అయ్యారని కనుకనే ప్రజా శాంతి పార్టీ ఏర్పాటు చేశామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కే.ఏ.పాల్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎపి రాజధానిగా మారాక విజయవాడ కు తొలిసారిగా వచ్చానని చెప్పారు. గత రెండేళ్లుగా ప్రజా శాంతి పార్టీ భారతదేశాన్ని ఏవిధంగా రక్షించాలని ప్రణాళికల తయారుచేస్తుందన్నారు. దేవెగౌడ, కపిల్ సిబాల్ పర్యవేక్షణలో సమావేశాలు పెట్టామని చెప్పారు. చర్రిలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద నోట్ల రద్దు ముసుగులో భారీ అవినీతి జరిగిందన్నారు. ఎపిలో ప్రజా శాంతి పార్టీ పోటీచేసేందుకు మూడు ప్రధాన కారణాలని సేవ్ సెక్యూలర్ ఇండియా, మోడి హామీలను విస్మరించారని, చంద్రబాబు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. ఈ మూడు కారణాలవల్ల మేము దేశాన్ని, రాష్ట్రాన్ని అభివద్ధి చేయాల్సిన అవసరం ఉందని భావిస్తున్నామని చెప్పారు.నిరుద్యోగులు లేకుండా అందరికీ ఉపాధి కల్పిస్తామని, ఇరవై రోజుల్లో ప్రజా శాంతి పార్టీ ప్రభంజనం ఏమిటో చూపిస్తామన్నారు. అన్ని జిల్లాల్లో పర్యటనలు చేపట్టి చేరికలను ఆహ్వానిస్తామని, ఫిబ్రవరి వరకు సమావేశాలు పెట్టి, మార్చిలో అభ్యర్థుల జాబితాను ప్రకటస్తామని చెప్పారు. మాకు ఎవరితో పొత్తు అవసరం లేదని ఎవరైనా వస్తే ఐదో, పది సీట్లు కేటాయిస్తామని చెప్పారు. తనకు ప్రాణ హాని ఉందని నాకేమైనా జరిగితే సిఎం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అందుకే నేను ప్రజా శాంతి పార్టీతో ప్రజల్లోకి వస్తున్నానని అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేదర సురేష్, ముస్లిం నాయకులు జలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి 150 పథకాలు

• ప్రగతిపథంలో లోటు బడ్జెట్ రాష్ట్రం • సీఎం చంద్రబాబు చలవతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి • 5,500 కోట్లతో 22 వేల కిలో మీటర్ల సిసి రోడ్లు • తిరువూరు నియోజకవర్గ అభివృద్ధికి రూ. 216 కోట్లు • ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయాల్లోకి జన్మభూమి సభలో పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) రాష్ట్ర అభివద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, ప్రజా సంక్షేమం కోసం 150 పథకాలు ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనని పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. ఆరో విడత జన్మభూమి, మా ఊరు కార్యక్రమంలో భాగంగా కష్ణాజిల్లా తిరువూరు మండలం ముష్టికుంట్లలో సోమవారం జరిగిన గ్రామసభకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కష్ణాజిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ 2014లో రాష్ట్ర విభజన సమయానికి ఆంధ్రప్రదేశ్ 16 వేల కోట్ల లోటు బడ్జెట్ లో ఉందన్నారు. మిగులు తెలంగాణకు ఇచ్చి, లోటుతో ఆంధ్రప్రదేశ్‌ని అనాథ చేశారని ఆరోపించారు. ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చిందన్నారు. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎటువంటి సహాయం అందలేదని, అయినా అభివద్ధి ఏ దశలోనూ ఆగలేదన్నారు. రైతు రుణమాఫీ కింద 15 వేల కోట్లను ఆయా రైతుల ఖాతాల్లో జమచేశామని, త్వరలోనే మరో 8 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వంద రోజుల్లోనే 24 గంటలు కరెంట్ సరఫరా చేయడం ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని పేర్కొన్నారు. వేల కోట్లు వెచ్చించి చంద్రన్న పెళ్లికానుక, చంద్రన్న బీమా, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్‌గిఫ్ట్‌లను ప్రభుత్వం అందిస్తోందన్నారు. పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు పెద్ద ఎత్తున నిర్మించామని తెలిపారు. పల్లెలన్నింటికీ సీసీ రోడ్లు వేశామని, రూ.5,500 కోట్లతో 22 వేల కిలోమీటర్లు రహదారులు వేశామన్నారు. తిరువూరు నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివద్ధి చేసేందుకు రూ.216 కోట్లు మంజూరు చేశామన్నారు. దాదావు 300 చెరువుల అభివ ద్ధి, మరికొన్ని రోడ్ల మంజూరు తప్పనిసరిగా చేస్తామని హామీ ఇచ్చారు. సభలో ఎంపీ కేశినేని నాని, జెడ్పీ ఛైర్మన్ గద్దె అనూరాధ, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాసు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

మద్ది శ్రీనివాసరావుపై చర్యలు తీసుకుంటాం : స్పీకర్



నరసరావుపేట, సూర్య ప్రతినిధి : నరసరావుపేట వ్యాపారస్థులు, రైతులను మోసం చేసి పారిపోయిన మద్ది శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోడం జరుగుతుం స్పీకర్ కోడెల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎస్పీ రాజశేఖర్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అతను ఐపీ పెట్టకుండా, బినామీ ద్వారా తరలించకుండా, విదేశాలకు పోకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. భాదితులు నాలుగు ఐదు వందల మంది ఉన్నారు అందరికీ న్యాయం చేస్తామన్నారు. వూరిలో అతని ఆచూకీ తెలియగా అక్కడికి వెళ్లేలోవు పారిపోవడం జరిగిందన్నారు. వీలైనంత త్వరగా భాదితులకు న్యాయం చేస్తాం.లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి పట్టుకోవడం జరుగుతుందన్నారు. నిందితుడికి ఒకటే విజ్ఞప్తి వచ్చి పోలీసులకు లోంగిపోవాలి అని అన్నారు. డీఎస్పీ కాలేషా వలి మాట్లాడుతూ మద్ది శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫోన్ ఉపయోగిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అతని ఎకౌంట్ అన్ని సీజ్ చేశామన్నారు. తప్పించుకోవడానికి సహకరించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నిందితులకు ఎవ్వరు సహకరించవద్దన్నారు. అతనినీ పట్టుకున్న తరువాత భాదితులకు తిరిగి డబ్బులు ఇప్పించడం జరుగుతుందన్నారు.

ప్రజలతో నేరుగా మాట్లాడే ధైర్యం మోడీకి లేదు : యనమల రామకృష్ణుడు



విజయవాడ, సూర్య బ్యూరో : ప్రజలతో నేరుగా మాట్లాడే ధైర్యం ప్రధాని మోదికి లేదని ఆర్థికమంత్రి యనమల రామ కృష్ణుడు అన్నారు. జనం నిరసనలకు భయపడి గుంటూరు పర్యటన రద్దు చేసుకున్నారన్నారు. దొడ్డిదారిన కార్యకర్తలతో వీడియో కాన్ఫరెన్స్‌ల డ్రామా ఆడుతున్నారన్నారు. రాఫెల్ కుంభకోణంపై నుంచి దష్టి మళ్లించాలని మోది ఎత్తుగడ అని అన్నారు. అవినీతిరహిత రాష్ట్రాలలో ఏపి 3వ స్థానంలో ఉందన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడే మోది అవినీతి గురించి చెప్పారన్నారు. నిధులు ఇవ్వకుండా ఏపిని దొంగదెబ్బ తీస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ మనుగడ దెబ్బతీసేందుకే మోది కుట్రలని అన్నారు. నరేగాలో గతంలో రూ.1,300కోట్లు బకాయి పెట్టారు. ఇప్పుడు మరో రూ.1,200కోట్లు ఇవ్వాలి. పోలవరానికి ఇంకా రూ.3,500కోట్లు ఇవ్వాలి. తొలిఏడాది ఆర్థికలోటుకు ఇంకా రూ.12వేల కోట్లు ఇవ్వాలి. ప్రధానిగా నరేంద్రమోది ఘోరంగా విఫలం అయ్యారు. 5 రాష్ట్రాలలో చిత్తుగా ఓడించడమే మోది వైఫల్యానికి నిదర్శనమన్నారు. దుష్టశక్తులన్నీ టిడిపికి వ్యతిరేకంగా ఏకం అయ్యాయి. ఏపి ప్రజలే ఈ దుష్టశక్తులకు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

'ఆహార పదార్ధాల నాణ్యత ప్రమాణాలు తెలుసుకోవాల్సిన బాధ్యాత మనందరిది'




విజయవాడ, సూర్య బ్యూరో : దైనందిన జీవితంలో ప్రతిరోజు తీసుకునే ఆహార పదార్థాలు, ద్రవ పానీయాల నాణ్యతా ప్రమాణాలు తెలుసుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటీవ్ మెడికల్స్ డైరెక్టర్ పి.మంజరీ అన్నారు. పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డులోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా ఏర్పాటు చేసిన "అనూర్ ఎన్విరోకెమ్ అండ్ ఫుడ్ అనలిటికల్ లేబొరేటరి"ని సోమవారం ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఆహార పదార్థాలు, పానీయాలు ప్రమాణాలతో కూడిన ఆహార పదార్ధాలను తయారు చేయవలసిన బాధ్యత ఫుడ్ సేఫ్టీ చట్టం ప్రకారం పరీక్ష చేయించుకోవాల్సిన బాధ్యత ఉత్పత్తిదారులపై కూడా ఉందన్నారు. 2006 నుండి పదార్థాల నాణ్యతను పరీక్షించుటకు ఫుడ్ సేఫ్టీ చట్టం వచ్చిందని, ఎన్.ఎ.బి.ఎల్. గుర్తింపుతో అనూర్ లేబొరేటరీ ఏర్పాటు చేసారన్నారు. దీనితో కల్తీ ఆహర పదార్థాలకు తయారీ దారులకు చెక్ పెట్టవచ్చుని అన్నారు. అనూర్ లేబొరేటరీ మేనేజింగ్ పార్టనర్ ఎస్.కె. అన్సార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పదార్ధాల నాణ్యత పరీక్షించుటకు బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి రాష్ట్రాలకు వెళ్ళవలసి వచ్చేదని నేడు ఆ అవసరం లేదన్నారు. 2006 ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం స్వీట్స్, పాల ఉత్పత్తులు, హోటల్స్, బేకర్స్ ఉత్పత్తులు, ద్రవ పానీయాలు వంటి అనే రకాల ఉత్పత్తుల తయారీ దారులు నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు తమ ల్యాబ్‌లో పరీక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్ధ ఫార్మా అంకుర కేంద్రం డైరెక్టర్ డాక్టర్ ఎన్. బుచ్చినాయుడు, ఫార్మస్యూటికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గరికపాటి దేవలరావు, ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ. అధికారి ఎన్. పూర్ణచంద్రరావు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా మెప్మా కృషి



విజయవాడ, సూర్య బ్యూరో : మహిళల సమగ్రాభివృద్ధికి కావాల్సిన అన్ని కార్యక్రమాలను అమలుచేసి మహిళా సాధికారతకు ఆంధ్రప్రదేశ్ నిదర్శనంగా వుండాలని మెప్మా మిషన్ డైరెక్టర్ పి.చిన్న తాతయ్య మెప్మా ప్రధాన కార్యాలయంలో సోమవారం కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో 20 లక్షల పేద మహిళలు 2 లక్షల స్వయం సహాయక సంఘాలుగా సంఘటితమై ఉన్నారన్నారు. వీరందరికి సార్వత్రిక విద్య విధానం ద్వారా ఫీజు రాయితీతో ఉన్నత చదువులు చదువుకునే అవకాశం మెప్మా కల్పిస్తుందన్నారు. ఫీజు రాయితిలో ప్రభుత్వం తోడ్పాటును ఇస్తుందని తెలియజేసారు. ఇటువంటి వినూత్న కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరిలో వ్యక్తిగత వికాసం కలిగించి తద్వారా కుటుంబ వికాసం, సమాజ వికాశం కలగాజేయడమే లక్ష్యంగా మెప్మా కషి చేస్తుందని తెలియజేసారు. ఈ కార్యసాలకు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణం కోసం18 నుండి రిలే నిరాహార దీక్షలు : ఏపీజేఎఫ్



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలనే డిమాండ్లపై 18వ తేదీ నుండి విజయవాడలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరం (ఏపీజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు చెవుల కష్ణాంజనేయులు వెల్లడించారు. సోమవారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, సమా చార శాఖా మంత్రి కాల్వ శ్రీనివా సులు జర్నలిస్టులకు మూడు పడకల ఇళ్ళ నిర్మాణం జరువుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ హామీకి అనుగుణంగా జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణానికి సబ్సిడీ నిమిత్తం రూ. 200 కోట్లు ప్రకటించి, రూ.100 కోట్లు నిధులు విడుదల చేయడాన్ని గుర్తు చేశారు. గతం లో ఇచ్చిన హామీకి అను గుణంగా డిసెంబర్ 30వ తేదీ లోవు ఇళ్ళ నిర్మాణానికి శంకుస్థాపన జరగక పోవడంతో జర్నలిస్టుల్లో అను మానాలు మరింత పెరిగాయన్నారు. ప్రభుత్వం లోని పెద్దలకు జర్నలిస్టుల ఇళ్ళ నిర్మాణంపై చిత్తశుద్ధి ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తోందని కష్ణాంజనేయులు వెల్లడించారు. ప్రధానమైన నాలుగు డిమాండ్లపై రిలే నిరాహార దీక్షలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. సంక్రాంతి పండుగ లోవుగా ప్రభుత్వం ఈ డిమాండ్లపై స్పం దించకుంటే 18వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ప్రక టించారు. ఈ సమావేశంలో ఏపీజేఎఫ్ నాయకులు శ్రీనివాస యాదవ్, యామి నేని వెంకట రమణలు పాల్గొన్నారు.



సినీ సంక్రాంతి బరిలో పందెం కోళ్లు





శుక్రవారం వచ్చిందంటే కొత్త సినిమాలతో సందడి చేస్తుంటాయి థియేటర్లు. నిర్మాతలు కూడా ఒక్కో వారం తమ సినిమాలను విడుదల చేయాలని ఉవ్విళ్లూరుతుంటారు. అప్పుడెప్పుడో వచ్చిన హుషారుతో పాటు కన్నడ డబ్బింగ్ సినిమా కేజీయఫ్ కలెక్షన్లు రాబట్టగా, శర్వానంద్, సాయిపల్లవి పడిపడి లేచె మనసుతో పాటు వరుణ్ తేజ్ అంతరిక్షం కూడా డిజాస్టర్స్ కావడంతో కొత్త సినిమాలే లేకుండా పోయాయి. జనవరి 9 నుంచి మళ్లీ థియేటర్స్‌లో సందడి కనిపించనుంది. ఎప్పటిలాగే ఈ ఏడాది నాలుగు పెద్ద సినిమాలు బాక్సాఫీస్ బరిలో నిలుస్తుండటంతో సినీ జనానికి పండగనే చెప్పాలి. ఈ సీజన్‌లో విడుదలైన సినిమాలకు హిట్ టాక్ వస్తే.. కలెక్షన్ల కుమ్ముడు కుమ్మేయొచ్చు. యావరేజ్ సినిమాలకు కనకవర్షం కురుస్తుంది. అందుకే సంక్రాంతికి ముందు నుండి పక్కా ప్రణాళికలతో సినిమాలను రూపొందిస్తారు. ఒకప్పుడు అంటే స్టార్ హీరోల సినిమాలు బరిలో ఉన్నాయంటే చిన్న హీరోల సినిమాలను వాయిదా వేసేవారు కానీ ఇప్పుడు మాత్రం అలా జరగడం లేదు కంటెంట్ ఉంటే స్టార్ హీరోల సినిమాలను కూడా తట్టుకొని నిలబడుతున్నాయి.ఈ సారి సంక్రాంతి పండుగ కూడా అలాగే ఉండబోతుందని చెప్పాలి. సంక్రాంతి బరిలో దిగుతున్న ఈ సినీ పందెంకోళ్ల సంగతి చూస్తే...

తెలుగు ప్రజలకు సంక్రాంతి పెద్ద పండగ. అందుకని, పెద్ద హీరోలు తాము నటించిన సినిమాలను ఈ పండక్కి విడుదల చేయాలని అనుకుంటారు. దాంతో హీరోల మధ్య పోటీ తప్పడం లేదు. బాలకృష్ణకు సంక్రాంతి ఎంతో స్పెషల్. పెద్ద పండక్కి విడుదలైన బాలయ్య మెజారిటీ సినిమాలు హిట్టే. దాంతో రెండేళ్లుగా సంక్రాంతికి తన సినిమాను విడుదల చేస్తూ వస్తున్నారు. ఈ సంక్రాంతికి నందమూరి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఎన్టీఆర్ బయోపిక్ తొలిభాగం కథానాయకుడు 9 విడుదల కానుండగా రామ్ చరణ్, బోయపాటిల వినయ విదేయ రామ 11న రానుంది. అలాగే 10వ తేదీన రజనీకాంత్ పేట. 12న వెంకటేష్, వరుణ్‌తేజ్‌ల ఎఫ్2.. ఇలా వరసగా నాలుగు రోజులు నాలుగు కొత్త సినిమాలతో తెలుగు రాష్ట్రాలల్లో థియేటర్స్ అన్నీ నిండిపోనున్నాయి. వరుసగా నాలుగు రోజులు నాలుగు చిత్రాలతో టాలీవుడ్ బాక్సాఫీస్ కళకళలాడనుంది. అయితే ఒకేసారి ఇన్ని సినిమాలు వస్తుంటే బయ్యర్లు వణికిపోతున్నారు. సినిమాలు వస్తాయి సరే మరి వాటన్నింటికీ థియేటర్లు ఎక్కడి నుంచి వస్తాయి. పోనీ అని చిన్న సినిమాలా అంటే అదీ కాదు. ఒక్కో సినిమాకు కనీసం 50 నుంచి 100 కోట్లు వచ్చే సత్తా ఉంది. మరి ఇలాంటి సినిమాలు నాలుగు ఒకేసారి వచ్చి, అవి ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోతే డిస్ట్రిబ్యూటర్లకు ఎంత నష్టం వస్తుంది అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మొత్తంగా ఈ సంక్రాంతికి పెద్ద సినిమాల మధ్య బాక్స్ ఆఫీస్ ఫైట్ రసవత్తరంగా మారింది. అన్ని సినిమాలు స్థాయికి తగ్గట్టుగా రిలీజ్ అవుతున్నాయి. మరి ఈ ఫైట్ లో ఎవరు గెలుస్తారో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇవి కాక బాలీవుడ్ చిత్రాలను పరిశీలిస్తే, లక్షిత దాడుల నేపథ్యంలో తయారైన 'యూరి: ది సర్జికల్ స్ట్రయిక్స్' 11వ తేదీన ప్రేక్షకులను పలకరించనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ బయోపిక్ 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' కూడా అదే రోజు విడుదలవుతుంది. ఇక సంక్రాంతి తరువాత కంగనా రనౌత్ రాణి ఝాన్సీ లక్ష్మీబాయిగా కనిపించే 'మణికర్ణిక', అఖిల్ హీరోగా తయారవుతున్న 'మిస్టర్ మజ్ను' జనవరి 25న విడుదల కానున్నాయి.

బాలయ్యకు సంక్రాంతి సెంటిమెంట్


దీనికి తగ్గట్లు బాలయ్య సంక్రాంతి ట్రాక్ రికార్డ్ కూడా బాక్సాఫీస్‌ను షేక్ చేసేదిగా ఉండటంతో ఈ సినిమాపై విపరీతమైన అంచనాలు ఏర్పాడ్డాయి. అంతకు ముందు వచ్చిన సమరసింహా రెడ్డి, నరసింహ నాయుడు, లక్ష్మీ నరసింహ, ఆత్మబలం, రాము, ఇనస్పెక్టర్ ప్రతాప్, పెద్దన్నయ్య, వంశోద్ధారకుడు.. ఇలా బాలకృష్ణకు సంక్రాంతి సెంటిమెంట్ బాగా కలిసివచ్చింది. సో.. బసవతారక రామపుత్ర బాలయ్య 2019లో ఎన్టీఆర్ కథానాయకుడు సినిమాతో హిస్టరీని రిపీట్ చేయబోతున్నాడా? అంటే అవుననే సమాధానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ సంక్రాంతికి విడుదల కానున్న ఎన్టీఆర్ బయోపిక్ మూవీ కథానాయకుడు చిత్రం కోసం సినీ, రాజకీయ వర్గాల్లో అమితాసక్తి ఉంది. ఇందులో ఎన్టీఆర్‌ని ఎలా చూపించబోతున్నారనే కుతూహలం ప్రేక్షకుల్లో ఉంది. ఇప్పటికేయన్టీఆర్ చిత్రంలో ఏకంగా అరవైకి పైగా గెటప్‌లు ఉంటాయని తెలిసింది. అందులో ఇది ఒకటి. కథానాయకుడు చిత్రంలోని ఈ గెటప్ బాలయ్యకు పేరు తెస్తుందనడంలో సందేహం లేదు. ఆ రూపం అద్భుతంగా కుదిరింది. ఇప్పటికే ఈ సినిమాలోంచి రకరకాల గెటప్పుల్‌లో ఉన్న ఫోటోలు విడుదలై సంచలనం సృష్టిస్తున్నాయి. వేటగాడు, దానవీర సూరకర్ణ, గుండమ్మ కథ తదితర చిత్రాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రల రూపాల్ని ఆవిష్కరించారు. మహానాయకుడుగా ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చినప్పటి కాషాయ వస్త్రధారణ లుక్ ఇప్పటికే ఆకట్టుకుంది. కాగా ఈ సినిమాలలో బాలయ్య ఎన్టీఆర్‌కు సంబంధించిన 60కి పైగా గెటప్‌లలో కనిపించనుండటంతో పండగ సినిమాల్లో ఈ చిత్రం సంచలనాలు ఖాయమనే అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే థియేటర్ల వద్ద అభిమానుల కోలాహలం అరంభమైంది. అడ్వాన్స్ టిక్కెట్ల కోసం ప్రయత్నిస్తున్నారంతా.

వినయ విధేయ రామ

సంక్రాంతి సీజన్ అంటే సినిమాలకూ సందడే. ప్రతిసారి ఈ సీజన్‌లో అగ్రహీరోల సినిమాలు కూడా పందెం కోళ్ల తరహాలో పోటీపడతాయి. ఈ సారి మెగాపవర్ స్టార్ హీరో రామ్ చరణ్ సంక్రాంతి బరిలో నిలవనున్నాడు. రామ్చరణ్, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్లో తెరకెక్కుతున చిత్రం వినయ విధేయ రామ. డి.పార్వతి సమర్పణలో డి.వి.వి.ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై అగ్ర నిర్మాత దానయ్య డి.వి.వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ కియరా అద్వాని హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రంలో ప్రశాంత్, ఆర్యన్ రాజేశ్, స్నేహ, తదితరులు ప్రధాన తారాణంగా నటిస్తున్నారు , ఈ చిత్రంలో వివేక్ ఒబెరాయ్ విలన్ రోల్లో నటిస్తుండగా, తమిళ నటుడు ప్రశాంత్ ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నారు.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఫుల్ యాక్షన్ లోడ్ తో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాడు. బోయపాటి దర్శకత్వంలో సినిమా తెరకెక్కడంతో మాస్ ఆడియెన్స్ ఈ సినిమాపై గట్టిగానే నమ్మకం పెట్టుకున్నారు. ఇప్పటికే సంక్రాంతి బరిలో రామ్ చరణ్ కూడా హిట్ హీరో అనిపించుకున్నాడు. పొంగల్ పోటీలో రామ్ చరణ్కు ఇది మూడో సినిమా. 2013 వినాయక్ దర్శకత్వంలో నాయక్ మూవీ..ఆ తర్వాత 2014లో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో తెరకెక్కిన ఎవడు సినిమాల సక్సెస్లతో రామ్ చరణ్ సంక్రాంతి హీరో అనిపించుకున్నాడు. తాజాగా వినయ విధేయ రామ మూవీతో మరోసారి సంక్రాంతి బరిలో దిగుతూ హాట్రిక్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. మొత్తంగా వినయ విధేయ రామ బాక్సాఫీస్ దగ్గర సక్సెస్ సాధించి..హీరోగా రామ్ చరణ్ రెండు విధాలుగా హాట్రిక్ నమోదు చేసిన హీరోగా రికార్డులకు ఎక్కుతాడా లేదా చూడాలి.

ఎఫ్ 2

ఇక 12వ తేదీ వెంకటేష్ – వరుణ్ తేజ్ మల్టీస్టారర్ 2 – సంక్రాంతి అల్లుళ్లు గా బాక్స్ ఆఫీస్ పోటీలో ఉన్నారు. తమన్నా, మెహరీన్ కథా నాయికలు. ఈ సంక్రాంతి బరిలో వెంకటేష్ తనదైన స్టైల్ కామెడీ ఎఫ్ 2తో దూసుకువస్తున్న సంగతి తెలిసిందే. అయితే అటు ఎన్టీఆర్ బయోపిక్, ఇటు మాస్ సినిమా వినయ విధేయ రామ మధ్యలో ఈ సినిమా వర్కవుట్ అవుతుందా అని చాలా మంది సందేహపడుతున్నారు. వెంకీ, తమన్నా కెమిస్ట్రీ బాగుంది. ఇప్పటికే విడుదలైన ప్రోమోలు, పాటలతో ఈ సంక్రాంతి విన్నర్ గా ఎఫ్ 2 కూడా గట్టి పోటీ ఇస్తుందనటంలో సందేహం లేదనిపిస్తోంది. క్టరీ వెంకటేశ్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోలుగా మిల్కీబ్యూటీ తమన్నా, మెహరీన్ కౌర్ హీరోయిన్లుగా రూపొందిన చిత్రం ఎఫ్ 2. ఫన్ అండ్ ఫ్రస్టేషన్ అనేది ట్యాగ్లైన్. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్రలో కనిపించనున్నాడు.వెంకీ, వరుణ్ తోడళ్లుళ్లుగా కనిపించనున్న ఈ చిత్రం ప్రేక్షకులకి మంచి ఎంటర్టైన్మెంట్ అందించడంలో ఎలాంటి సందేహం లేదని అంటున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పై హిట్ చిత్రాల నిర్మాత దిల్ రాజు నిర్మాణ సారథ్యంలో రూపుదిద్దుకున్న ఈ ఫన్ రైడర్ను యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. ఇప్పటి వరకు మంచి కంటెంట్ తో దిగిన అనిల్ రావిపూడి మరోసారి అదే నమ్ముకొని ఈ సంక్రాంతి బరిలో దిగుతున్నారు,వరుణ్ తేజ్ మరియు వెంకటేష్ లు కలిసి నటించిన ఈ మల్టీస్టారర్ చిత్రం ఎలా ఉండబోతుంది



రిపబ్లిక్ డే నాడు విశ్వాసం

తెలుగులో ఇప్పటికే నాలుగు భారీ చిత్రాలు విడుదలవుతుండటంతో రజినీకాంత్ చిత్రానికే తెలుగులో థియేటర్స్ కొరత ఏర్పడింది. కానీ ఎలాగోలా విడుదల చేస్తున్నారు. అజిత్‌కి రహస్యంగాసర్జరీ అజిత్ విశ్వాసానికి తెలుగులో థియేటర్స్ దొరికే పరిస్థితి లేకపోవడం తో ఈ చిత్రాన్ని రిపబ్లిక్ డేకి విడుదల చేయనున్నారు.తెలుస్తోంది. అయితే తమిళంలో మాత్రం యథా తథంగా సంక్రాంతికే విడుదల కానుంది. ఈ చిత్రం పై అంచానాలున్నాయి.



క్రితం ఏడాదివచ్చిన వరస ఫ్లాఫ్ లను నుంచి బయిటపడటానికి 2019ని వేదికగా చేసుకున్నారు దిల్ రాజు. ఇందుకు సంక్రాంతి నుంచే పావులు కదపటం మొదలెట్టారు. ఈ దఫా సంక్రాంతికి రెండు సినిమాలు రిలీజ్ చేస్తున్నారు. తన సొంత ప్రొడక్షన్ హౌస్‌లో నిర్మించిన ఎఫ్ 2 సినిమా, మరొకటి రామ్ చరణ్ హీరోగా బోయపాటి దర్శకత్వంలో రూపొందిన వినయ విధేయ రామ నైజాం రైట్స్‌తో పాటు ఆంధ్రాలో ఒక ప్రాంతం రైట్స్‌ని ఆయన సొంతం చేసుకున్నారు. ఆయన ఈ రెండు సినిమాలు ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతాయని నమ్ముతున్నారు.

దిల్‌రాజ్‌కి కలసి వచ్చేనా?

తను నిర్మిస్తున్న సినిమాకు పోటీగా ఉన్న సినిమా పంపిణీ హక్కులు తీసుకోవటం ట్రేడ్‌లో చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే ఇలా దిల్ రాజు చేయటం మొదటి సారేం కాదు. ట్రేడ్ లెక్కల ప్రకారం..నైజాంలో వినయ విధేయ రామ కలెక్షన్స్ కు తిరుగుండదు. మరీ ముఖ్యంగా సినిమా ఏ మాత్రం బాగున్నా ఎన్టీఆర్ బయోపిక్‌ని మించి ఆదరిస్తారు. దాంతో అందరూ దిల్ రాజుది తెలివైన నిర్ణయం అని మెచ్చుకుంటు న్నారు. ఇక దిల్ రాజు సంక్రాంతి తర్వాత కూడా పెద్ద సినిమాలతో మిగతా వాళ్లకు పోటీ ఇవ్వనున్నారు. మహేష్ బాబు మహర్షి సినిమాతో ఆయన ఘన విజయం సాధించి, తిరిగి ఫామ్ లోకి వస్తాయని భావిస్తున్నారు.



ఢీ అంటే ఢీ


ఇద్దరు లేదా అంతకుమించి పెద్ద హీరోల సినిమాలు సంక్రాంతికి రావడం ఇదే మొదటి సారి కాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలున్నాయి. గత 20 సంవత్సరాల సంక్రాంతీ పోటీ చూస్తే 1997 లో చిరంజీవి హిట్లర్, బాలకృష్ణ పెద్దన్నయ్య, వెంకటేష్ చిన్నబ్బాయ్ సంక్రాంతికే సందడి చేశాయి. వీటిలో మొదటి రెండు సినిమాలు విజయం సాధించాయి.అలాగే2000లో చిరంజీవి అన్నయ్య, బాలకృష్ణ వంశోద్ధారకుడు, వెంకటేష్ కలిసుందాం..రా, మోహన్‌బాబు పోస్ట్‌మాన్ వచ్చాయి. వీటిలో అన్నయ్య, కలిసుందాం..రా విజయం సాధించాయి. అలాగే 2001లో చిరంజీవి మృగరాజు, బాలకృష్ణ నరసింహనాయుడు, వెంకటేష్ దేవీపుత్రుడు రిలీజయ్యాయి. వీటిలో నరసింహనాయుడు ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. 2002లో బాలకృష్ణ సీమసింహం, మహేష్ టక్కరిదొంగ వస్తే రెండూ ఆశించిన విజయం సాధించలేదు. ఇక 2003లో మహేష్ ఒక్కడు, ఎన్టీఆర్ నాగ రిలీజైతే.. ఒక్కడు ఘనవిజయం సాధించింది. అలాగే 2004లో చిరంజీవి అంజి, బాలకృష్ణ లక్ష్మీ నరసింహ విడుదలైతే.. లక్ష్మీ నరసింహ హిట్ అయ్యింది. ఇక 2005లో పవన్ కల్యాణ్ బాలు, ఎన్టీఆర్ నా అల్లుడు సందడి చేస్తే.. రెండూ విజయాన్ని అందుకోలేకపోయాయి. అదేవిధంగా 2007లో అల్లు అర్జున్ దేశముదురు, ప్రభాస్ యోగి సంక్రాంతి సమ యంలో విడుదలైతే.. దేశముదురు సక్సెస్ అయ్యింది. ఇక 2008లో బాలకృష్ణ ఒక్క మగాడు, రవితేజ కృష్ణ ప్రేక్షకుల ముందుకు వస్తే.. కృష్ణని విజయం వరించింది. 2010లో మూడు పెద్ద హీరోల సినిమాలు వచ్చాయి. అవే వెంకటేష్ నమో వెంకటేశ, ఎన్టీఆర్ అదుర్స్, రవితేజ శంభో శివ శంభో. వీటిలో అదుర్స్ మాత్రమే బాక్సాఫీస్ వద్ద విజేతగా నిలిచింది. 2011లో బాలకృష్ణ పరమవీర చక్ర, రవితేజ మిరపకాయ్ వెండితెరపై సందడి చేసాయి. 2012లో వెంకటేష్ బాడీగార్డ్, మహేష్‌బాబు బిజినెస్‌మేన్ సంక్రాంతికి రాగా.. బిజినెస్‌మేన్ వర్కవుట్ అయ్యింది. అదేవిధంగా 2013లో వచ్చిన రెండు పెద్ద సినిమాలు సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, నాయక్ మంచి విజయం సాధించాయి. ఇక 2014లో మహేష్ 1–నేనొక్కడినే, చరణ్ ఎవడు విడుదల కాగా.. రెండో సినిమా సక్సెస్ అయ్యింది. 2016లో బాలకృష్ణ డిక్టేటర్, నాగార్జున సోగ్గాడే చిన్ని నాయనా, ఎన్టీఆర్ నాన్నకు ప్రేమతో చిత్రాలు విడుదల య్యాయి. వీటిలో సోగ్గాడే.. సూపర్ హిట్ అయితే, నాన్నకు ప్రేమతో హిట్ అనిపించుకుంది. డిక్టేటర్ కూడా ఫరవా లేదనిపించుకుంది. ఇక ఈ ఏడాదిలో వచ్చిన చిరంజీవి 150వ చిత్రం ఖైదీ నెం.150, బాలకృష్ణ 100వ చిత్రం గౌతమిపుత్ర శాతకర్ణి కూడా ఘన విజయం సాధించడం విశేషం.



రజనీ పేట

స్టైలిష్ అవతారాల్లో చాలా యంగ్‌గా కనిపిస్తూ సందడి చేస్తున్న సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన పెట్టా సినిమాని 10న విడుదల అవుతోంది. త్రిష, సిమ్రాన్, నవాజుద్దీన్ సిద్ధికి, విజయ్ సేతుపతి ప్రధాన పాత్రలో నటించారు. తలైవా. రజినీ, సిమ్రాన్, విజయ్ సేతుపతి, నవాజుద్దీన్ సిద్ధిఖీ తదితరులు నటనతో అనిరుధ్ మ్యూజిక్, హెల్ప్ కానున్నాది. కోలీవుడ్ లో విడుదలను పక్కన పెడితే ఈ చిత్రానికి తెలుగులో పెద్దగా ప్రభావం కనబడటం లేదనే చెప్పాలి.మరి ఈ చిత్రం ఎలాంటి ఫలితాన్ని దక్కించుకుంటుందో చూడాలి.


తండ్రి-తమ్ముడు-తనయుడుతో తలపడుతున్నాడు



ఇంతకుముందు కూడా బాలయ్య నటించిన సినిమాలు సంక్రాంతికి విడుదలైనప్పటికీ.. గత నాలుగేళ్లుగా వరుసగా సంక్రాంతి బరిలో నిలుస్తున్నారాయన. 2016లో శ్రీవాస్ దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన డిక్టేటర్ సంక్రాంతికి విడుదలైంది. ఆ తర్వాత ఏడాది, అనగా 2017లో గౌతమీపుత్ర శాతకర్ణి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక గతేడాది జైసింహాతో ప్రేక్షకులను అలరించిన బాలయ్య ఈ ఏడాది ఎన్టీఆర్-కథానాయకుడుగా సందడి చేయనున్నాడు. ఇకపోతే ఇక్కడ విషయమేమిటంటే.. 2017లో బాలయ్య నటించిన గౌతమీపుత్ర శాతకర్ణికి పోటీగా మెగాస్టార్ చిరంజీవి సెకండ్ ఇన్నింగ్స్ పిక్చర్ ఖైదీ నెంబర్ 150 విడుదల కాగా, 2018 సంక్రాంతికి బాలకృష్ణ జైసింహాతోపాటుగా.. పవన్ కళ్యాణ్ అజ్ఞాతవాసి వచ్చింది. ఇప్పుడు ఎన్టీఆర్-కథానాయకుడు విడుదలనై రెండో రోజు రామ్‌చరణ్ టైటిల్ రోల్ ప్లే చేసిన వినయ విధేయ రామ వస్తోంది.

ఒక ఏడాది తండ్రితో, మరుసటేడు తమ్ముడుతో, ఈ ఏడాది తనయుడుతో బాలయ్య తలపడుతుండడం గమనార్హం!!





నమో నమామి



ప్రధాని నరేంద్ర మోదీ జీవిత చరిత్రతో తెరకెక్కనున్న చిత్రం 'పిఎం నరేంద్ర మోడీ. ఈ చిత్రం్క ఫస్ట్ లుక్ పోస్టర్‌ను 23 భాషల్లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ చేతుల మీదుగా లాంచ్ చేశారు. 'సరబ్జిత్, మేరీ కోమ్' బయోపిక్‌ల దర్శకుడు ఒమంగ్ కుమార్ తెరకెక్కించనున్న ఈ చిత్రంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, మోదీ పాత్రలో నటించనున్నాడు.

సురేష్ ఒబెరాయ్, సందీప్ సింగ్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రం ఈనెల మూడవ వారంలో సెట్స్ మీదకు వెళ్లనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' ఈనెల 11న విడుదల కానుంది!!

రజనీ సత్తా చాటే పేట



సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న చిత్రం 'పేట'. సిమ్రాన్, త్రిష కథానాయికలు. ఈ సాంగ్స్, ట్రైలర్‌తో మంచి అంచనాలు ఏర్పరుచుకున్న ఈ సినిమా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్ర బృందంతో పాటు హీరో శ్రీకాంత్, దర్శకుడు వైవీఎస్ చౌదరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. రజనీకాంత్‌గారు నటించిన ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని కోరుతున్నాను. మా ఆర్టిస్టులందరికి రజనీకాంత్‌గారు చాలా ఇన్స్పిరేషన్. సంక్రాంతికి వచ్చే అన్ని సినిమాలతో పాటు ఈ సినిమా కూడా బాగా ఆడాలి.. అన్నారు.

దర్శకుడు వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ.. సినిమా పట్ల ఎంతో ఫ్యాషన్, ఆసక్తి కలిగిన నిర్మాత వల్లభనేని వంశీ. టాలీవుడ్‌లో దియేటర్ల సమస్య ఉన్నా కూడా అలాంటి టైంలో స్టార్ కాస్ట్‌ని, సినిమా పట్ల ఇష్టంతో సినిమాలు రిలీజ్ చేస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కార్తీక్ సుబ్బరాజు ఈ సినిమాని చాలా బాగా ప్రజెంట్ చేశారు.. అన్నారు.

నిర్మాత వల్లభనేని అశోక్ మాట్లాడుతూ... రజినీకాంత్‌గారి స్ఫూర్తితోనే అయన సినిమా చేసే స్థాయికి చేరుకున్నాను. సినిమా థియేటర్‌ల విషయంలో చాలా మంది నన్ను ఇబ్బంది పెడుతున్నారు. వాళ్లకు ఈ సినిమా హిట్‌తో బుద్ధి చెప్పాలనుకుంటున్నాను. దయచేసి ఈ సమస్యను పరిష్కరించాలని కెసిఆర్ గారిని కోరుకుంటున్నాను.. అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ మాట్లాడుతూ... ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్న ప్రొడ్యూసర్ అశోక్ గారికి కంగ్రాట్స్. ఈ సినిమా రజిని ఫాన్స్ కోసమే. అయన ఇరగదీశారు. ఇంత మంచి అవకాశం ఇచ్చిన కార్తీక్‌కి థాంక్స్. ఈ సినిమాకి పనిచేసిన అందరు లిరిసిస్ట్ చాలా బాగా పనిచేశారు. ఈ సినిమా అందరికి నచ్చుతుంది.. అన్నారు.

హీరోయిన్ మేఘ ఆకాష్ మాట్లాడుతూ.. ఇంత గొప్ప సినిమాలో నాకు అవకాశం ఇచ్చిన కార్తీక్ గారికి, సన్ పిక్చర్స్ వారికి థాంక్స్. ఈ సినిమాలో అందరితో నటించే అవకాశం వచ్చినందుకు హ్యాపీగా ఉంది.. అన్నారు.

డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్ మాట్లడుతూ.. నా మొదటి సినిమా పిజ్జా కోసం హైదరాబాద్ వచ్చాను. మళ్ళీ రజినీకాంత్‌గారి సినిమాకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి కష్టపడి పనిచేసిన అందరికి ధన్యవాదాలు. ఈ సినిమాను రిలీజ్ చేస్తున్న అశోక్‌గారికి కంగ్రాట్స్. సినిమా చాలా బాగుంటుంది. ఫ్యామిలీ ఓరియెంటెడ్ యాక్షన్ ఫిలిం ఇది. అందరు ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేస్తారు. మంచి సినిమాని ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారనే నమ్మకం ఉంది.. అన్నారు!!

అక్షయ్ వన్స్‌మోర్ అంటున్నాడు




పూజా హెగ్డే జాతకం ఇప్పుడు ఫుల్ స్పీడ్‌లో ఉంది. తెలుగులో అరవింద సమేత వీర రాఘవతో సూపర్‌హిట్ సొంతం చేసుకున్న పూజా ప్రస్తుతం తెలుగులో మహేష్, ప్రభాస్‌లతో సినిమాలు చేస్తున్నది. హిందీలో అక్షయ్‌కుమార్‌తో హౌస్‌ఫుల్-4 చేస్తున్న పూజా హెగ్డే.. అక్షయ్‌కుమార్ తదుపరి చిత్రంలోనూ నటించే అవకాశం సొంతం చేసుకుంది. సింబా అనంతరం రోహిత్‌శెట్టి దర్శకత్వంలో అక్షయ్‌కుమార్ నటించే సినిమాలో పూజాను తీసుకున్నారని తెలుస్తోంది. పూజా పేరును అక్షయ్‌కుమార్ స్వయంగా రికమెండ్ చేశాడన్నది ఇక్కడ కొసమెరుపు!!

మరో నిర్మాత తనయుడు తెరంగేట్రం చేస్తున్నాడు



పెళ్లి చూపులు, మెంటల్ మదిలో చిత్రాలని నిర్మించి నేషనల్ అవార్డ్, ఫిల్మ్ ఫేర్ ఆవార్డులని పొందిన రాజ్ కందుకూరి.. తాజాగా ధర్మపథ క్రియేషన్స్‌పై మరో లేడీ డైరెక్టర్‌ని సినిమా రంగానికి పరిచయం చేస్తున్నారు. అందులో తన కుమారుడు శివ కందుకూరి హీరోగా ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. శివ కందుకూరి అమెరికాలో చదువు పూర్తి చేసుకుని ఈ మధ్యే ఇండియాకి వచ్చారు. ఇంతకు ముందు ప్రముఖ దర్శకులు సుకుమార్ మరియు క్రిష్ వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చెసిన శేష సింధు రావ్‌ని ఈ చిత్రంతో దర్శకురాలుగా రాజ్ కందుకూరి పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నారు. తమిళంలో ఇటీవలే విడుదలై ఘన విజయం సాధించిన 96 చిత్రం ఫేం వర్ష ఇందులో కథానాయికగా పరిచయం అవుతున్నారు. మహానటి చిత్రానికి స్క్రీన్ ప్లే మరియు మాటలు అందించిన పద్మావతి విశ్వేశ్వర్ ఈ చిత్రానికి దర్శకురాలితో కలిసి కథ, స్క్రీన్ ప్లే, మాటలు అందించారు. రవితేజ గిరజాల ఈ చిత్రానికి ఎడిటర్. వేద రామన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేష్ బాబు మరియు మధుర శ్రీధర్ ఈ చిత్ర నిర్మాణంలో భాగస్వాములు కానున్నారు!!

సానుకూల దృక్పథంతో సత్ఫలితాలు

సినీ ప్రముఖుల చేతుల మీదుగా 'అష్టోత్తరశతం' పుస్తకావిష్కారం



జీవిత సత్యాలను, భావ చిత్రాలతో మేళవించి కొత్త శ్రీనివాస్ రూపొందించిన కాలెండర్, అష్టోత్తర శతం పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమాజిగూడ మెర్క్యూర్ హోటల్‌లో సినీప్రముఖులు, ప్రభుత్వ అధికారులు మధ్య ఘనంగా జరిగింది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు జగపతిబాబు పాల్గొనగా, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ కె.విద్యాధర్, హెచ్ఎండీఏ డైరెక్టర్ బాలకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అథితులుగా సినీ దర్శకులు కోదండరామిరెడ్డి, బి.గోపాల్‌తో పాటు రచయిత పరుచూరి గోపాలకృష్ణ, ఆత్మీయ అతిథిగా ఆర్‌కెనాయుడు(సాగర్) పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభకు పరుచూరి గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా రచయిత కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ 'చందమామను లక్ష్యంగా చేసుకొండి. చందమామను చేరుకోలేకపోయినా కనీసం ఆ చుట్టుపక్కల ఉన్న నక్షత్రాల మధ్యలోనైనా స్థానం సంపాదించుకోగలుగుతా' అని నేను చూసిన ఓ ఫోటోఫ్రేమ్‌లోని మాటలు స్ఫూర్తిగా సానుకూల అంశాలు, మంచి మాటలు ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పాలనే ఆలోచనతో ఈ పుస్తకం రూపొందించానని తెలిపారు. ఈ సృష్టిలో ప్రతి అంశానికీ ఓ ఫ్రీక్వెన్సీ ఉంటుందని, మనం ఎలాంటి భావాలతో ఉంటామో అదే మన ఫ్రీక్వెన్సీ అని అన్నారు. ఆకర్షణ సిద్ధాంతమూ అదేనన్నారు. మనం ఎలాంటి భావాలను స్వీకరిస్తే అదే మన జీవితంలోనూ ప్రతిబింబిస్తుందని తెలిపారు. మనం ప్రతి రోజూ ఉదయం పాజిటివ్‌గా పనులు ప్రారంభిస్తే, అన్నీ పాజిటివ్‌గానే జరుగుతాయన్నారు. ఈ పాజిటివ్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకురావాలనే సంకల్పంతోప్రతి ఏడాది గ్రీటింగ్‌కు బదులు క్యాలెండర్‌ను రూపొందిస్తున్నానని శ్రీనివాస్ తెలిపారు. ఈ పుస్తకం వల్ల ఒక్కరు మారినా నా ప్రయత్నం సఫలీకృతమైనట్లే అని అన్నారు. ప్రజలలో సానుకూల దృక్పథం పెంపొందించే రీతిలో ఆకట్టుకునేలా మహానీయులు వల్లించిన మాటలను నేటి తరానికి అర్థమయ్యే వ్యాఖ్యానం, చిత్రాలతో అందంగా కొత్త శ్రీనివాస్ తన అష్టోత్తర శతంలో చెప్పారని సినీ ప్రముఖులు ప్రశంసించారు!!

సూర్య
హైదరాబాద్
మంగళవారం
8 జనవరి 2019

కరుణానిధి నియోజకవర్గంలో ఉప ఎన్నిక రద్దు



చెన్నై : తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే వ్యవస్థాపకుడు దివంగత ఎం కరుణానిధి ప్రాతినిధ్యం వహించిన తిరువారూర్ అసెంబ్లీ ఉప ఎన్నిక రద్దయింది. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28న ఉప ఎన్నిక జరగాల్సి ఉంది. ఇటీవల సంభవించిన 'గజ' తుపాను కారణంగా సహాయక, పునరావాస కార్యక్రమాల్లో తాము నిమగ్నమై ఉన్నందున ఎన్నికను వాయిదా వేయాలని తమిళనాడు ప్రభుత్వం, తిరువారూరు జిల్లా యంత్రాంగం చేసిన విజ్ఞప్తిని ఎన్నికల కమిషన్ పరిగణనలోకి తీసుకుని ఉప ఎన్నికను రద్దు చేసింది. ఈ మేరకు సమాచారాన్ని తమిళనాడు చీఫ్ ఎలక్టోరల్ అధికారి సత్యబ్రత సాహుకు ఎన్నికల కమిషన్ ఆదివారం రాత్రి పంపింది. దీంతో తిరువారూరులో ఉప ఎన్నిక నిర్వహణకు రిటర్నింగ్ అధికారి ఇచ్చిన నోటిఫికేషన్, తీసుకున్న చర్యలు చెల్లవు. తిరువారూరు ఉప ఎన్నికకు గత డిసెంబర్ 31న నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో డీఎంకే, అమ్మ మక్కల్ మున్నేట్ర కళగం (ఏఎంఎంకే) తమ అభ్యర్థులను ప్రకటించాయి. అన్నా డీఎంకే మాత్రం సోమవారం తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపింది. అయితే, తిరువారూర్‌లో సహాయక, పునరావాస చర్యలు జరుగుతున్నందున ఉప ఎన్నిక నిర్వహించవద్దని పలు రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్‌ను కోరాయి. తిరువారూర్‌లో 12 ప్రాంతాలు గజ తుపానుకు దెబ్బ తినట్టు తెలిపాయి. సీపీఎం కార్యదర్శి డి. రాజా సైతం ఈసీకి ఒక పిటిషన్ అందజేశారు. సుప్రీం కోర్టు ముందు రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. దీంతో తిరువారూరులో పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని తమిళనాడు సీఈఓను ఈసీ కోరింది. ప్రతిగా తిరువారూరు జిల్లా కలెక్టర్‌ను సీఈఓ నివేదిక ఇవ్వాలని కోరారు. దీంతో శనివారం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయగా, డీఎంకే, అన్నా డీఎంకే, కాంగ్రెస్, సీపీఎం ఎన్నికలు వాయిదా వేయాలని సమావేశంలో కోరాయి. ఈ పరిణామాలను వివరిస్తూ సీఈఓ ఒక నివేదికను ఎన్నికల కమిషన్‌కు పంపారు. దీని ఆధారంగా తిరువారూర్ ఉప ఎన్నికను ఈసీ రద్దు చేసింది.

'బీజేపీ మునగడం ఖాయం'

• అగ్రవర్ణాల కోటా ఎన్నికల గిమ్మిక్కే • నిప్పులు చెరిగిన కాంగ్రెస్ • మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీం కోర్టు తీర్పు • అగ్ర వర్ణాల్లోని పేదల కోటాకు ఆప్ మద్దతు • ఎన్నికల ముందు ఆర్భాటమైన ప్రకటన: హరీష్ రావత్


న్యూఢిల్లీ : విద్య, ఉద్యోగాల్లో అగ్ర వర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర మంత్రివర్గం సోమవారం తీసుకున్న నిర్ణయాన్ని ఎన్నికల గిమ్మిక్కుగా కాంగ్రెస్ అభివర్ణించింది. కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ మను సింఘ్వీ ఈ మేరకు ట్వీట్ చేశారు. మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం కొత్తగా రిజర్వేషన్లు ఎలా కల్పిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల ఎనిమిదిన్నర నెలల తరువాత ఈ నిర్ణయం తీసుకుందంటే అది ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న నిర్ణయంగా భావించాల్సి ఉంటుందన్నారు.

అగ్ర వర్ణ పేదల రిజర్వేషన్లకు ఆప్ మద్దతు



మరో వైపు అగ్ర వర్ణాల్లోని పేదల కోటాకు ఆప్ మద్దతు ప్రకటించింది. అన్ని పార్టీల మద్దతు కూడగట్టి ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. అగ్ర వర్ణాల్లోని పేదలకు రిజర్వేషన్లు ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఆప్ నేత సంజయ్ సింగ్ అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలులో కేంద్ర ప్రభుత్వానికి తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. అన్ని రాజకీయ పార్టీల మద్దతు కూడగట్టి ఈ బిల్లును ఆమోదించాలని, లేకపోతే కోర్టు అడ్డుకుంటుందని అన్నారు. 50 శాతం రిజర్వేషన్లు మించితే కోర్టు తీర్పు ఆటంకమవుతుందన్నారు. అదే జరిగితే కేంద్రం నిర్ణయం ఎన్నికల స్టంట్ అవుతుందని, అగ్ర వర్ణాల్లో పేదలను మోసం చేసినట్టు అవుతుందని చెప్పారు. తద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళతాయన్నారు.

కేంద్రం నిర్ణయం తప్పు: ప్రకాశ్ అంబేద్కర్




అగ్ర వర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ తప్పు పట్టారు. గతంలో ఇలాంటి నిర్ణయం తీసుకున్నా చెల్లుబాటు కాలేదని చెప్పారు. రాజ్యాంగ సంస్థలను దెబ్బ తీసే చర్యల్లో భాగంగానే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వ్యాఖ్యానించారు.



అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కేంద్రం చేసిన ప్రకటనపై కాంగ్రెస్ సీనియర్ నేత, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి హరీష్ రావత్ స్పందించారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఇలాంటి ఆర్భాటమైన ప్రకట నలు చేస్తున్నారని అన్నారు. చాలా కాలం నాన్చి ఇప్పుడు ఆర్భాటంగా ప్రకటన చేశారని, ఐదేళ్లుగా బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేద ని అన్నారు. అబద్ధాలతోనే ఇన్నేళ్లూ కాలం గడిపిన బీజేపీకి ప్రజలు చరమ గీతం పాడతారని, ఈ ప్రభుత్వాన్ని ఎవరూ కాపాడలేరని ఆయన అన్నారు. కాగా, ఆర్థికంగా వెనుకబడిన అగ్ర కులాల వారికి 10 శాతం రిజర్వేషన్‌కు కేంద్ర కేబినెట్ సోమవారం ఆమోదం తెలిపింది. వార్షిక ఆదాయం రూ. 8 లక్షల లోపు ఉన్న అగ్ర వర్ణాల వారికి ఉద్యోగాల్లో ఈ కోటా వర్తిస్తుంది. ఎన్నికల సంవత్సరం కావడం, సార్వత్రిక ఎన్నికలు తరుముకువస్తున్న తరుణంలో మోడీ సర్కార్ చేసిన ప్రకటన ప్రతిపక్షాలను ఓ కుదుపు కుదిపింది.

ఇది పచ్చి అబద్ధం: మోడీపై యశ్వంత్ ఫైర్



అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలపడంపై ఆర్థిక, విదేశాంగ శాఖ మాజీ మంత్రి యశ్వంత్ సిన్హా ఘాటుగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన పచ్చి 'అబద్ధం' తప్ప మరోటి కాదని అన్నారు. కేంద్రం నిర్ణయం లీగల్ పరమైన చిక్కులకు తావిస్తుందని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి సమయం కూడా లేదని అన్నారు. ఈ విషయాలన్నీ తెలిసే ప్రభుత్వం ఈ ప్రకటన చేసిందన్నారు.



దీనిని బట్టే ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థమవుతుందని ఓ ట్వీట్‌లో ఆయన ఎద్దేవా చేశారు.

ఇది మోడీ ఇచ్చే చివరి లాలీపాప్ : హార్దిక్ పటేల్



ఆర్థికంగా వెనుకబడిన అగ్ర కులాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలనే కేంద్ర కేబినేట్ నిర్ణయాన్ని పాటిదార్ ఉద్యమ నేత హార్దిక్ పటేల్ తప్పు పట్టారు. ఓ జాతీయ చానెల్‌తో మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, అందుకే తన అమ్ములపొదిలోని చివర అస్త్రాన్ని ఈ రకంగా వదిలారని అన్నారు. ఈ రిజ ర్వేషన్ లాలీపాప్ ప్రజలకు అందిస్తే అది పెద్ద పొరబాటు అవుతుందని, సరిగ్గా అమలు చేయకపోయినా ప్రజలు తిరగబడతారని వ్యాఖ్యానించారు. మోడీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇక వెనకబడిన అగ్ర కులాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సోమవారం కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసిన విషయం తెలిసిందే.

ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో తీసుకున్న ఈ నిర్ణయానికి అనుగుణంగా అగ్ర వర్ణాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి విద్య, ఉద్యోగాల్లో పది శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మోడీ సర్కార్ రాజ్యాంగ సవరణను చేపట్టనున్నది. అగ్ర వర్ణాల పేదలకు పది శాతం రిజర్వేషన్ కల్పించేలా మంగళవారం ప్రభుత్వం రాజ్యాంగంలోని ఆర్టికల్ 16, 17లకు సవరణను ప్రతిపాదించనున్నది.

కీలక నిర్ణయం తీసుకున్న మోడీకి నమస్కరిస్తున్నా: జీవీఎల్

• అగ్ర వర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రం నిర్ణయం
• ఇది చారిత్రక నిర్ణయం అన్న జీవీఎల్
• సబ్ కా సాథ్ నినాదాన్ని సాకారం చేశారని ప్రశంస



న్యూఢిల్లీ : అగ్ర వర్ణాల పేదలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు మంగళవారం పార్లమెంట్ ముందుకు రానున్నది. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ట్విట్టర్ ద్వారా సంతోషాన్ని వ్యక్తం చేశారు. 'చారిత్రక నిర్ణయం తీసుకున్న ప్రధాని మోడీకి వందనం చేస్తున్నా. ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా మోడీ నిబద్ధత ప్రదర్శించారు. సబ్ కా సాథ్ నినాదాన్ని సాకారం చేశారు' అని ట్వీట్ చేశారు.

మాతో పొత్తు పెట్టుకుంటే ఓకే... లేకపోతే కనుమరుగైపోతారు

• అమిత్ షా వార్నింగ్ • శివసేనతో పొత్తు గురించి బీజేపీ కార్యకర్తలు గందరగోళానికి గురి కావద్దన్న అమిత్ షా • పొత్తు పెట్టుకోకపోతే చిత్తుగా ఓడిద్దామని పిలుపు • ఎవరి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్ధమన్న శివసేన

ముంబయి : తమ మిత్రపక్షమైన శివసేనకు భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా హెచ్చరికలు జారీ చేశారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమతో పొత్తు పెట్టుకునే పార్టీలను తాము గెలిపించుకుంటామని, పొత్తు పెట్టుకోని పక్షంలో ఆ పార్టీలు కనుమరుగైపోతాయని అన్నారు. మహారాష్ట్రలోని లాతూరులో ఉస్మానాబాద్, హింగోలి, నాందేడ్, లాతూరు జిల్లాల పార్టీ శ్రేణులతో అమిత్ షా, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్నవిస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ 48 స్థానాలకు 40 స్థానాలను కైవసం చేసుకోవాలని, దీని కోసం బీజేపీ కార్యకర్తలంతా కష్టపడాలని కోరారు. అనంతరం అమిత్ షా మాట్లాడుతూ, శివసేనతో పొత్తు విషయంలో బీజేపీ శ్రేణులు గందరగోళానికి గురి కావద్దని సూచించారు. వాళ్లు మనతో పొత్తు పెట్టుకుంటే వారి విజయానికి మనం హామీ ఇస్తామని, లేని పక్షంలో వారిని చిత్తుగా ఓడిద్దామని పిలుపు ఇచ్చారు. ఈ దిశగా ప్రతి బూత్ స్థాయిలో కార్యాచరణ మొదలుపెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికల్లో గెలిస్తే రానున్న 50 ఏళ్ల పాటు బీజేపీదే అధికారమని తెలిపారు. 2014 ఎన్నికల్లో యూపీలో 73 లోక్ సభ స్థానాలను గెలుచుకున్నామని, ఇప్పుడు ఎస్పీ, బీఎస్పీలు చేతులు కలిపినా మనం 74 స్థానాలను గెలుచుకోబోతున్నామని



ధీమా వ్యక్తం చేశారు. మరో ఎపు, అమిత్ షా వ్యాఖ్యలపై శివసేన కూడా అదే స్థాయిలో స్పందించింది. ఎవరి సవాళ్లనైనా స్వీకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపింది. బీజేపీ నిజ స్వరూపాన్ని అమిత్ షా వ్యాఖ్యలు బట్టబయలు చేశాయని శివసేన అధినేత ఉద్ధవ్ థాకరేకు అత్యంత సన్నిహితుడైన నేత ఒకరు విమర్శించారు. హిందుత్వ, రామ మందిరం నిర్మాణం గురించి మొదటి నుంచి తాము మాట్లాడుతున్నామని, కానీ, మరెవరూ హిందుత్వ గురించి మాట్లాడకూడదని బీజేపీ కోరుకుంటున్నదని అన్నారు. హిందుత్వ విషయంలో బీజేపీతో కలసి తమ ప్రయాణం సరిగా ముందుకు సాగడం లేదని చెప్పారు. ఇటీవలి కాలంలో బీజేపీపై శివసేన విమర్శల దాడిని పెంచింది. రామ మందిరం నిర్మాణం విషయంలో కూడా బీజేపీపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చేందుకు యత్నిస్తోంది. ఈ నేపథ్యంలో, రానున్న ఎన్నికల్లో బీజేపీతో శివసేన పొత్తు పెట్టుకోకపోవచ్చనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో రెండు పార్టీల మధ్య బంధం మరింత చెడే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు.

పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన బీజేపీ ఎమ్మెల్యే



బెంగళూరు : కర్నాటకలోని హోసదుర్గ నియోజకవర్గ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ నేత గూలిహట్టి శేఖర్, తన ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడం తీవ్ర కలకలం రేపింది. తన అనుచరులను పోలీసులు అక్ర మంగా కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించిన ఆయన హోసదుర్గ పోలీసు స్టేషన్ వద్దకు తన మద్దతుదారులతో వచ్చి నిరసన తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కేసుల్లో తనవారిని ఇరికించి, ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించిన ఆయన ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోబోయారు. ఆయనను బలవంతంగా అడ్డుకున్న పోలీసులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

నితిన్ గడ్కరీ ప్రధాని అయ్యే అవకాశం ఉంది



ముంబయి : రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీకీ స్పష్టమైన మెజారిటీ రాబోదని శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ అన్నారు. హంగ్ లోక్ సభ ఏర్పడాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా కోరుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. శివసేన పత్రిక సామ్నాకు రాసిన సంపాదకీయంలో ఈ మేరకు సంజయ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రాభవం నానాటికీ తగ్గుతోందని, ఇదే సమయంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ రోజురోజుకూ బలపడుతున్నారని ఆయన తెలిపారు. లోక్ సభ ఎన్నికల్లో అస్పష్టమైన ప్రజా తీర్పు వెలువడబోతోందని, దీనికి కారణం మోడీనే అని సంజయ్ అన్నారు. 2014 ఎన్నికల్లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీని ప్రజలు కట్టబెట్టారని, అందివచ్చిన మంచి అవకాశాన్ని మోడీ వృథా చేసుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను ఓడించాలనే భావనతో ఆనాడు మోడీకి ప్రజలు మద్దతు పలికారని, కానీ, ఇప్పుడు పరిస్థితి మొత్తం మారిపోయిందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఎదురుగాలి వీస్తుందనే ఆందోళనలో ఆ పార్టీ సీనియర్ నేతలు ఉన్నారని, ఇటీవల నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని చెప్పారు. ప్రత్యామ్నాయ నేతగా గడ్కరీని అంగీకరించేందుకు ఆరెస్సెస్, ఇతర బీజేపీ నేతలు సిద్ధంగా ఉన్నారని సంజయ్ తెలిపారు. గడ్కరీ రెండోసారి బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కాకుండా రాజకీయ కుట్ర జరిగిందని వ్యాఖ్యానించారు. 2019 లోక్ సభ ఎన్నికల్లో హంగ్ ఏర్పడాలని గడ్కరీ వేచి చూస్తున్నారని, ఒకవేళ హంగ్ ఏర్పడితే అత్యున్నత పదవిని (ప్రధాని) ఆయన చేపట్టే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

అఖిలేష్‌కు బెహన్ బాసట

లక్నో : మైనింగ్ స్కామ్‌లో ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ను సీబీఐ ప్రశ్నించనుందనే వార్తల నేపథ్యంలో బీఎస్పీ చీఫ్ మాయావతి సోమవారం అఖిలేష్‌కు బాసటగా నిలిచారు. దాడుల పేరుతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టే బీజేపీ వ్యూహాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని మాయావతి పేర్కొన్నారు. కేంద్రం వేధింపులను ధైర్యంగా ఎదుర్కొని, కుట్రలను నీరు గార్చాలని అఖిలేష్‌తో భేటీ సందర్భంగా మాయావతి స్పష్టం చేశారని బీఎస్పీ ఓ ప్రకటనలో పేర్కొంది. 2012-13లో మైనింగ్ గనుల కేటాయింపు ప్రక్రియలో ప్రభుత్వం రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించిన అధికారిపై ఎఫ్ఐఆర్ నమోదైతే దానికి అప్పటి సీఎం అఖిలేష్ యాదవ్ బాధ్యుడు ఎలా అవుతారని సోమవారం ఎస్పీ, బీఎస్పీ నేతల సంయుక్త సమావేశంలో బీఎస్పీ ఎంపీ సతీష్ మిశ్రా ప్రశ్నించారు. ఎన్డీఏ కూటమి నుంచి భాగస్వామ్య పక్షాలు వైదొలగుతుంటే వారు కొత్తగా సీబీఐతో దోస్తీకి దిగారని ఎద్దేవా చేశారు. కాగా, అఖిలేష్‌పై సీబీఐని ప్రయోగించడం పట్ల మోడీ సర్కార్‌పై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న నియంత సర్కార్‌ను సాగనంపాల్సిన తరుణం ఆసన్నమైందని మోడీ సర్కార్‌పై నిప్పులు చెరిగారు.

'అఖిలేష్‌పై సీబీఐ దాడులు సమంజసమా?'

ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌కు సంబంధించిన అక్రమ మైనింగ్ కేసులో శనివారం యూపీ, ఢిల్లీ, తెలంగాణలోని 14 ప్రాంతాల్లో సీబీఐ దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. 2012 నుంచి 2017 మధ్య సమాజ్‌వాది పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అఖిలేష్ యాదవ్, మాజీ మంత్రి గాయత్రీ ప్రసాద్ ప్రజాపతి గనుల శాఖను నిర్వహించారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న అప్పటి ఐఏఎస్ అధికారి చంద్రకళ ఇంటిపై కూడా సీబీఐ దాడులు జరిగాయి. 2016లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను పురస్కరించుకొని ఈ దాడులు జరిపినట్లు తెలుస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కలసికట్టుగా పోటీ చేస్తామని ఎస్పీ, బీఎస్పీ నాయకులు అఖిలేష్ యాదవ్, మాయావతి సంయుక్త ప్రకటన చేసిన రోజే ఈ దాడులు చోటు చేసుకోవడం గమనార్హం. ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరిగిన మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నట్లయితే సీబీఐ దాడులను ఎదుర్కోవాల్సి వస్తుందని బీజేపీ అధిష్ఠానం హెచ్చరించడం వల్లే ఆ పార్టీతో మాయావతి పొత్తు పెట్టుకోలేదనే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. 1963లో సీబీఐని ఏర్పాటు చేసిన నాటి నుంచి అది పాలక పక్షం తొత్తుగానే దుర్వినియోగం అవుతోంది. సీబీఐ దుర్వినియోగం కాకుండా ఉండాలనే ఉద్దేశంతో 1997లో దానిని కేంద్ర ఇంటలిజెన్స్ కమిషన్ పరిధిలోకి తీసుకువస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.



అందుకే సీబీఐ యజమాని మాటలు పలికే పంజరంలో రామచిలక అని 2013లో సుప్రీం కోర్టే స్వయంగా వ్యాఖ్యానించింది. 2018లో సీబీఐలో చోటు చేసుకున్న అంతర్గత పరిణామాలే పాలక పక్ష రాజకీయ జోక్యానికి అద్దం పడుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీకి సన్నిహితుడైన సీబీఐ ప్రత్యేక డైరెక్టర్ రాకేష్ అస్థానపై అవినీతి ఆరోపణలు రావడంతో ఆయన కార్యాలయంపై స్వయంగా అప్పటి సీబీఐ డైరెక్టర్ రంజిత్ సిన్హా ఆధ్వర్యాన దాడులు జరిపారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి అర్ధరాత్రి రంజిత్ సిన్హా కార్యాలయాన్ని సీల్ చేయించి ఆయనను బలవంతపు సెలవుపై పంపించింది. ఈ పరిణామాలన్నీ కేంద్రం చేతిలో సీబీఐ కీలుబొమ్మనే విషయాన్నే రుజువు చేస్తున్నాయి.

రక్షణ మంత్రిపై సభా హక్కుల తీర్మానం



న్యూఢిల్లీ : హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు ఇచ్చిన కాంట్రాక్టులపై సభను తప్పుదోవ పట్టించారని ఆరోపిస్తూ రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌పై కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ హక్కుల తీర్మానం ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీ, రక్షణ శాఖ మంత్రి మధ్య ట్విటర్లో మాటల యుద్ధం చోటు చేసుకున్న నేపథ్యంలోనే ఎంపీ హక్కుల తీర్మానం ప్రవేశపెట్టడం గమనార్హం. మరో వైపు ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ ఎంపీలకు ఇరు పార్టీలూ విప్‌లు జారీ చేశాయి. ఎంపీలంతా తప్పనిసరిగా సభకు హాజరు కావాలని ఆదేశించాయి. వివాదాస్పద రాఫెల్ ఒప్పందంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కాంగ్రెస్ ఆరోపిస్తూ, దీనిపై జేపీసీ వేయాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే.

మళ్లీ నోరుజారిన గవర్నర్



న్యూఢిల్లీ : జమ్ము కాశ్మీర్‌లో హింస తగ్గుముఖం పట్టిందని ఆ రాష్ట్ర గవర్నర్ సత్యపాల్ మాలిక్ అన్నారు. కాశ్మీర్‌లో రాళ్ల దాడులు, ఉగ్రవాద సంస్థల్లో నియామకాలను నిరోధించామని చెప్పుకొచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లో శాంతి భద్రతలకు ప్రాధాన్యం కల్పిస్తామని, పాట్నాలో ఒక రోజు జరిగే హత్యలు కాశ్మీర్‌లో వారం రోజుల్లో జరిగే మరణాలతో సమానమని గవర్నర్ వ్యాఖ్యానించారు. కాశ్మీర్‌లో శాంతి భద్రతల పరిస్థితిని వివరించేందుకు పాట్నాతో పోలిక తెస్తూ గవర్నర్ చేసిన వ్యాఖ్యల పట్ల బీహార్ నేతలు మండిపడుతున్నారు. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ రద్దు చేసిన సందర్భంలోనూ గవర్నర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. తాను బదలీ ముప్పును ఎదుర్కొంటున్నానని బహిరంగంగా వెల్లడిం చారు. ఢిల్లీ ఆదేశాలను పాటిస్తే తాను సజద్ లోనేను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని, అలా చేసి తాను చరిత్రహీనుడిగా మిగిలిపోదలచుకోలేదని వ్యాఖ్యానించారు. నిజాయతీలేని వ్యక్తిగా తాను ఉండదలచుకోలేదని, ఫలి తంగా ఎదురయ్యే పరిణామాలను ఎదుర్కొంటానని చెప్పుకొచ్చారు. కాగా, గత నాలుగు నెలలుగా జమ్మూ కాశ్మీర్‌లో హింసాత్మక ఘటనలు తగ్గుముఖం పట్టాయని కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల పేర్కొన్న సంగతి తెలిసిందే.

తమిళనాడు మంత్రికి మూడేళ్ల జైలు శిక్ష




చెన్నై : తమిళనాడు మంత్రి బాలకృష్ణారెడ్డికి మూడు సంవత్సరాల జైలు శిక్ష పడింది. 1998 లో హోసూర్‌లో బస్సుపై రాళ్ల దాడికి పాల్పడిన కేసులో ఆయనకు శిక్ష విధిస్తూ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం తీర్పు వెలువరించింది. ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లేలా వ్యవహరించినందుకు గాను ఆయన శిక్ష విధిస్తూ కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. ఈ కేసులో 108 మంది నిందితులు ఉండగా, వారిలో 16మందిని కోర్టు దోషులుగా తెల్చింది. ఈ తీర్పుతో బాలకృష్ణారెడ్డి ఎమ్మెల్యే, మంత్రి పదవులను కోల్పోనున్నారు. కాగా, ప్రత్యేక కోర్టు తీర్పుపై బాలకృష్ణారెడ్డి మంగళవారం మద్రాసు హైకోర్టును ఆశ్రయించనున్నట్టుగా సమాచారం. కాగా, తమిళనాడు క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలకృష్ణారెడ్డి హోసూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బాలకృష్ణారెడ్డి తన పదవికి రాజీనామా చేశానని రాజ్‌భవన్ నుంచి ప్రకటన వెలువడింది.

'మళ్లీ పోటీ చేయబోను... నాకు లోక్ సభ టిక్కెట్ వద్దు'



ముంబయి : 2019 లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ఉద్దేశం తనకు లేదని, తనకు టిక్కెట్ కేటాయించవద్దని లెజండరీ యాక్టర్ సునీల్ దత్ కుమార్తె, మాజీ ఎంపీ ప్రియాదత్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి లేఖను రాశారు. ముంబయి కాంగ్రెస్ యూనిట్‌లో కొనసాగుతున్న విభేదాలను ఆమె తన లేఖలో ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీలో రోగ నిరోధక శక్తి తగ్గిందని ఆరోపించిన ఆమె, ఆ శక్తిని పెంచేందుకు ఎటువంటి చర్యలనూ తీసుకోవడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఓ మంచి నేత అని, ఆయన ఆధ్వర్యంలో పార్టీ సరైన దిశలోనే సాగుతుందని భావిస్తున్నానని ఆమె తన లేఖలో పేర్కొన్నారు.

మలేసియా రాజుపదవీ త్యాగం



కౌలాలంపూర్ : మలేషియా రాజు సుల్తాన్ ముహమ్మద్ ఆదివారం పదవీత్యాగం చేశారు. బ్రిటన్ నుంచి 1957లో స్వాతంత్ర్యం పొందిన తరువాత ప్రస్తుత సుల్తాన్ 15వ రాజు. 49 ఏళ్ల రాజు 25 ఏళ్ల మాజీ మిస్ మాస్కో ఒక్సానా వోవోదినాను పెళ్లాడినట్టు ఇటీవల వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో ఆయన పదవీ త్యాగం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, పదవి నుంచి రాజు ఎందుకు తప్పుకున్నదీ రాజప్రాసాదం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి వివరణా లేదు. 15వ రాజుగా ముహమ్మద్ తన పదవికి రాజీనామా సమర్పించారని, ఆరో తేదీ నుంచే ఇది అమలులోకి వచ్చిందని నేషనల్ ప్యాలెస్ ప్రకటించింది. 2016 డిసెంబర్‌లో ముహమ్మద్ సింహాసనాన్ని అధిష్ఠించారు. కాగా, వైద్య చికిత్స నిమిత్తం నవంబర్ నుంచి ఆయన సెలవులో ఉన్నారు. కాగా, మాజీ అందాల సుందరి ఒక్సానాను రాజు పెళ్లాడినట్టు వస్తున్న వార్తలపై రాజ ప్రతినిధుల నుంచి ఇప్పటి వరకు ఎటువంటి వివరణా లేదు.

లోక్ సభలో టీడీపీ సభ్యుడు శివప్రసాద్‌పై సస్పెన్షన్ వేటు

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు ప్రత్యేక హోదాకు బదులుగా ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించారని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ లోక్ సభలో సోమవారం చెప్పిన సంగతి తెలిసిందే. తెలంగాణ తరహాలోనే ఏపీ ప్రజలు సైతం టీడీపీకి ఎన్నికల్లో బుద్ధి చెబుతారని దుయ్యబట్టారు. ప్రత్యేక హోదా పేరుతో టీడీపీ సభ్యులు డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కేంద్ర మంత్రి గోయల్ విమర్శలను నిరసిస్తూ టీడీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. వారికి కావేరీ నదీ జలాల వివాదంపై ఆందోళన చేస్తున్న అన్నా డీఎంకే సభ్యులు తోడయ్యారు. టీడీపీ సభ్యుడు శివప్రసాద్, మరి ముగ్గురు అన్నా డీఎంకే సభ్యులు వెల్‌లోకి దూసుకువెళ్లి ఆందోళన చేశారు. దీంతో స్పీకర్ సుమిత్రా మహాజన్ శివప్రసాద్‌తో పాటు ముగ్గురు అన్నా డీఎంకే సభ్యులను సస్పెండ్ చేశారు.

యూపీ సీఎం యోగి ఆదేశాలు

ఆవుల వెంట పరుగులు పెట్టిన కలెక్టర్, ఎస్పీ

లక్నో : రోడ్లపై తిరుగుతున్న వీధి ఆవులను పట్టుకుని, వాటికి రక్షణ కల్పించాలని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇచ్చిన ఆదేశాలతో వాటిని పట్టుకునేందుకు పోలీసులు నానా తంటాలు పడుతున్నారు. అమేథిలో ఏకంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ కూడా వాటి కోసం పరుగులు తీస్తూ కనిపించారు. ఈ నెల 10 లోగా వీధి ఆవులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఇటీవల యోగి ఆదేశించారు. దీంతో, వివిధ విభాగాల అధికారులు ఆవులను పట్టుకునే పనిలో బిజీ అయిపోయారు. పట్టుకున్న ఆవులను వాహనాలలో ఎక్కించుకుని, సురక్షిత స్థావరాలకు తరలిస్తున్నారు. దీంతో పాటు, వట్టిపోయిన ఆవులను వీధుల్లోకి వదిలేస్తున్న యజమానులకు నోటీసులు ఇస్తున్నారు.

న్యూఢిల్లీ : ఐసీసీ వన్డే వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో ఆడడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నానని టీమిండియా వెటరన్ ఆటగాడు యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు. గొప్పగా ఆడే సమయంలోనే ఆటకు గుడ్‌బై చెప్పాలనుకుంటున్నట్లు తెలిపాడు. ఇందు కోసం తీవ్రంగా కృషి చేస్తున్నానన్నాడు. మళ్లీ తాను సత్తా చాటుకుని జట్టులోకి వస్తానని, అదే సమయంలో వరల్డ్ కప్ టోర్నీ కూడా ఆడతాననే ఆశ ఉందని చెప్పాడు. 'క్రికెట్ నాకన్నీ ఇచ్చింది. ఆటకు వీడ్కోలు పలికేటప్పుడు అత్యుత్తమంగా ఉండాలని కోరుకుంటున్నా. బాధతో వెళ్లిపోరాదు. ప్రస్తుతం రంజీ ట్రోఫీ ఆడుతున్నా. రంజీ ట్రోఫీ తరువాత జాతీయ టీ20 టోర్నీ, ఐపీఎల్ ఉన్నాయి. మంచి జరుగుతుందని ఆశిస్తున్నా. నేను సత్తా చాటడానికి ఈ టోర్నీలు ఉపయోగపడతాయనే భావిస్తున్నా' అని బెంగాల్‌తో రంజీ మ్యాచ్ సందర్భంగా యువీ పేర్కొన్నాడు. మరోక వైపు

అప్పుడే గుడ్‌బై చెబుతా: యువరాజ్



ఆస్ట్రేలియాలో అదరగొడుతున్న టీమిండియాపై యువీ ప్రశంసలు కురిపించాడు. 'టీమిండియా బ్యాటింగ్ గతంలో కన్నా మెరుగ్గా ఉంది. ఆటగాళ్లంతా బాగా కష్టపడుతున్నారు. ముఖ్యంగా పుజారా, కోహ్లి, బుమ్రా రాణిస్తున్నారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో దిగువన వచ్చి రిషబ్ పంత్ పరుగులు చేయడం బాగుంది. దాంతోనే ఆసీస్‌ను వారి గడ్డపై ఓడించ గలుగుతున్నాం. గత ఏడాది రిషబ్ టీమిండియాకు ఎంపికయ్యాడు. అతడు ఎక్కువ షాట్లు ఆడతాడని, నిర్లక్ష్యంగా బాదేస్తాడని, ఆలోచించలేదని అన్నారు. ఐపీఎల్‌లో రాణించి టీమిండియాకు ఎంపికైన ఏడాదిలోనే విదేశాల్లో రెండు శతకాలు బాదేశాడు' అని యువీ అన్నాడు.

చరిత్ర సృష్టించిన కోహ్లి సేన



సిడ్నీ : భారత క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర అధ్యాయాన్ని లిఖించింది. తన టెస్టు క్రికెట్ చరిత్రలో తొలిసారి ఆస్ట్రేలియాలో సిరీస్ గెలిచిన టీమిండియా కొత్త చరిత్ర సృష్టించింది. విరాట్ కోహ్లి నేతృత్వంలోని భారత జట్టు ఈ ఘనత సాధించింది. నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో గవాస్కర్ – బోర్డర్ సిరీస్‌ను భారత్ 2–1తో సొంతం చేసుకుంది. ఫలితంగా 72 ఏళ్ల చిరకాల స్వప్నాన్ని, గతంలో దిగ్గజాలకు కూడా సాధ్యం కాని ఘనతను కోహ్లి సేన సాకారం చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించే అవకాశం ఉన్నప్పటికీ వర్షం పదే పదే కురవడంతో పూర్తి ఆట సాధ్యం కాలేదు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 622/7 స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా, ఆసీస్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 300 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలోనే ఆసీస్ ఫాలో ఆన్ ఆడాల్సి వచ్చింది. కాగా, ఆదివారం నాలుగవ రోజు ఆటలో ఆసీస్ వికెట్ కోల్పోకుండా ఆరు పరుగుల వద్ద ఉన్న సమయంలో వర్షం పడింది. చివరి రోజు ఆటకు సైతం వరుణుడు అడ్డు పడడంతో ఒక్క బంతి కూడా పడలేదు. దాంతో మ్యాచ్ ఫలితం తేలకుండానే ముగిసింది. భారీ శతకం సాధించిన పుజారా (193) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు. అడిలైడ్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో 31 పరుగుల తేడాతో టీమిండియా విజయం సాధించగా, పెర్త్‌లో జరిగిన రెండో టెస్టులో ఆసీస్ 146 పరుగుల తేడాతో గెలుపు అందుకుంది. ఆపై మెల్‌బోర్న్ టెస్ట్‌లో 137 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించి ఆధిక్యంలో నిలచింది. ఈ సిరీస్‌లో చతేశ్వర్ పుజారా 521 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, బౌలింగ్ విభాగంలో జస్‌ప్రీత్ బుమ్రా (21 వికెట్లు) అగ్ర స్థానంలో నిలిచాడు. ఇక మహ్మద్ షమీ 16 వికెట్లు, ఇషాంత్ శర్మ 11 వికెట్లు తీశారు.

ఇంతకన్నా గర్వపడాల్సిన సమయం మరొకటి రాదు: విరాట్ కోహ్లి

తొలిసారిగా టెస్ట్ సిరీస్ గెలుచుకున్న భారత జట్టులోని ప్రతి ఆటగాడు గర్వపడాల్సిన సమయం వచ్చిందని కెప్టెన్ విరాట్ కోహ్లి వ్యాఖ్యానించాడు. సోమవారం ఉదయం నాలుగో టెస్ట్‌ను డ్రాగా ప్రకటించిన తరువాత, ప్రజెంటేషన్ కార్యక్రమంలో కోహ్లి మాట్లాడాడు. 'ముందుగా నేను చెప్పాల్సిందేమంటే, ఇంత కన్నా గర్వించే క్షణం మరొకటి ఉండదు. నాలుగు సంవత్సరాల క్రితం ఆస్ట్రేలియాలోనే కెప్టెన్‌గా బాధ్యతలు తీసుకున్నాను. నాలుగు సంవత్సరాల తరువాత ఇక్కడ సిరీస్ గెలుస్తామని ఆ సమయంలో నాకు తెలియదు. ఇది నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నా. మా కుర్రాళ్లంతా ఈ సిరీస్ కోసం ఎంతో శ్రమించారు. 2011లో మేము ప్రపంచ కప్ గెలిచినప్పుడు, ఆటగాళ్లలో అందరి కన్నా చిన్నవాడిని నేను. ఆ సమయంలో మిగతా ఆటగాళ్లంతా ఎంతో భావోద్వేగంతో ఉన్న వేళ నాకు ఏమీ అనిపించలేదు. నేను ఆస్ట్రేలియాలో మూడు సార్లు పర్యటించాను. ఇప్పుడు సిరీస్ గెలిచిన వేళ, ఏదో తెలియని భావోద్వేగం కలుగుతోంది. ఇది జీవితాంతం గుర్తుండిపోయే అనుభూతి. బ్యాటింగ్, బౌలింగ్‌లో నిలకడగా రాణించడంతోనే కల సాకారమైంది. ముఖ్యంగా చెప్పాల్సింది మయాంక్ అగర్వాల్ గురించి, బాక్సింగ్ డే నాడు నిజమైన చాంపియన్‌గా నిలిచాడు. అద్భుతంగా బ్యాటింగ్ చేసి, మూడో టెస్టులో విజయానికి కారకుడయ్యాడు. బౌలర్ల శ్రమ కూడా ఫలించింది. మొత్తం మీద ఇది మేము సెలబ్రేషన్స్ చేసుకునే సమయం' అని వ్యాఖ్యానించాడు. తదుపరి వన్డే, టీ–20 సిరీస్‌ల కోసం తమ జట్టు ఎదురు చూస్తోందని కోహ్లి చెప్పాడు. అంతకుముందు ఆసీస్ కెప్టెన్ టిమ్ పైనీ మాట్లాడుతూ, భారత జట్టుకు శుభాకాంక్షలు తెలిపాడు. సిరీస్ కోల్పోవడం నిరాశ కలిగిస్తోందని, అయితే, తమ కన్నా అన్ని విభాగాల్లో బలమైన భారత జట్టు ఇన్నాళ్లూ చేయలేకపోయిన పనిని చేసి చూపిందని అన్నాడు. మెల్‌బోర్న్, సిడ్నీ టెస్టుల్లో తాము అనుకున్నంతగా రాణించలేదని, ఆసీస్ బౌలర్లు కొన్ని మార్లు విఫలమయ్యారని, ఆటగాళ్లు సరైన సమయంలో తమ బ్యాటుకు పని చెప్పలేదని అన్నాడు. వన్డే సిరీస్‌కు తమ జట్టు మారుతుందని, భారత్‌కు గట్టి పోటీ ఇస్తామని చెప్పాడు.

విరాట్ కోహ్లి మరో ఘనత

ఆస్ట్రేలియాతో వారి దేశంలో జరిగిన టెస్టు సిరీస్‌ను కైవసం చేసుకోవడంతో భారత్ తరఫున ఆ ఘనత సాధించిన తొలి కెప్టెన్‌గా రికార్డు సృష్టించిన విరాట్ కోహ్లి మరో రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. ఆస్ట్రేలియాలో టెస్టు సిరీస్ గెలిచిన తొలి ఆసియా కెప్టెన్‌గా కూడా కోహ్లి రికార్డు నెలకొల్పాడు. ఆస్ట్రేలియాలో సిరీస్ సాధించిన విదేశీ జట్ల జాబితాలో ఇప్పటి వరకు ఏ ఒక్క ఆసియా జట్టూ లేదు. అంతకుముందు ఇంగ్లండ్, వెస్టిండీస్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా మాత్రమే ఆసీస్‌ను వారి గడ్డపై ఓడించి సిరీస్ సాధించిన జట్లు. ఇందులో ఇంగ్లండ్ 13 సార్లు సిరీస్ సాధించగా, విండీస్ నాలుగు సందర్భాల్లో సిరీస్‌లు సాధించింది. ఇక దక్షిణాఫ్రికా మూడు సార్లు, న్యూజిలాండ్ ఒకసారి ఆసీస్‌ను వారి దేశంలో సిరీస్ సాధించిన జట్లు.



పుజారా డ్యాన్స్ : ఆసీస్ గడ్డపై టీమిండియా టెస్టు సిరీస్ విజయాన్ని సాధించి కొత్త చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆఖరి టెస్ట్ మ్యాచ్ డ్రాగా ముగియడంతో భారత్ 2–1తో గవాస్కర్– బోర్డర్ ట్రోఫీని అందుకున్నది. చివరి టెస్ట్ మ్యాచ్‌కు పలు మార్లు వర్షం అంతరాయం కలిగించడంతో భారత్‌కు మరో విజయం దూరమైంది. అయినప్పటికీ సిరీస్‌ను సాధించడంతో విరాట్ సేన మంచి జోష్‌తో సంబరాలు చేసుకుంది. గ్రౌండ్‌లో డ్యాన్స్ చేస్తూ విజయాన్ని ఆస్వాదించింది టీమిండియా క్రికెట్ జట్టు. అయితే, ఈ సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించి మ్యాన్ ఆఫ్ ది సరీస్ అవార్డు గెలుచుకున్న చతేశ్వర్ పుజారా మాత్రం డ్యాన్స్ చేయడానికి ఇబ్బంది పడ్డాడు. అంతా డ్యాన్స్ చేస్తూ సందడి చేస్తుంటే పుజారా మాత్రం తన కాలును కదిలించకుండా కేవలం చప్పట్లతో సరిపెట్టబోయాడు. అయితే, వెనుక నుంచి మిగతా సభ్యులు పుజారాను ముందుకు తోయడంతో రిషభ్ పంత్‌తో కలసి డ్యాన్స్ చేయక తప్పలేదు. అలా పుజారా ఇబ్బంది పడుతూనే మిగతా సభ్యులతో భాగస్వామయ్యాడు. దీనికి సంబంధించిన వీడియోను క్రికెట్ ఆస్ట్రేలియా తన ట్వీటర్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. 'పుజారా బ్యాటింగ్ చేయగలడు కానీ డ్యాన్స్ చేయలేడు' అని క్యాప్షన్‌లో చమత్కరించింది.

- ఆసీస్ తో 2-1 తేడాతో సిరీస్ గెలిచిన భారత్
- వన్డే, టీ-20ల్లోనూ సత్తా చాటుతామని వెల్లడి
- టెస్ట్ సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియా
- ప్రజెంటేషన్ కార్యక్రమంలో మాట్లాడిన కోహ్లి
- డ్రాగా ముగిసిన నాలుగో టెస్ట్
- ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా పుజారా

భారత్ ఖాతాలో సిరీస్ : కోహ్లి సేన రికార్డ్

సిడ్నీలో జరిగిన నాలుగో టెస్ట్ డ్రాగా ముగిసింది. సోమవారం ఉదయం నుంచి వర్షం పడుతూ ఉండడంతో లంచ్ విరామం వరకు అంపైర్లు వేచి చూశారు. అప్పటికీ వర్షం పడుతూనే ఉండడంతో ఈ మ్యాచ్‌లో ఫలితం వచ్చే పరిస్థితి లేదన్న ఉద్దేశంతో ఇరు జట్ల కెప్టెన్లతో చర్చించిన అంపైర్లు మ్యాచ్‌ను డ్రాగా ముగిస్తున్నట్టు ప్రకటించారు. దీంతో టెస్ట్ సిరీస్ 2–1 తేడాతో భారత్ వశమైంది. అంతే కాదు, ఆస్ట్రేలియాలో తొలిసారిగా టెస్ట్ సిరీస్‌ను నెగ్గిన ఘనత కోహ్లి సేన పరమైంది. క్రికెట్ దిగ్గజాలుగా పేరు ఉన్న కపిల్ దేవ్, సునీల్ గవాస్కర్, మహమ్మద్ అజహరుద్దీన్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ, మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాళ్లు ఆసీస్‌లో పర్యటించినా, ఎన్నడూ సిరీస్ గెలవలేదన్న సంగతి తెలిసిందే. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అద్భుతంగా రాణించిన చతేశ్వర్ పుజారాకు లభించింది.

'మా బౌలర్లను మోకరిల్లేలా చేశాడు'



సిడ్నీ: టీమిండియా ఆటగాడు చతేశ్వర్ పుజారా అద్భుతమైన ఆట తీరుతో తమ బౌలర్లను మోకరిల్లేలా చేశాడని ఆసీస్ దిగ్గజ ఆటగాడు ఇయాన్ చాపెల్ పేర్కొన్నాడు. కోహ్లి కింగ్‌డమ్‌లో అసాధారణ బ్యాటింగ్‌తో పుజారా ఆకట్టుకున్నాడని చాపెల్ ప్రశంసించాడు. నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా 2–1తో సొంతం చేసుకుని ఆసీస్ గడ్డపై చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా చాపెల్ మాట్లాడుతూ, 'భారత క్రికెట్‌లో ఇప్పుడు విరాట్ కోహ్లి రాజు కావచ్చు. కానీ, ఆ రాజ్యంలో పుజారా కూడా ఎన్నో గౌరవాలకు అర్హుడని నిరూపించాడు. ఈ సిరీస్‌లో టీమిండియాకు ఎంతో మంచి జరిగింది. సిరీస్ చేజిక్కించుకోడమే కాదు... పుజారాలోని పట్టుదల, క్రమశిక్షణ, ఓపిక విలువ తెలిసింది' అని కొనియాడాడు. 'పుజారా అద్భుత బ్యాటింగ్ నుంచి మా జట్టు చాలా నేర్చుకుని ఉంటుంది. సుదీర్ఘ సమయం క్రీజులో నిలిచిన పుజారా భీకరమైన ఆస్ట్రేలియా బౌలర్లను సైతం అసహనంతో మోకాళ్లపై కూలబడేలా చేశాడు. ఆస్ట్రేలియాలో మూడు సెంచరీలు చేసిన అతడు సునీల్ గవాస్కర్ రికార్డును సమం చేశాడు. ఆసీస్ గడ్డపై ఏడు ఇన్నింగ్స్‌ల్లో మూడు సెంచరీలు సాధించి 521 పరుగులు చేయడం అంటే సాధారణ విషయం కాదు. పటిష్ఠమైన మా బౌలింగ్ లైనప్‌ను కకావికలం చేసి మరీ శతకాలపై శతకాలు సాధించాడు' అని చాపెల్ ప్రశంసలు కురిపించాడు.

అనుష్కతో కలసి కోహ్లి విక్టరీ వాక్



సిడ్నీ : ఆస్ట్రేలియాలో తొలిసారి చారిత్రక టెస్టు సిరీస్‌ను టీమిండియా సాధించిన తరుణంలో జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లి భార్య అనుష్క శర్మతో కలసి గ్రౌండ్‌లో సందడి చేశాడు. చివరి టెస్టు డ్రాగా ముగిసిన నేపథ్యంలో సిరీస్ భారత్ వశమైంది. ఈ సిరీస్ విజయాన్ని అనుష్కతో కలసి పంచుకున్నాడు కోహ్లి. సిడ్నీ గ్రౌండ్‌లో భార్య అనుష్కతో కలసి సెలబ్రేట్ చేసుకున్నాడు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. నాలుగు టెస్టుల సిరీస్‌లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు డ్రాగా ముగియడంతో గవాస్కర్ – బోర్డర్ ట్రోఫీని భారత్ 2–1తో సొంతం చేసుకుంది. ఫలితంగా 72 ఏళ్ల చిరకాల స్వప్నాన్ని, గతంలో దిగ్గజాలకు కూడా సాధ్యం కాని ఘనతను కోహ్లి సేన సాకారం చేసింది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించే అవకాశం ఉన్నప్పటికీ వర్షం పదే పదే కురవడంతో పూర్తి ఆట సాధ్యం కాలేదు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 622/7 స్కోర్ వద్ద డిక్లేర్ చేయగా, ఆసీస్ తన మొదటి ఇన్నింగ్స్‌లో 300 పరుగులకు ఆలౌటైంది. ఈ క్రమంలోనే ఆసీస్ ఫాలో ఆన్ ఆడాల్సి వచ్చింది. కాగా, ఆదివారం నాలుగవ రోజు ఆటలో ఆసీస్ వికెట్ కోల్పోకుండా ఆరు పరుగుల వద్ద ఉన్న సమయంలో వర్షం పడింది. చివరి రోజు ఆటకు సైతం వరుణుడు అడ్డు పడడంతో ఒక్క బంతి కూడా పడలేదు. దాంతో మ్యాచ్ ఫలితం తేలకుండానే ముగిసింది. భారీ శతకం సాధించిన పుజారా (193) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుతో పాటు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.

నటితో డేటింగ్ : పాండ్య జవాబు ఇదే



ముంబయి : టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య బాలీవుడ్ నటి ఈషా గుప్తాతో డేటింగ్‌లో ఉన్నాడని ఎప్పటి నుంచో వార్తలు వెలువడుతున్నాయి. ఈ విషయంపై తాజాగా పాండ్య జవాబు ఇచ్చాడు. బాలీవుడ్ దర్శక– నిర్మాత కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమానికి పాండ్య, కేఎల్ రాహుల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కరణ్.. పాండ్య లవ్ స్టోరీ గురించి ప్రశ్నించారు. దీనిపై పాండ్య తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. 'నేను ఈ మధ్యకాలంలో మూడు విషయాలను తెలుసుకున్నా. మొదటి విషయం ఏమిటంటే.. ఒక అమ్మాయిని చూడడం. రెండోది డేటింగ్. మూడోది రిలేషన్‌షిప్. ఈ మూడూ ఒకటేనేమో అనుకునేవాడిని. కానీ మొదటి రెండు విషయాల్లో కమిట్‌మెంట్ అవసరం లేదని, రిలేషన్‌షిప్‌లో కమిట్‌మెంట్ చాలా అవసరమని తెలుసుకున్నా' అంటూ మాట దాటేశాడు పాండ్య. గతంలో బాలీవుడ్ నటీమణులు ఎల్లీ అవ్రామ్, పరిణీతి చోప్రాతోనూ పాండ్య డేటింగ్ చేశాడని వార్తలు వెలువడ్డాయి. అయితే, ఈషా గుప్తా విషయంలో మాత్రం పాండ్య చాలా సీరియస్‌గా ఉన్నాడని, ఆమెను పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడని వార్తలు పుట్టుకొచ్చాయి. దీనిపై ఈషా సోషల్ మీడియా ద్వారా గతంలో స్పందిస్తూ, 'నేను ఒకరితో డేటింగ్‌లో ఉన్నప్పుడు అతడిని పెళ్లిచేసుకోవాలా? వద్దా? అనే విషయాన్ని నాకు వదిలేయండి. ఇప్పటికైతే నాకు ఎలాంటి పెళ్లి ఆలోచనలూ లేవు. నాకు సోషల్ మీడియా, మీడియా నుంచి ఎల్లప్పుడూ మద్దతు లభిస్తుంటుంది. కానీ నా ప్రైవసీకి భగ్నం కలిగించకండి' అని పేర్కొన్నది.

ప్రపంచ కప్ కంటే ఇదే గొప్ప విజయం

రవి శాస్త్రి కామెంట్

సిడ్నీ : ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 2–1 తేడాతో కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. దాదాపు 72 సంవత్సరాల తరువాత టీమ్ ఇండియా ఆస్ట్రేలియా గడ్డపై ఆస్ట్రేలియాను ఓడించి చరిత్ర సృష్టించింది. అయితే, ఈ మేరకు టీమ్ ఇండియా క్రికెటర్లపై ప్రశంసలు కురుస్తుంటే కోచ్ రవి శాస్త్రి చేసిన ఓ కామెంట్‌పై మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి. మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన అనంతరం కెప్టెన్ విరాట్ కోహ్లితో పాటు రవి శాస్త్రి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రి మాట్లాడుతూ, 'నేను ఈ విషయం గతంలోనే చెప్పాను. ఈ టీమ్ ఇండియా విజయాన్ని సాధించేందుకు ఏ శిఖరం నుంచి దూకేందుకైనా సిద్ధపడుతోంది. అది వాళ్లకి ఆటపై ఉన్న ప్రేమ. ఈ జట్టు ఎంత పటిష్ఠంగా



ఉందంటే గతంలో ఉన్న ఏ భారత క్రికెట్ జట్టుతో అయినా చూసి ఇదిగో మేము సరైన టెస్ట్ జట్టు అని గర్వంగా చెప్పవచ్చు. ఇందు కోసం దాదాపు 12 నెలల నుంచి ప్రతి ఆటగాడు కష్టపడుతున్నాడు. ఇప్పుడు నాకు ఎంతో సంతృప్తిగా ఉంది. ఇది 1983 ప్రపంచ కప్ కంటే, 1985 వరల్డ్ చాంపియన్‌షిప్ విజయం కంటే ఎంతో పెద్ద విజయం' అని అన్నారు. అయితే, ఇప్పుడు ఈ వ్యాఖ్యలపై విమర్శల వర్షం కురుస్తోంది. 'టీమ్ ఇండియా సాధించిన ఈ ఘనతకు కచ్చితంగా ప్రశంసలు పొందాలి. అది ఇతరులను కించపరుస్తూ కాదు' అని ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. టీమ్ ఇండియా ఆటగాళ్లు మైదానంలో కష్టపడితే రవి శాస్త్రి కేవలం డ్రెస్సింగ్ రూమ్‌లో కష్టపడ్డాడు అంటూ మరొకరు సెటైర్ వేశాడు. 'రవి శాస్త్రి పెద్ద తెలివతక్కువ వ్యక్తి. టీమ్ ఇండియా సాధించిన ఈ అద్భుతమైన ఘనతలో ఏదైనా అసంతృప్తి ఉందంటే అది శాస్త్రినే' అని మరో వ్యక్తి కామెంట్ చేశాడు. గతంలో అడిలైడ్ వేదికగా శాస్త్రి చేసిన కామెంట్లపై కూడా విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·